JEE ADV. 2023
3907
పైగా ఐఐటి సీట్లు
నారాయణ విద్యాసంస్థలు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM




గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139, పేజీలు : 12 వెల : 6.50



SRAMAYEVA JAYATHE

# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

## JEE ADV. 2023 ఆల్ కేటగిరీ 200లోపు ర్యాంకులు

51 54 55 56 58 58 61 61 63 67 68

69 69 70 71 72 75 78 78 79 80 82

84 87 90 92 93 93 93 94 98 98 99

99 101 102 102 103 105 108 108 109 111 112

113 117 118 119 120 124 124 126 128 130 130

131 132 132 133 135 136 137 137 137 137 138

141 143 145 145 147 149 152 152 153 154 155


156 157 164 165 166 167 167 170 174 175 176

177 181 183 185 188 191 193

and many more...

TOTAL SELECTIONS 3907




వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 10 లోపు 20

వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 100 లోపు 108

వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 1000 లోపు 721

Scan above to find your nearest branch

JEE-MAIN / ADV. LONG TERM NEW BATCH COMMENCES ON 29-06-2023

SRAMAYEVA JAYATHE
NARAYANA EDUCATIONAL INSTITUTIONS

Call: 1800 102 3344

SUBSCRIBE www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

ఒకే సంవత్సరం జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో 3 ఆలిండియాఫస్ట్‌ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచిన శ్రీచైతన్య

ఒక్క శ్రీచైతన్యవే



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



JEE ADVANCED 2023

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో

తెలుగు రాష్ట్రాలనుండి 10 లోపు 5 ర్యాంకులు

ఒక్క శ్రీచైతన్యవే



గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139, పేజీలు : 12 వెల : 6.50



JEE ADVANCED-2023 ఫలితాలు

Infinity Learn

38

ఒకే సంవత్సరం 2023లో IIT-JEE ADVANCEDలో ఆలిండియా 1st ర్యాంక్, NEETలో ఆలిండియా 1st ర్యాంక్, JEE-MAINలో ఆలిండియా 1st ర్యాంకులతో...

జాతీయస్థాయి పోటీ పరీక్షల్ని శాసించిన శ్రీచైతన్య

అందుకే.. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 2, 3, 4, 7 తోపాటు టాప్ 10 లోపు 5, టాప్ 100 లోపు 32 ర్యాంకులతో చరిత్ర సృష్టించాం

తెలుగు రాష్ట్రాల్లో ఇన్ని ర్యాంకులు మరెవ్వరికీ లేవు, ఒక్క శ్రీచైతన్యకు తప్ప

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023 లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

3,621

All India Open Category 1 RANK — VAVILALA CHIDVILAS REDDY, H.T. No. 236165088

All India Open Category 2 RANK — RAMESH SURYA THEJA, H.T. No. 236131371

All India Open Category 3 RANK — KALRA RISHI, H.T. No. 237047209(AITS)

All India Open Category 4 RANK — RAGHAV GOYAL, H.T. No. 237020329

All India Open Category 7 RANK — BIKKINA ABHINAV CHOWDARY, H.T. No. 236163128

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100 లోపు 32 ర్యాంకులు

| RANK | Name | H.T. No. |
|---|---|---|
| 12 | DASARI SAKETH NAIDU | 236060148 |
| 14 | GUTHIKONDA ABHIRAM | 236129121 |
| 17 | P GNANA KOUSIK REDDY | 236133520 |
| 18 | D VENKATA YUGESH | 236049359 |
| 19 | MOULIK JINDAL | 237021004 |
| 22 | DESHANK PRATAP SINGH | 232006139 (DLP) |
| 23 | SHAIK SAHIL CHANDA | 236132870 |
| 26 | SONI MAYANK | 232097025(DLP) |
| 33 | GOYAL NAMAN | 232029345(DLP) |
| 37 | SUMEDH SS | 231029088 (DLP) |
| 38 | V DEERAJ SATHVIK REDDY | 236057151 |
| 44 | VIJAY VERGIYA KAUSHAL | 231004058(DLP) |
| 46 | SUTHAR HARSHAL | 231005060(DLP) |
| 58 | ABHI JAIN | 232091036(DLP) |
| 61 | RIDAM JAIN | 232068021 (DLP) |
| 62 | SUTHAR HARSH | 232100028 (DLP) |
| 63 | SOJITRA DIPEN | 231017001(DLP) |
| 65 | D PANEENDRANADHA REDDY | 236050298 |
| 67 | GUNDA SUSHANTH | 236129732 |
| 68 | HARSH TAYA | 237021178 |
| 69 | KRISH GUPTA | 232068189(DLP) |
| 73 | KUNCHAKURTHY VIVEK | 236134093 |
| 81 | N DHARMA TEJA REDDY | 236050138 |
| 84 | S VENKAT KOUNDINYA | 236130679 |
| 87 | MRUNAL SHRIKANT | 231104138(DLP) |
| 92 | SAMOTA APURVA | 232099210(DLP) |

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు 32 ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు 181 ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు 142 ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు 699 ర్యాంకులు

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback

ఆలిండియా 10 లోపు ఆల్‌కేటగిరీ ర్యాంకులు

| All India RANK | Name | H.T. No. |
|---|---|---|
| 1 | DASARI SAKETH NAIDU | H.T. No. 236060148, OBC |
| 2 | SONI MAYANK | H.T. No.232097025, OBC |
| 3 | VANGURI ESHWAR | H.T. No.236131521, SC |
| 4 | UDTYAVATH SAI LIKHITH | H.T. 236131195, ST |
| 5 | D PANEENDRA NADHA REDDY | H.T. No.236050298, EWS |
| 6 | N SREEVAMSHI MADHAV | H.T. No. 236132927, ST |
| 7 | BIKKINA ABHINAV CHOWDARY | H.T. No. 236163128 |
| 8 | KANDADI TRILOK REDDY | H.T. No.236048004, EWS |
| 9 | SUTHAR HARSH | H.T. No.232100028, OBC |

Sri Chaitanya Educational Institutions INDIA

శ్రీచైతన్య విద్యాసంస్థలు

For more details & registration: 040-66 06 06 06 | www.srichaitanya.net

వార్త

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, పాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.

-క్రిస్టబెల్ పాంక్రుస్ట్

# ఆధిపత్యం కోసమే అంతర్యుద్ధం


ఆధిపత్య పోరులో కొన్ని దేశాలు నలిగిపోతుంటే మరికొన్ని దేశాలు అగ్ర రాజ్యాల విస్తరణకాంక్షకు తల్లడిల్లిపోతున్నాయి. సరిహద్దులను ఆక్రమించుకోవడం, అవసరమైతే ఏకంగా సరిహద్దులనే చెరిపేసి అక్కడ గ్రామాలు నిర్మించి మౌలికవసతులు ఏర్పాటుచేసుకోవడం వంటివి కొన్ని దేశాల నియంత పోకడలకు నిదర్శనంగా కనిపిస్తాయి. ఇపుడు ఈ విస్తరణ కాంక్షకుబలవుతున్న దేశాల్లో స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతున్న ప్రాంతాలు కూడా చేరడం గమనార్హం. ప్రత్యేకించి చైనా సరిహద్దుల చొరబాటువల్ల ఇపుడు ప్రత్యేకించి భారత్, టిబెట్, నేపాల్, తైవాన్ దేశాలకు ఎంతో ముప్పుగా పరిణమిస్తోంది. తైవాన్ ఎప్పటికీ మాభూభాగమేనని అవసరమైతే సైనిక చర్యతో తమపరం చేసుకుంటామని చైనా హెచ్చరికలు చేస్తూ దజన్లకొద్దీ యుద్ధవిమానాల విన్యాసాలు నిర్వహిస్తూ ఆదేశాన్ని భయపెడుతోంది. తైవాన్ ఆక్రమణ చర్యలకు దిగితే చైనాను ఏస్థాయికైనా ప్రతిఘటిస్తామని ఇప్పటికే ప్రపంచంలోని అగ్రరాజ్యాలు హెచ్చరించాయి. అయినా కూడా చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్షను కొనసాగిస్తూనే ఉంటుంది. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్ నుంచి మొదలై తనకు సరిహద్దులుగా ఉన్న అన్ని దేశాలను ఆక్రమించుకునే దుశ్చర్యలకు ఒడిగడుతున్న చైనాపై ఇప్పటికీ ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఒక ముప్పుగానే పరిగణిస్తాయి. అయితే తమదేశంలో అంతర్భాగంగా ఉన్న ప్రాంతాలను ఎప్పటికీ వదులుకోబోమని, తమ ప్రాదేశిక ప్రాంతంపై తమకు హక్కులుంటాయని చైనా తన వాదనలు వినిపిస్తూ వస్తోంది. ఇలాంటి చర్యలు కొన్ని దేశాలకు సమస్యాత్మకంగా పరిగణమిస్తుంటే సూడాన్ వంటి దేశాలకు ఇపుడు దేశంలోనే రెండు వర్గాలపోరు తమకు జీవన్మరణ సమస్యగా మారిందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. దేశ మిలిటరీకి, ర్యాపిడ్ సపోర్టు ఫోర్సెస్ పేరుతోచేస్తున్న తిరుగుబాటుదారుల ముఠాలకు మధ్య జరుగుతున్న పోరు అక్కడి ప్రజలకు నిత్యం జీవన్మరణ సమస్యగా మారింది. ఇప్పటికే ఆదేశం నుంచి 22 లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. మరో 5.28 లక్షలమంది ఇతర పొరుగుదేశాలకు తరలి వెళ్లిపోయి అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. శరణార్థులుగా కొందరు, వలసజీవులుగా కొందరు వివిధ రంగాల్లో పనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అధికార దాహం, పదవీకాంక్ష ఒకవైపు, సామ్రాజ్య విస్తరణ కాంక్ష మరోవైపు ఇపుడు ప్రపంచ దేశాలను ఒక పెద్ద సమస్యగా పట్టిపీడిస్తోంది. ఇపుడు సూడాన్‌లో అయినా అటుతైవాన్ ఇతర చిన్న దేశాలనైనా ఇదే సమస్య వెంటాడుతోంది. సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధంలో ఇప్పటికే రెండువేల మందికిపైగా చనిపోయారు. ఓపక్క అమెరికా, సౌదీ మధ్యవర్తిత్వం చర్యలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. అనేకసార్లు కాల్పుల విరమణకు అంగీకారానికి వచ్చినా ఎక్కడా కూడా అమలుకాలేదు. ఆఫ్రికా దేశం అయిన సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధంలో ప్రజలే సమిధలైపోతున్నారు. మరోవైపు కెన్యాలో ఈ అంతర్యుద్ధం ముగింపుకోసం చర్చలు ప్రారంభించినా వాటి ఫలితం కూడా ఎక్కడా కనిపించడంలేదు. ఈ అంతర్యుద్ధం ప్రభావం పొరుగుదేశాలపై పడుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆర్థిక సంక్షోభంతో ప్రజలు అలమటించిపోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కొనలేని స్థాయికి చేరుకుంటున్నాయి. ప్రజల నిత్యజీవనం కడు దుర్భరంగా మారుతోంది. ఈ యుద్ధకాంక్ష కేవలం ఆధిపత్యం కోసమే అని నిష్కర్షగా చెప్పవచ్చు. నిర్దిష్టమైన షరతులకు లోబడి అధికార పంపిణీ అయినా జరగాలి. లేనిపక్షంలో శత్రు నిర్మూలన అయినా జరగాలి అన్నట్లుగా ఉంది ఇపుడు సూడాన్‌లో పరిస్థితి. సుమారు 25 మిలియన్ల మంది జనాభాకు ఇపుడు ఇతర దేశాల సాయం అవసరం అవుతోంది. ఆకలితో అలమటించలేక సమీపంలోని పొరుగు దేశాలకు పోవడమే వారికి లభించిన ఏకైక అవకాశంగా ఉంది. ఒకవిధంగా చెప్పాలంటే సూడాన్ ఇపుడు విధ్వంసమైన దేశంగా మారింది. నిత్యావసర వస్తువుల కోసం ప్రజలు షాపులను దోపిడీచేస్తున్నారు. ఆసుపత్రులు మూతపడుతున్నాయి. కొన్ని మార్కెట్లు అయితే ఈ రెండు గ్రూపుల మధ్య ధ్వంసం అవుతున్నాయి. సూడాన్‌లో ఈ పరిస్థితులు తాళలేని సుమారు 1.49లక్షలమంది పొరుగుననే ఉన్న ఛాద్ దేశానికి వలసపోయారు. మరి కొందరు ఇప్పటికీ పోతూనే ఉన్నారు. సూడాన్‌లోని దార్ఫర్ నగరం అయితే ఇపుడు పూర్తిగా స్మశానంగా మారిందని అక్కడి పౌరులే చెపుతున్నారు. తమదేశంలో ఇపుడు జీవించే వసతులు లేవని రెండు గ్రూపుల కుమ్ములాటలో దుర్భర జీవితాలతో అక్కడ కొనసాగడం కష్టంగానే మారుతోందని అందువల్లనే పౌరులు సమీపంలోని దేశాలకు శరణార్థులుగా పోవడం లేదా వలసలుపోయి అక్కడే పనులు చేసుకుని బతకడం మేలని భావిస్తున్నట్లు పౌరహక్కుల సంఘాలు చెపుతున్నాయి. ఏది ఏమైనా అధికార దాహం, పదవీకాంక్ష ఎంతటి బరితెగింపుకైనా వెనుకాడదన్నది ఇపుడు సూడాన్‌లో జరుగుతున్న ఘర్షణలు తేటతెల్లం చేస్తున్నాయి. అంతర్జాతీయ సమాజం మేలుకోకపోతే ఈ పరిణామాలు ప్రపంచ విపత్తుకు సైతం దారితీస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికైనా సూడాన్‌లోని రెండు గ్రూపులను ఒకవేదికపైకి తెచ్చి సర్దుబాటుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆ దిశగా లేకుంటే మరో ఉక్రెయిన్ యుద్ధంగా మారుతుంది. అగ్రరాజ్యాల విస్తరణ కాంక్షలను పక్కనపెడితే ఆర్థిక వనరులు అంతంతమాత్రంగా ఉండే సూడాన్ లాంటి దేశాల్లో కొనసాగుతున్న ఈ అంతర్యుద్ధం మరికొన్ని ప్రాంతాలకు విస్తరించకమానదు. ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారుతుందని చెప్పకతప్పదు.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

అందరూ తరచుగా అనుకునే దానిని పెద్దగా గొంతెత్తి చెప్పేవారే విజయవంతమైన రాజకీయ నాయకులు.



థియోడర్ రూజ్‌వెల్ట్

# తొమ్మిదేళ్ల పాలనలో విద్య, వైద్యరంగాల్లో విప్లవం!

**2020మార్చి నాటికి 8,72,243 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. వీటిలో 7,56,146 గ్రూప్ సి ఉద్యోగాలు. ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన ఉద్యోగాలను కూడా కలిపి పదిలక్షల ఉద్యోగాలను మిషన్ మోడ్‌లో భర్తీ చేస్తోంది. కొందరు మాటలు చెబుతారు, కొందరు ప్రచారం చేసుకుంటారు. కానీ కొంత మంది మాత్రమే ఫలితాలను చూపిస్తారు. ఆ ఫలితాలు తమ జీవితాలను ఎలా మార్చాయో ప్రజలకు తెలుసు. అందుకే నేడు భారతదేశంలో అత్యధిక మంది ప్రజలు మోడీపాలనా విజయాల ఫలాలను పొందుతున్నారు. ఇదే ప్రజలపై, దేశంపై తొమ్మిదేళ్లలో నరేంద్రమోడీ వేసిన ముద్ర.**



ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో విప్లవాలకు ఓ అర్థం ఉంది. మనదేశంలో మాత్రం విప్లవాలకు మరోఅర్థం ఉంటుంది. భారతదేశంలో ప్రజల అభివృద్ధికి కంకణం కట్టుకుని విప్లవాలు సృష్టిస్తారు. అలా ఓ కురియన్ వైట్ రెవల్యూషన్ సృష్టించారు. చాలా మంది వివిధ రంగాల్లో విప్లవాలు సృష్టించి దేశాన్ని సమున్నతం చేశారు. కానీ రాజకీయ రంగంలో ప్రజల బతుకులు మార్చే రెవల్యూషన్‌లను దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అరవై ఏళ్ల వరకు ఎవరూ సృష్టించలేకపోయారు. ఒక్క ప్రధాని మోడీ తప్ప. ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలనలో చూస్తే వైద్య రంగంలో ఓ విప్లవం వచ్చింది. జిల్లాకో మెడికల్ కాలేజీ, ప్రపంచానికే వ్యాక్సిన్ అందించే శక్తిగా ఎదిగింది. విద్యారంగంలో రివర్స్ మైగ్రేషన్ అంటే ఇతర దేశాల వాళ్లు మన దగ్గరకు వచ్చి చదువుకుంటున్నారు. యేటా పది లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ రంగంలోనే కల్పిస్తోంది. ఇక ప్రైవేట్ రంగంలో ప్రభుత్వ విధానాలతో సృష్టింబడుతున్న ఉద్యోగాల సంఖ్య లెక్క వేయలేం. ఎలా చూసినా విద్య, వైద్య ఉద్యోగ రంగాల్లో మోడీ పాలన ఓ విప్లవం అని చెప్పకతప్పదు. దేశంలో ఏ ప్రధాని ఎదుర్కోనన్ని సవాళ్లను ఆరోగ్యరంగంలో ప్రధాని మోడీ ఎదుర్కొన్నారు. అందులో కొవిడ్ ఒకటి. కొవిడ్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల్లోని అనేక బలహీనతలను బహిర్గతం చేసింది. దానికి భారత్ కూడా మినహాయింపు కాదు. అత్యధిక జనాభా ఉన్నదేశంలో ప్రజల్ని కాపాడుకోవడం క్లిష్టమైన విషయం. భారతదేశం స్వతంత్రం సాధించి 75 సంవత్సరాలు మాత్రమే అయినప్పటికీ 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు అవసరమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలను తీర్చిదిద్దలేకపోయింది. ప్రజలు పిట్టల్లా రాలిపోయే పరిస్థితి రాకముందే మోడీ ప్రభుత్వం మేల్కొంది. పౌరుల సంరక్షణ కోసం ఉద్దేశించిన ముఖ్యమైన మౌలిక సదుపాయాలను నిర్మించగలిగింది. మోడీ ప్రభుత్వ హయాంలో హెల్త్‌కేర్ రంగంలో అనేక మార్పులు చేయడం వల్ల ఇది సాధ్యమైంది. కొత్త వైద్య కళాశాలలను నిర్మించడం, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం, హాస్పిటల్ బెడ్‌ల సంఖ్యను విస్తరించడం వంటి ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం గణనీయంగా పెట్టుబడి పెట్టింది. ముఖ్యంగా భారతదేశంలో గత తొమ్మిదేళ్లలో 302 కొత్త వైద్యకళాశాలలను స్థాపించారు. కొత్తగా తెలుగు రాష్ట్రాల్లో మరో 17కాలేజీలకు అనుమతి ఇచ్చారు. గత ప్రభుత్వాల విధానాల వల్ల మనకు వైద్యులు, ఇతర వైద్యనిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ఈ లోపం భారతదేశంలో నాణ్యమైన ఆరోగ్య సేవలకు ప్రధాన అవరోధంగా ఉండేది. అందువల్ల గత తొమ్మిదేళ్లలో వైద్య మౌలిక సదుపాయాలు, వైద్యనిపుణులను పెంచడానికి మోడీ ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేసింది. 2014కి ముందు పదేళ్లలో కేవలం 150 మెడికల్ కాలేజీలు మాత్రమే నిర్మించారు. గత తొమ్మిదేళ్లలో దాదాపు 302కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించారు. అంతేకాకుండా ఎంబిబిఎస్ సీట్లు కూడా రెండింతలు పెరిగి లక్షకుపైగా అందుబాటులోకి వచ్చాయి. అలాగే మెడిసిన్‌లో పిజి సీట్ల సంఖ్య కూడా 110శాతం పెరిగింది. వైద్యవిద్యవిస్తరణ కోసం జాతీయ వైద్య కమిషన్‌ను ఏర్పాటు చేశారు. వెనుకబడిన కుటుంబాలకు కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించి, వారి పిల్లలు డాక్టర్లు అయ్యేలా చేశారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలు కూడా డాక్టర్లు కావాలనే ఉద్దేశ్యంతో తొలిసారిగా భారతీయ భాషల్లో వైద్యవిద్యకు అవకాశం కల్పించడం ఓ చరిత్రగా చెప్పుకోవచ్చు. ఈ యేడాది బడ్జెట్‌లో 150కిపైగా నర్సింగ్ కాలేజీలను ప్రారంభించేందుకు నిధులుకేటాయించారు. ఐఎఎస్, ఐపిఎస్ సర్వీసుల్లా ఇండియన్ హెల్త్ సర్వీస్ ఆలోచన చేస్తున్న ప్రధాని దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి తీసుకొచ్చిన అద్భుతమైన పథకం ఆయుష్మాన్ భారత్. ఇది సమాజంలోని ఆర్థికంగా బలహీనవర్గాల నుండి 500 మిలియన్లకుపైగా ప్రజలకుఆరోగ్య కవరేజీని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం సెకండరీ, తృతీయ కేర్‌హాస్పిట



లైజేషన్ కోసం సంవత్సరానికి రూ.5 లక్షల వరకు నగదురహిత ఆరోగ్యబీమా కవరేజీని అందిస్తుంది. ఒక సంవత్సరం వరకు ఆస్పత్రిలో ఉన్న తర్వాత ప్రిస్క్రిప్షన్‌లను అందిస్తుంది. ఫలితంగా విపత్తు కలిగించే ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కవరేజీని అందించడంలో భారతదేశం గణనీయమైన పురోగతి సాధించింది. ప్రభుత్వం ఆగస్టు 2020లో నేషనల్ డిజిటల్ హెల్త్‌మిషన్‌ని ప్రారంభించింది. ఇది పౌరులందరికీ ఆరోగ్య రికార్డులు, ఇతర ఆరోగ్య సంరక్షణ సేవలతోసహా సార్వత్రిక ఆరోగ్య కవరేజీని అందించే డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారత ప్రభుత్వం ఇండియన్ హెల్త్ సర్వీస్ శాఖను రూపొందించాలని ప్రధానమంత్రి ఆలోచిస్తున్నారు. భారతదేశంలో జిల్లా ప్రజారోగ్య వ్యవస్థను సమన్వయం చేయడానికి ఐఎఎస్ అధికారులతో సమానంగా ర్యాంక్ పొందిన జిల్లాకు ఒకరు చొప్పున 742 మంది 'ఐహెచ్ఎస్) అధికారులు అవసరం. ఆరోగ్యసంరక్షణ కేంద్రాలను నిర్వహించడానికి పౌరసేవ శాఖను సృష్టించడం ద్వారా జిల్లాకు ఒకటి చొప్పున వైద్య, నర్సింగ్ కళాశాలలను పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని ప్రధానమంత్రి సంకల్పం. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 9000 కంటే ఎక్కువ జన్‌ఔషధి కేంద్రాలను ప్రారంభించింది. ప్రభుత్వం ప్రతిజిల్లాలో ఉచిత డయాలసిస్ పథకాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకుపైగా హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లను ప్రారంభించింది. స్వచ్ఛభారత్ అభియాన్‌కింద నిర్మించిన మరుగుదొడ్లు, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్, జల్‌జీవన్ మిషన్ కింద ప్రతిఇంటికి అందుబాటులో ఉన్న నీటితో కోట్లాది మంది మహిళలు నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి రక్షణ పొందారు. మిషన్ ఇంద్రధనుష్ ఉచిత వ్యాక్సినేషన్ ద్వారా కోట్లాదిమంది మహిళలను తీవ్రమైన వ్యాధుల నుండి రక్షించింది. ఆయుష్మాన్ భారత్ యోజన మహిళలకు రూ.5 లక్షల వరకు ఉచిత ఆస్పత్రిచికిత్సకు హామీఇచ్చింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన గర్భధారణ సమయంలో మహిళలకుఆర్థిక సహాయం అందచేస్తుంది. రాష్ట్రీయ పోషన్ అభియాన్ మహిళలకు పౌష్టికాహారాన్ని అందించడంలో సహాయపడింది. ఈ ఆర్థిక సంవత్సరంలో వైద్యశాఖకు రూ.89,155 కోట్ల నిధులను కేటాయించింది. అలాగే విదేశీ చదువు అంటే మనదేశంలో క్రేజ్. ఏదో ఓ దేశం వెళ్లి చదువుకోవాలని అనుకుంటారు. కానీ ఇప్పుడు చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రతిష్టాత్మక ఐఐటీల్లో చదువుకోవాలని కోరుకుంటున్నారు. విదేశాలకు వెళ్లే అవకాశం వచ్చినా పట్టించుకోవడం లేదు. విదేశాల నుంచి మనదేశంలో చదువుకోవడానికి వచ్చేవారి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. మోడీ2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్త ఐఐటిలు, ఐఐఎమ్‌లు, ఐఐఐటిలు, ఎన్ఐడిలను కేంద్రం ప్రారంభించింది. ప్రతిసంవత్సరం ఐఐటి లేదా ఐఐఎమ్ స్థాపించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 ఐఐఎమ్‌లు, 23 ఐఐటిలు ఉన్నాయి. 2014లో భారతదేశంలో 723 విశ్వవిద్యాలయాలున్నాయి. 2023 నాటికి 1,978కి పెరిగాయి. కళాశాలల సంఖ్య 36,634 నుండి 42,343కి పెరిగింది. 2021లో రికార్డుస్థాయిలో 71 భారతీయ విశ్వవిద్యాలయాలు ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లో చోటు దక్కించుకున్నాయి. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ప్రకారం మూడు భారతీయ విశ్వవిద్యాలయాలు (ఐఐటి బాంబే, ఐఐటి ఢిల్లీ, ఐఐఎస్‌సి బెంగళూరు) టాప్ 200లో ఉన్నాయి. ప్రపంచంతో పోటీపడేలా దేశ ప్రజలకు విద్యాసౌకర్యాలు అందించడానికి నరేంద్రమోడీ ప్రభుత్వం వినూత్నమైన చర్యలు తీసుకుంది. స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మద్దతుగా 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాల్లో 2,774 ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్‌లు స్థాపించారు. ఇంగ్లీష్ అవగాహన లేకపోవడం వల్ల విద్యార్థుల స్కాలస్టిక్ పనితీరుకు ఆటంకం కలగకుండా చూసేందుకు ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాలు ద్విభాషా, త్రిభాషా పాఠ్యపుస్తకాలను కింది నుంచే విడుదల చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మిషన్‌మోడ్‌లో పది లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చివరిదశలో ఉంది. ఇందుకోసం విస్తృతంగా రోజ్‌గార్ మేళాలు నిర్వహించారు. ప్రభుత్వ అధికార పత్రాల ప్రకారం ప్రభుత్వంలో 34,65,000 ఉద్యోగాలున్నాయి. 2020 మార్చి నాటికి 8,72,243 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. వీటిలో 7,56,146 గ్రూప్ సి ఉద్యోగాలు. ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన ఉద్యోగాలను కూడా కలిపి పదిలక్షల ఉద్యోగాలను మిషన్ మోడ్‌లో భర్తీ చేస్తోంది. కొందరు మాటలు చెబుతారు, కొందరు ప్రచారం చేసుకుంటారు. కానీ కొంత మంది మాత్రమే ఫలితాలను చూపిస్తారు. ఆ ఫలితాలు తమ జీవితాలను ఎలా మార్చాయో ప్రజలకు తెలుసు. అందుకే నేడు భారతదేశంలో అత్యధిక మంది ప్రజలు మోడీపాలనా విజయాల ఫలాలను పొందుతున్నారు. ఇదే ప్రజలపై, దేశంపై తొమ్మిదేళ్లలో నరేంద్రమోడీ వేసిన ముద్ర. ●

(రచయిత: ప్రధాన కార్యదర్శి)

# విద్య ద్వారా శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలి


జి. వెంకటేశ్వరరావు

నేషనల్ కౌన్సిల్‌ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాలను సిలబస్‌లోని ముఖ్యమైన చారిత్రక, సైన్స్ అంశాలను తొలగించి ముద్రించడం దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. ఎన్సీఈఆర్టీ పాఠశాల విద్యార్థుల కొరకు సిలబస్‌ను రూపొందించి పాఠ్యపుస్తకాలను ముద్రిస్తుంది. దేశంలో 24వేల పాఠశాలలు ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను బోధిస్తున్నాయి. లక్షల మంది విద్యార్థులు ఎన్సీఈఆర్టీ పుస్తకాలు చదువుతున్నారు. భారతదేశంలోనే 14 రాష్ట్రాలలో 19స్కూల్ బోర్డు కూడా ఎన్సీఈఆర్టీ సిలబస్‌ను బోధిస్తున్నాయి. అంతేకాకుండా ప్రపంచంలోనే 26 దేశాలలో240 పాఠశాలలు ఎన్సీఈఆర్టీ సిలబస్ బోధిస్తున్నాయి. కొవిడ్ సందర్భంగా విద్యార్థులపై భారం తగ్గించాలని నెపంతో తాత్కాలికంగా తొలగించిన కొన్ని అంశాలను సిలబస్ రేషనలైజేషన్ పేరుతో శాశ్వతంగా తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కొత్త విషయాలను, వర్తమాన అంశాలను, నూతన ఆవిష్కరణలను సిలబస్‌లో చేర్చడం కొరకు మార్పులు చేర్పులు చేయడం సహజమైన విషయం కానీ తొలగించిన అంశాలను గమనించిన వారు ఎవరైనా ఇది ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ రాజకీయ సిద్ధాంతానికి అడ్డంకిగా ఉన్న వాటిని తొలగించడమే ఈ వివాదానికి కారణం. సిలబస్ రేషనలైజేషన్ పేరుతో 9వ తరగతి, 10తరగతి సైన్స్ టెక్స్ బుక్స్ నుండి డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని, రసాయన శాస్త్రంలో అతి ముఖ్యమైన అంశంగా భావిస్తున్న పిరియాడికల్ టేబుల్ కూడా తొలగించారు. 12వ తరగతి పాఠ్యపుస్తకం నుండి ముఖ్యమైన చారిత్రక అంశాలు మొగలుల పరిపాలన, మహాత్మాగాంధీ హత్య, 2002 గుజరాత్ అల్లర్లు, 11వ తరగతిలో లైఫ్ ఆన్‌ఎర్త్, 12వ తరగతి పాలిటిక్స్‌లో పాపులర్ మూమెంట్స్, థీమ్స్ ఇన్ ఇండియా దిస్టోరీ ఆఫ్ ఇండియన్ డెమోక్రసీ వంటి అంశాలతోపాటు అనేక అంశాలను తొలగించడం జరిగింది. తొలగించిన అంశాలను పరిశీలిస్తే శాస్త్రీయ ఆలోచనలను పెంపొందింపచేసే సైన్స్, చారిత్రక అంశాలను మార్చడం ద్వారా భావితరాలు ఆలోచన విధానాన్ని తమ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చడమే లక్ష్యంగా ఈ సిలబస్ తొలగింపులు సాగాయి అనే అనుమానాలు వస్తున్నాయి. ఈ భూమి మీద జీవిపుట్టుక గురించి, మానవుని పరిణామ క్రమం గురించి శాస్త్రీయంగా వివరించే ఏకైక సిద్ధాంతం, ఈ ప్రపంచంలో అత్యధిక శాస్త్రవేత్తలు ఆమోదించే సిద్ధాంతండార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి అతి ముఖ్యమైన సిద్ధాంతం. విద్యార్థులు ఈ జీవపరిణామ సిద్ధాంతం గురించి డార్విన్ గురించి తెలుసుకోకుండా పాఠశాలవిద్యను పూర్తి చేయడం అంటే జీవి పుట్టుక గురించి పురాణాలు మత గ్రంథాలలో తెలియచేసే అశాస్త్రీయమైన అంశాలతో వారి మెదళ్లను నింపడం కొరకే. ఇది భవిష్యత్తు తరాలు శాస్త్రీయ ఆలోచనలవైపు వెళ్లకుండా చూసే పెద్ద కుట్రలో భాగంగానే జరుగుతుందా? 2018లో పార్లమెంటులో అప్పటి మానవ వనరుల శాఖమంత్రి సత్యపాల్‌సింగ్ 'డార్విన్' జీవ పరిణామ సిద్ధాంతం పూర్తిగా తప్పు. మనిషి భూమి మీద పుట్టినప్పటి నుండి మనిషిగానే ఉన్నాడు. కోతి నుండి మనిషిగా మారడం అనేది ఎవరూచూడలేదు. అందువలన దీన్ని కరిక్యులం నుండి తొలగించాలి' అని పార్లమెంటు సాక్షిగా మాట్లాడారు. ఈ మాటలు నాడు దేశంలోనే అనేక మంది శాస్త్రవేత్తలు, పౌర సమాజం, పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా నేడు అధికారంలో ఉన్న కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి కూడా స్వయంగా అనేక సందర్భాల్లో అశాస్త్రీయ అంశాలను ప్రచారం చేయడంలో తక్కువేమీ కాదు. బిజెపి ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ ఆవు మూత్రం బ్రెస్ట్ కేన్సర్‌ను నయం చేస్తుంది అని ప్రకటించారు. అంతేకాకుండా 2017లో ఆవు మూత్రం, పేడ, పాలు పైన పరిశోధనలు చేయడానికి కావాల్సిన ప్రాజెక్టులను ఆహ్వానించుట కొరకు 19 మంది సభ్యులతో కూడిన ప్యానల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీని కొరకు 98కోట్ల రూపాయలను నిధులను కూడా కేటాయించడం వంటి అంశాలపై శాస్త్రీయ సమాజం తీవ్రంగా స్పందించడం జరిగింది. నేడు మానవుడు తన జ్ఞానంతో, శ్రమతో కనిపెట్టిన అనేక నూతన ఆవిష్కరణలను పురాణాల కాలంలో ఉన్నాయని సూడో సైన్సును ప్రచారం చేస్తున్న నేటి పాలకులు వాటిని చిన్నారుల మెదళ్లలో ఎక్కించేందుకు అనువుగా పాఠ్యపుస్తకాలలోని శాస్త్రీయ అంశాలను కూడా తొలగించే కుట్ర చేస్తుంది. పాలకులు మారుతుంటారు కానీ చరిత్ర మారదు. మొగలులు చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించినప్పటికీ తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీ వంటి అనేక చారిత్రక కట్టడాలు, నిర్మాణాలు, మొగలులు కాలం వాటి సాంస్కృతిక గుర్తులు ఈ దేశంలో విస్తరించి ఉన్నాయి. వాటిని ఎవరూ మార్చలేరు కదా? సమాజంలో అశాస్త్రీయ అంశాలను పెంపొందించడం, చరిత్ర వక్రీకరణలద్వారా సమాజంలో విభజనను తీసుకురావడం అనేది ఆ సమాజం అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారుతుంది. ●

# యువత ఆత్మహత్యలకు అడ్డుకట్ట పడేదెప్పుడు!

మోటె చిరంజీవి

నేటి సమకాలీన ప్రపంచంలో ఆత్మహత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. దీనికి కారణాలేంటి? దీనికి కారణం ఎవరు? ఆత్మహత్య చేసుకోవడానికి, ఆ దిశగా ఆకర్షితులు కావడానికి ఎవరైనా ప్రేరేపిస్తున్నారా అనేది ఒకసారి దీనిని మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఇందులో ముఖ్యంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో యువత శాతం ఎక్కువగా ఉంది. ఉక్కునరాలు, ఇనుప కండరాలు కలిగిన యువతే దేశానికి ప్రధానం అంటారు. ఈ కాలం యువతలో ధైర్యంసడలి, సమస్యలను ఎదుర్కోలేక, తల్లిదండ్రులకు కొన్ని విషయాలను చెప్పుకోలేక, తమలో తాము మదనపడుతూ కృంగి, కృషించి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలవల్ల ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. వీటిలో లవ్‌ఎఫైర్స్ ఎక్కువగా కనిపిస్తాయి. కొందరిలో ప్రేయసి మోసం చేసిందని, ప్రియుడు మోసం చేశాడని, మార్కులు తక్కువగా వస్తున్నాయని అయితే మరి కొందరిలో తల్లిదండ్రులు మందలించారని, ఉపాధ్యాయులు మందలించారనే ఉద్దేశ్యంతో ఇలాంటి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. నేటి కాలంలో ఎక్కువగా మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇందులో ఎక్కువగా 25-35 ఏళ్లలోపు వారు 33శాతం, 15-25 ఏళ్ల వయసు గలవారు 23శాతం, 35-45 ఏళ్ల వయసుగలవారు 21 శాతం ఉండటం ఆందోళన కలిగించే అంశం. అలాగే ఆత్మహత్యలకు పాల్పడే వారిలో 10-15 శాతం మంది క్షణికావేశంతో నిర్ణయం తీసుకుంటున్నారు. మరికొంత మందిని పరిశీలిస్తే పెళ్లిళ్లు చేసుకొని చాలీచాలని జీతాలతో వారి జీవితాలను చీకటిపాలు చేసుకొంటున్నారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకొనే ఆలోచన లేక, ఆధారం లేక, ఎవరి ఆసరా దొరకక అప్పుల ఊబిలో చిక్కుకొని చనిపోతున్నారు. మన దేశానికి వెన్నెముక 'రైతు' అంటారు. అలాంటి రైతు నడ్డివిరిగే పరిస్థితి వచ్చింది. పంట దిగుబడి రావాలంటే పైరుకు ఎరువులు, మందులను అప్పు తెచ్చి కొడితే చివరకు మార్కెట్లోకి పంటను తీసుకెళ్తే గిట్టుబాటు ధరరాక, చేసేది ఏమీ లేక దిగులు చెంది ఉరితాళ్లకు ఊగుతున్నారు. ఇక వృద్ధుల విషయానికొస్తే అంటే 40పై చిలుకు వయస్సున్న వారిలో అత్త



కోడలు పోరు, అవ్వబిడ్డల పోరు, అయ్యకొడుకుల తగాదాలు, అన్నదమ్ముల తగాదాలు ఇలా ఉన్నాయి. భూమి కొరకు తగాదాలు, ఆస్తి కొరకు అల్లర్లు, నీడలేని నిరుద్యోగ యువకులు, అనాథల ఆర్తనాదాలు, ఆకలి కేకలు ఇవన్నీ కూడా క్షణికావేశంలో మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలకు గురవుతున్నారు. ఇలాంటి ఆలోచన ఉన్నవారు నిద్రపోరు, తెల్లవారుజామున 3-4 గంటలకే లేచి కూర్చుంటారు. ఆహారం సక్రమంగాతీసుకోరు. క్రమేణ బరువు తగ్గుతుంటారు. ఏ పనిలోనూ ఉత్సాహం చూపరు. పనులు వాయిదా వేస్తుంటారు. ఒంటరిగా గడిపేందుకు ఇష్టపడతారు. నేను చేయలేను, ఇది నా వల్లకాదు, నాతోనే ఇంట్లో ఉన్నవారికి కష్టాలు, ఈ జీవితం దండగ, చనిపోతే బాగుండు అనే ఆలోచనతో తమ అమూల్యమైన జీవితాన్ని అబాసుపాలు చేసుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే తాగుడుకు బానిసై, చెడు వ్యసనాలకు బానిసై, భార్య, పిల్లలను పోషించక, మీ మానాన మీరు బతకండి అన్నప్పుడు ఆ తల్లి, పిల్లలు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మందిలో సూటిపోటి మాటలు వినడం ఇష్టంలేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎక్కువ మంది మానసిక వైకల్యం, కుంగుబాటు, ఆందోళన, దురలవాట్లకు బానిసవడం వంటి వాటితోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరిలో ఆత్మహత్య అనే ఆలోచన అప్పటికప్పుడు రాదు. ఏదో ఒక సందర్భంలో సన్నిహితులు, స్నేహితులు కుటుంబ సభ్యుల వద్ద వారు పడుతున్న కష్టాలను వేదనను, వారి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వారి మాటలను ఇతరులు తేలిగ్గా తీసుకోవడం వల్ల అది ఆచరణ వరకు వస్తుంది. దీనికి ఇతరులు అప్పుడే ధైర్యంచెప్పి అండగా ఉంటే ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య ఉండనే ఉండదు. దేనికైనా ఓపికుండాలి. సమస్యలు లేని మనిషి లేడు. మనిషికే కాదు భూమిపైనున్న ప్రతి ప్రాణికి కూడా దేని సమస్య దానికుంది. కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి. ఎదుర్కోవాలంటే గుండెను సైతం బండరాయి చేసుకోవాలి. కొన్నింటిని వదిలేయాలి. కొన్ని త్యాగాలు చేయాలి. ప్రతి సమస్యకి పరిష్కారంఉంటుంది. కాబట్టి ఆ దిశగా ప్రయత్నంచేస్తే ఎంత పెద్ద సమస్య అయినా నీ ముందు చిన్నదిగానే కనిపిస్తుంది. మహామహులకే తప్పలేదు. అవమానాలు, అవరోధాలు, ఆటంకాలు అలాంటి వారు ఎలా పైకెదిగారు అనేది ఆలోచించాలి. మన టార్గెట్ ఏదైతే అనుకొంటామో ఆ టార్గెట్ మీద మనసు పెట్టు. జీవితం హాయిగా, ప్రశాంతంగా ముందుకు సాగుతుంది. ●

# ప్రజావాక్కు



## ప్రజాధనం దుర్వినియోగం!

ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కగానే ఖాతాలో డబ్బులు పడ్డాయేమో అని పేదప్రజలు బ్యాంకులచుట్టూ పనులు మానుకుని తిరుగుతున్నారు. అటు బ్యాంకు సిబ్బందికి సమాధానం చెప్పడం పెద్ద సమస్యగా మారింది. ఇచ్చే అరకొర పరిహారానికి రైతులు నెలల తరబడి బ్యాంకులు చుట్టూ తిరగడం చాలా బాధాకరం. ఈ బటన్ నొక్కుడు కార్యక్రమాలకు, ప్రచారానికి ప్రజాధనం ఎంతో ఖర్చుపెడుతున్నారు. లబ్ధి పొందుతున్న మహిళలు, వృద్ధులను బలవంతంగా తరలిస్తున్నారు. తాను చేస్తున్న మేలు ఏమిటో చెప్పకుండా ప్రతిపక్షాల వారిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం పరిపాటి అయింది. ప్రసంగం మొదలు పెట్టగానే ప్రజలు పారిపోతున్నారు. ఇటువంటి లేకి చేష్టలతో ప్రభుత్వం అభాసుపాలవడం తప్పితే ఒనగూడే ప్రయోజనం శూన్యం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ట్రిపుల్ ఐటీలో మరణ మృదంగం

నిర్మల్‌జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకోవడం అందరినీ షాక్‌కి గురి చేస్తుంది. అసలు ట్రిపుల్ ఐటీలో ఏమి జరుగుతుంది అనే ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిగొప్ప కొలువులు చేయాలని ఉన్న విద్యార్థులు పిట్టల్లారాలిపోతూ ఉన్నారు. తాజాగా లిఖిత హాస్టల్ భవనం నుండి దూకి ప్రాణాలు కోల్పోయిన విషయం అందరినీ కలచివేస్తోంది. ప్రభుత్వం అధికారులు బాసర ట్రిపుల్‌ఐటి విద్యార్థుల సమస్యలుపరిష్కరించాలి. వరుస మరణాలకు కారణాలు తెలుసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## మంచినీటి ఎద్దడి

రుతుపవనాలు ఆలస్యం కావడం, ఎండలు విపరీతంగా ఉండడంతో భూగర్భజలాలు అడుగంటి నీటి ఎద్దడి సమస్య ఎదురవుతుంది. చాలావరకు బోర్లు కాసిన్ని జలాలనిచ్చి ఆగిపోతున్నాయి. మంచినీటి నల్లాలు సైతం గ్రామాలు, పట్టణాలలో రెండు, మూడు రోజులకొకసారి వస్తుండడంతోమంచినీటి ఎద్దడి ఏర్పడుతుంది. అసలే ఎండలు విపరీతంగా ఉండడంతో మంచి నీరు ఎక్కువ అవసరం అవుతుంది. మంచినీటి నల్లాలు ప్రతి రోజు వచ్చే విధంగా చూసి మంచి నీటి ఎద్దడిని నివారించాలి. అవసరమైన చోట నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని పంపించాలి.

-తోట యోగేందర్, నల్గొండజిల్లా

## సాగునీటి కొరత

లక్షలాది మందికి తాగునీరు అందించాల్సిన తారకరామ తీర్థ సాగరం పనులు మూడడుగులు ముందుకు ఆరడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. పథకం ప్రారంభించి 15 ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ వ్యయం, గడువు ఎప్పటికప్పుడు పెంచుతున్నా పురోగతి లేదు. భూసేకరణలో జాప్యం, పనులకు అడ్డంకులు, కొలిక్కిరాని పునరావాసంతో అసలు ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే కాంట్రాక్టర్లు చేసిన పనులకు రూ. 7కోట్ల వరకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు ముందుకు రావడం లేదు. కుడికాలువ నిర్మాణానికి సేకరించిన భూములకు రూ.4 కోట్లవరకు పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు పనులు చేయనివ్వడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విచారణ జరిపించాలి!

కేంద్ర హోంమంత్రి బిజెపి జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర పర్యటనలో రాష్ట్రప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు గుప్పించారు. అయితే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. మరోవైపు ప్రతిపక్ష నేత ఆ ఆరోపణలపై చర్యతీసుకోమని డిమాండ్ చేస్తున్నారు. అలాగే రాజ్యాంగ సంస్థ కాగ్ కూడా అనేక అవకతవకలను ఎత్తిచూపడం పత్రికల్లో చూస్తున్నాం. ముఖ్యంగా మద్యం, ఇసుక వ్యాపారాల్లో అనేక కుంభకోణాలు పత్రికల్లో వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న అనేక జి.ఓ.లు న్యాయస్థానం ముందు వీగిపోవడం, ప్రభుత్వాన్ని తప్పుపట్టడం చూస్తున్నాం. ప్రధానమంత్రి ఎంతటి వారైనా అవినీతి కార్యక్రమాలను సహించేది లేదని తరచూ ఉద్ఘాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి తమ ఆరోపణలపై కేంద్రదర్యాప్తుసంస్థ చేత విచారణ జరిపించాలి. బాధ్యతాయుత పదవుల్లోఉన్నవారు ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదు. ఈవిషయంలో కేంద్రహోం మంత్రిమౌనంవహిస్తే వారినైతిక నిబద్ధతప్రశ్నార్థకం అవుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## క్షీణిస్తున్న శాంతిభద్రతలు!

రాష్ట్రంలో శాంతి భద్రతలు నానాటికీ క్షీణిస్తున్నాయి. హత్యలు, అత్యాచారాలు, కిడ్‌నాప్‌లు, యాసిడ్‌దాడులు పెరిగిపోతున్నాయి. మరోవైపు సిసికెమెరాలు పనిచేయవు. వీధి దీపాలు వెలగవు. పోలీసు సిబ్బంది కొరత. ఎవరైనా న్యాయం కోసం రోడ్డెక్కితే పిచ్చివాళ్లని ముద్రవేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ప్రజాప్రతినిధులకే రక్షణ కరవైంది. పోలీసుశాఖ రాజకీయ ఒత్తిళ్లతో నిర్వీర్యమైపోయింది. ఇలాంటి పాలన గతంలో చూడలేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# గుంటూరు వార్త





రోడ్డు మార్గంలో రైతులు

## పేదల అభ్యున్నతి కోసమే శ్రమిస్తున్న ప్రభుత్వం

**: ఎమ్మెల్యే పీఆర్కే**

**కారంపూడి, జూన్ 18, ప్రభాతవార్త:** నిరంతరం పేదల అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వం శ్రమిస్తుందని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కారంపూడిలో 11వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆర్యవైశ్య వీధిలో నిర్వహించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకే అందేలా చూస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజీ క్లీనిక్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పీఆర్కేకు పార్టీ కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘ నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, మండల పార్టీ కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, చీతిరాల వెంకటకోటేశ్వరరావు, గుండా శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## 24 ఎఎన్‌యు ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్18, ప్రభాతవార్త:** వర్సిటీలో ఆర్ట్స్ కళాశాలలోని ఎంఏ, ఎంకాం, ఎంబిఏ, లా వంటి కోర్సులు పూర్తిచేసిన వారితో ఈనెల 24న పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి తెలిపారు. వర్సిటీలో విద్యనభ్యసించి వివిధ రంగాలలో స్థిరపడిన వారు ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

# పారిశ్రామిక వేత్తలకు ఏఎన్‌యు ఆహ్వానం

**- 30శాతం విశిష్ట వ్యక్తులతో బోధనకు శ్రీకారం- ఏఎన్‌యులో వర్సిటీ - ఇండస్ట్రీ సంయుక్త సమావేశం**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్18, ప్రభాతవార్త:** సమాజ అభివృద్ధిలో యూనివర్సిటీలు, పరిశ్రమల పరస్పర భాగస్వామ్యం అత్యంత కీలకమని సిఐఐ ఏపి ప్రెసిడెంట్ ఎం.లక్ష్మీ ప్రసాద్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో పాల్గొన్న లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ సంపూర్ణ అభివృద్ధి సాధించాలంటే మానవ మేథస్సును పరిపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి కల్పనకు, ఉద్యోగ సాధనకు వ్యక్తిగత ప్రతిభ ముఖ్యమని అన్నారు. ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డి.రామకృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీల్లో బోధన, పరిశ్రమలకు కావల్సిన నైపుణ్యాల మధ్య గ్యాప్ లేకుండా చూడాలన్నారు. అందుకు అవసరమైన శిక్షణను ఇచ్చేందుకు పారిశ్రామిక వేత్తలు సిద్ధంగా ఉంటారన్నారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ యువతను భావి నిర్మాతలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత యూనివర్సిటీలు, పరిశ్రమలపై ఉందన్నారు. వర్సిటీ అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన వర్సిటీగా ఏఎన్‌యు ఉందన్నారు. త్వరలో 50ఏళ్ళ ప్రసానంలోకి వెళ్ళనుందని ఈక్రమంలో ఎందరినో ప్రభావితం చేసి వారిని గొప్పస్థితిలో నిలిపిందన్నారు. వివిధ రంగాలలో నిపుణులైన వారిని, సిలబస్ రూపకల్పన చేసే బిఓఎస్‌లో సభ్యులుగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా వారి ప్రాతినిధ్యం పెరుగుతూ రావడం వల్ల అనేక మంది విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతున్నారని గుర్తుచేశారు. ప్రతీ ఏడాది ఇంజనీరింగ్, ఎంబిఏ. సైన్స్, ఫార్మా, ఆక్వాకల్చర్, కెమిస్ట్రీ వంటి విభాగాలు వర్సిటీ స్థాయిలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, యూనివర్సిటీ, ఇండస్ట్రీలు సంయుక్తంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదేళ్ళ నుంచి రెట్టించిన ఉత్సాహంతో ఇటువంటి సమావేశాలు నిర్వహణ, పరిశ్రమల నుంచి చైర్మన్‌లు, డైరెక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్‌లు, సిఇఓలను, వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని వర్సిటీకి ఆహ్వానించి తప్పనిసరిగా వారిచే కీలకోపన్యాసాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వర్సిటీ అభివృద్ధిలో వారి సహకారం ఉందన్నారు. దీంతో విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలలో వర్సిటీలు అనుసరిస్తున్న నూతన విద్యా విధానాలు, మానవ వనరుల సద్వినియోగంపై దృష్టిసారించి అందుకు తగినట్లుగా ఏఎన్‌యు ముందుకుసాగుతుందన్నారు. ఈ సమావేశంలో గుంటూరు ఐటిసి వైస్ ప్రెసిడెంట్ హెచ్‌ఆర్‌పి.వీరాస్వామి, తెలుగు రాష్ట్రాల నుంచిపలువురు పారిశ్రామిత వేత్తలు పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఆచార్య జివిఎస్‌ఆర్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్స్ గంగాధరరావు, శ్రీనివాసరెడ్డి, సిద్దయ్య, ప్రమీళారాణి, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సిఐఐ ఏపి అధ్యక్షుడు లక్ష్మీప్రసాద్

## రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకున్న రైతులు

**గురజాల, జూన్ 18 ప్రభాతవార్త:** గురజాల మండలంలో మాడుగుల గ్రామ రైతులు మాడుగుల గ్రామం నుంచి జంగమహేశ్వరపురం పోయే మార్గం మధ్యంలో పొలాల్లో మార్గంలో చిన్న చిన్న రిపేర్లు సరిచేసుకొని పంట పొలాలకు నీరు అందించేందుకు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పంటకాలువలకు దోనె మార్గం ద్వారా రోడ్డు వేసుకొని అవతలికి, ఇవతలికి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసుకొని తమ సొంత డబ్బులతో ప్రతి ఎకరానికి రూ. 1500 చొప్పున ప్రతి రైతు తమ సొంత డబ్బులతో పొలాల్లోకి నీరు పోయే మార్గం సక్రమంగా ఉండాలని రహదారిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని దీనిని కూడా కొంత మంది అధికార పార్టీ నేతలు, రైతులు ఏర్పాటు చేసిన రోడ్డు వేయించుకుంటే తమ అధికార దర్పంతో ఆ రోడ్డుకు బిల్లులు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని మాడుగుల రైతులు తమ ఆవేదన తెలిపారు. మేము కష్టపడి ప్రతి ఎకరాకు ఇంటింటికి తిరిగి రూ. 1500 చొప్పున పోగు చేసుకొని రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకుంటే అధికార దర్పంతో వైసీపీ నేతలు బిల్లులు చేసుకుంటున్నారని, ఇది ఏ మాత్రం పద్ధతి కాదని ఆవేదన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోక వెంకటేశ్వర్లు, బెల్లం శ్రీను, పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### జెఇఇ అడ్వాన్డ్ ఫలితాల్లో 'భాష్యం'

## విజయకేతనం

**గుంటూరు విద్య, జూన్ 18, ప్రభాతవార్త :** జెఈఈ అడ్వాన్స్ -2023 ఫలితాల్లో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ ఓపెన్ కేటగిరిలో జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించిందని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ తెలిపారు. స్థానిక చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం విడుదల చేసిన జేఈఈ ఫలితాల్లో ఓపెన్ కేటగిరిలో ఎ.వి.శివరామ్ ఆలిండియా 5వ ర్యాంక్, వైవి మణిందర్‌రెడ్డి ఆలిండియా 10వ ర్యాంక్‌లను సాధించడమే కాక వివిధ కేటగిరిల్లో అత్యుత్తమ ర్యాంకులను సాధించి ఐఐటి సెలక్షన్లలో ఆలిండియా ఆల్ టైమ్ బెస్ట్‌గా నిలిచిందని తెలిపారు. పక్కా ప్రణాళికతో కూడిన విద్య విధ్యానమే తమ విద్యాసంస్థ నంబర్ వన్ స్థాయిలో నిలవడానికి కారణమైందని ఆయన వెల్లడించారు. అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను చైర్మన్ రామకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



విజయకేతనం చూపుతున్న 'భాష్యం' విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ

## జెఇఇ ఆడ్వాన్డ్ ఫలితాల్లో 'నారాయణ' విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, జూన్ 18, ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్డ్ 2023 పోటీ పరీక్షా ఫలితాల్లో గుంటూరు జిల్లా నారాయణ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని నారాయణ విద్యాసంస్థల స్థానిక ప్రతినిధి తెలిపారు. నారాయణ కళాశాల బృందావన్ గార్డెన్స్‌లోని కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన అభినందన సభకు హాజరైన విజేతలకు కోర్ డీన్ వీరగంధం శ్రీనివాసరావు, డీన్ వల్లభరావు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. అభినందన సభలో అకడమిక్ ఇన్‌చార్జి తార్నాక చంద్రశేఖర్, డిజిఎం శ్రీనివాసరెడ్డి, కోర్ డీన్ మాట్లాడుతూ నిన్నటి జేఇఇ మెయిన్స్ ఫలితాల వలె జేఈఈ అడ్వాన్స్డ్‌లోకూడా వరుస పరంపర నెంబర్‌వన్ స్థాయి ర్యాంకింగ్ సాధించడంలో మా శ్రమతోపాటు అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణ, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో గుంటూరు నారాయణ విజేతలైన విద్యార్థులు వరుసగా సాధించిన ర్యాంకులు వరుసగా 1000లోపు నలుగురు, రెండువేల లోపు 6మంది, ఐదువేల లోపు 16మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. ఏజిఎం హనుమంతరావు, రాజు, ప్రిన్సిపాల్స్ సిహెచ్ శ్రీనివాస్, జి.శ్రీనివాస్, రమాదేవి, విజేతలను వారి తల్లిదండ్రులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డీన్ తదితరులు

# గంజాయి అక్రమ రవాణాలో ఏపి నెంబర్-1 స్థానంలో ఉంది

**--గంజాయి,డ్రగ్స్ మాఫియాను అరికట్టి,యువత భవిష్యత్తు కాపాడాలని కోరుతూ తెలుగుయువత,టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**తాడేపల్లి, జూన్ 18, ప్రభాతవార్త :** గంజాయి,డ్రగ్స్ మాఫియాను అరికట్టి,యువత భవిష్యత్తు కాపాడలని కోరుతూ ఆదివారం ఉదయం తాడేపల్లి టిడిపి కార్యాలయం నుంచి మంగళగిరి నియోజకవర్గ తెలుగుయువత,టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. బ్యానర్,ప్లకార్డులు ప్రదర్శిస్తూ మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేశారు. ర్యాలీ అంబేడ్కర్ సెంటర్‌కు చేరుకోగానే తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి మంగళగిరి పట్టణ పోలీస్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి నాయకులు పెద్దఎత్తున పోలీస్టేషన్‌కు చేరుకోవడంతో పోలీసులు వారితో సంతకాలు తీసుకొని విడుదల చేశారు. అరెస్టుకు ముందు జిల్లా తెలుగు యువత,టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ,మన్నవ మోహనకృష్ణలు మీడియాతో మాట్లాడుతూ గంజాయిని అరికట్టలేని సీఎం వెంటనే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్,డిజిపి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. గంజాయి వల్ల విద్యార్థుల భవిష్యత్తు పూర్తిగా నాశనం అయిందని అసమర్ధ ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చిందన్నారు.

--రేపల్లె నియోజకవర్గం,ఉప్పాలవారిపాలెంలో అక్కను వేధించడంపై ప్రశ్నించిన తమ్ముడ్ని గంజాయి మత్తులో పెట్రోల్ పోసి తగలబెట్టారని అన్నారు. అమర్‌నాథ్ గౌడ్ హత్యకేసులో దోషులు అందర్ని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. తాడేపల్లిలో లభ్యమయ్యే గంజాయిని పట్టుకోవడంలో పోలీస్‌శాఖ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తాజాగా తాడేపల్లిలో లభ్యమైన గంజాయిని బయటపెట్టకుండా పోలీసులు గోప్యంగా ఉంచారని ఆరోపించారు. కార్యక్రమంలో షేక్ ఫిరోజ్,జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్‌యాదవ్,కొప్పుల మధుబాబు,దాసరి సునీల్,మంగళగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్,కందుల నాగార్జున,పినపాటి జీవన్,రాయపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**--పోలీస్టేషన్‌కు వెళ్ళి తెదేపా నేతల సంఘీభావం**

తెలుగు యువత,టిఎన్ఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టు గురించి తెలుసుకున్న పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ,గోవాడ దుర్గారావు,షేక్ రియాజ్,రంగిశెట్టి నరేంద్ర,పట్టణ పోలీస్టేషన్ కు వెళ్ళి వారికి సంఘీభావం తెలిపారు.



## నెలరోజుల్లోగా సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం

**-ఏపిజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణాంజనేయులు**

**గుంటూరు క్రైమ్, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం కొన్ని మీడియా సంస్థల పట్ల,జర్నలిస్టుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఏపి జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చెవుల కృష్ణాంజనేయులు విమర్శించారు. కొన్ని మీడియా సంస్థలపై రాజకీయంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి ఏవైనా విభేధాలుంటే వారితోనే తేల్చుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడేషన్ కార్డులు ఇతర సౌకర్యాల విషయంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం తగదన్నారు. గుంటూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్లు మంజూరుకు తలా తోక లేని నిబంధనలు పెట్టి సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అక్రిడేషన్ మంజూరు కమిటీలో అన్ని యూనియన్లకు సంబంధించిన సభ్యులను నియమించాలని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వహయాంలో 18వేల అక్రిడేషన్ కార్డులను జర్నలిస్టులకు అందిస్తే వాటిలో 25శాతం కూడా ఇప్పుడు అందిస్తున్నటువంటి పరిస్థితి లేదన్నారు. జర్నలిస్టులకు సకాలంలో హెల్త్ కార్డులు అందించడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వం అమలుచేసిన జర్నలిస్టులకు ప్రమాద బీమాను కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా మూడు సెంట్లు చొప్పున ఇంటిస్థలం కేటాయించి, ఆరు నెలల్లోగా ఇళ్ళ నిర్మాణం పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు దాష్టీకాలు నిరోధించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. ప్రభుత్వంలో ఉండే అధికార పార్టీ నాయకులే మీడియాపై బెదిరింపులకు దిగటం సరికాదని విమర్శించారు. రాష్ట్ర హోంమంత్రి నేతృత్వంలోని హైపవర్ కమిటీ వెంటనే సమావేశం నిర్వహించి రాష్ట్రంలో జర్నలిస్టులపై జరిగిన దాడుల కేసులకు సంబంధించి సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఏపిజేఎఫ్ గుంటూరు జిల్లా నేత సిహెచ్ రంగారావు, జహరుల్లా, బాలాజీ, హలీమ్ తదితరులు పాల్గొన్నారు. నేషనల్ నవరాతి పార్టీ జాతీయ అధ్యక్షుడే కనకం శ్రీనివాసరావు మద్దతు తెలిపారు



## 'నెహ్రూ పేరు తొలగింపు సాధ్యం అయ్యేదికాదు'

**గుంటూరు కల్చరల్, జూన్ 18, ప్రభాతవార్త :** గాంధీ నెహ్రూల మీద సైద్ధాంతిక వ్యతిరేకతను పదే పదే ప్రకటిస్తున్న కేంద్రానికి ఆధునిక భారత చరిత్ర నుంచి నెహ్రూ పేరుతొలగించడం అంత సాధ్యం కాదని గుర్తుంచుకోవాలని అవగాహన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సీనియర్ సభ్యులు అభిప్రాయపడ్డారు. నెహ్రూ పేరును చరిత్రలో లేకుండా చేయడం సాధ్యమా? అన్న అంశంపై సమావేశం జరిగింది. సమావేశంలో విశ్రాంత రాజనీతి శాస్త్ర శాఖాధిపతి తిరుపతయ్య మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలోని ఉదారవాద, ప్రగతిశీల, ఆధునిక స్రవంతికి ప్రతినిధిగా గుర్తింపు పొందిన నెహ్రూ పేరును ఏదో ఒకరీతిలో కించపరచడం, చరిత్రనుండి తొలగించే విధంగా ప్రయత్నాలు చేయడం కేంద్రానికి తగదన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఆరోజుల్లో ఏదో ఒక మఠంవారు ఇచ్చిన చేతికర్రను మ్యూజియంలోపెట్టి అపచారం చేశారని విమర్శిస్తూ దాన్ని రాజదండం చేసి పార్లమెంట్ నట్టింట్లో ప్రతిష్టించ చేయడంజ, ఇప్పుడు న్యూఢిల్లీలోని నెహ్రూ మ్యూజియం పేరు మార్చడం లాంటి గత వర్తమాన చరిత్రలను మార్చివేదయాలని చూడడమే నన్నారు. కార్యక్రమంలో ఘనశ్యామాచార్యులు, సూరి, జనార్ధనరావు, తదితరులు ప్రసంగించారు.

# అన్ని రంగాలను నిర్వీర్యం చేసిన ఘనత సిఎం జగన్‌దే

**-భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ధ్వజం**

**తెనాలి, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేసి ఏ సామాజిక వర్గానికి న్యాయం చేయకుండా కులాల మధ్య చిచ్చులు రేపుతూ అక్రమ మద్యం అమ్మకాలతో కేంద్రం అందించే పథకాలకు స్టిక్కర్లు వేసుకుంటూ రాష్ట్రాన్ని నిర్వీర్యం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి జనం బుద్ధిచెప్పే సమయం దగ్గరలోనే ఉందని బిజెపి జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ 9సంవత్సరాలను పూర్తి చేసుకుని దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం ద్వారా అందిస్తున్న పథకాలపై ప్రచార కార్యచరణ కొనసాగుతున్న క్రమంలో జిల్లా బిజెపి ఆధ్వర్యంలో తెనాలిలో అన్నాబత్తుని సత్యనారాయణ పురవేదిక వద్ద ఆదివారం ఉదయం భారీ బహిరంగ సభ నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ అధ్యక్షత వహించిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సత్యకుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీకి పేదరికం ఏమిటో తెలుసునని, పేదలను ఆదుకోవాలనే సంకల్పంతో పాటుగా వారి భవిష్యత్‌ను బలంగా తీర్చిదిద్దాలన్న మహా సంకల్పం ఉన్న నాయకుడు నరేంద్రమోదీ అని ఆ దిశగా రాష్ట్రానికి కేంద్రం నుండి ఎన్నో పథకాలు అమలవుతున్నాయని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి తన స్టిక్కర్లు వేసుకుంటూ అవన్నీ రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నట్లుగా ప్రచార ఆర్భాటలకు ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. అమరావతి జెఎసి నాయకులు సత్యకుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. జోనల్ ఇన్‌చార్జి రాష్ట్ర కార్యదర్శి విష్ణు కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో కరువు కారణంగా ఆ ప్రాంత ప్రజలు వలసలు పోవడం చూశామని, జగన్మోహనరెడ్డి పాలనలో కరువు విలయనాట్యం చేస్తుందని అన్ని ప్రాంతాల ప్రజలు వేరే ప్రాంతాలకు వలసపోయే విధానం చూస్తున్నామన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెనాలిలో రైతుల కోసం ఏర్పాటు చేసి వారి ఆర్థిక సహాయం చేస్తున్నట్లుగా కలరింగ్ ఇచ్చి బటన్ నొక్కిన విధానం ఒక భూటకమని అన్నారు. ఈ సభలో విశేషంగా జిల్లా పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు, బిజెపి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కోనేరు అభివృద్ధికి మరిన్ని నిధులు అవసరం

**మంగళగిరి, జూన్ 18, ప్రభాతవార్త :** నగరంలోని శ్రీలక్ష్మీ నరసింహుని ఆలయానికి చెందిన కళ్యాణ పుష్కరిణి అభివృద్ధికి మరిన్ని నిధులు అవసరమని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ ని కోరారు. ఆదివారం నగరంలోని లక్ష్మి నరసింహుని ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం కమీషనర్, ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆలయ అధికారులతో కలసి కోనేరు ను పరిశీలించారు. ఈ మేరకు కోనేరు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కోనేరు అభివృద్ధికి 5గురు సభ్యులతో కూడిన ప్రత్యేక కమీటీ నియమించనున్నట్లు కమీషనర్ తెలిపారు. దేవాదాయ భూములు అన్యాక్రాంతాం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా పెద్ద కోనేరు అభివృద్ధి పనులు జరుగుతున్న తీరు తెన్నులపై ఎమ్మెల్యే ఆర్కే ఎండోమెంట్ కమీషనర్‌కి వివరించారు. సమావేశంలో ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ 480ఏళ్ళ చరిత్ర గల పెద్దకోనేరు అభివృద్ధి కోసం సిజిఎఫ్ కింద రూ.1కోటి, దేవస్థానం నుంచి రూ.50లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. కోనేరు అభివృద్ధికి మరికొన్ని నిధులు కావలసి ఉందని కమీషనర్‌ను కోరడం జరిగిందని దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న నిష్ణాతులైన ఇంజనీరింగ్, ఇరిగేషన్, ఆర్కియాలజీ, ఎండోమెంట్ అధికారులతో కమిటీని ఏరా ్పటు చేయాలని కమీషనర్ సూచించారని తెలిపారు. వీలైనంత త్వరలో కమిటీ ఏర్పాటుచేసి కమిటీ పర్యవేక్షణలో పెద్దకోనేరు పునరుద్ధరణ పనులు నిర్వహిస్తామని స ్పష్టంచేశారు. ఎండోమెంట్ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వానికి లీజుకు ఇస్తే ప్రజలకు ఉపయోగం జరుగుతుందన్నారు. అనంతరం ఎండోమెంట్ కమీషనర్ మాట్లా ్డుతూ వర్షాకాలం రానున్న నేపథ్యంలో పెద్దకోనేరు అభివృద్ధికి సంబంధించి కమిటీని ఏరా ్పటుచేసి పనులు వేగవంతం చేయనున్నట్లు స్పష్టంచేశారు. ఎండోమెంట్ భూములు అన్యాక్రాంతం కాకుండా చేపట్టా ్ల్సిన చర్యలపై ఎమ్మెల్యే ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు. కోనేరుకు పూర్వ వైభవం తీసుకొచ్చి తిరుపతిలో మాదిరిగా స్వామివారికి చక్రసా ్నం, పూజాది కార్యక్రమాలు నిర్వహించేలాగా పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అన్ని విధాల అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఈవో రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్రవాహన చోరీ కేసులో నిందితులు అరెస్టు

**-10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**తాడేపల్లి, జూన్ 18, ప్రభాతవార్త :** ద్విచక్ర వాహన చోరీ కేసులో ఇరువురు నిందితులను మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్దనుండి 10 ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళగిరి రూరల్ పోలీస్టేషన్‌లో ఎస్సై క్రాంతి కిరణ్ వివరాలను వెల్లడించారు. నవులూరు గ్రామానికి చెందిన మువ్వ వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమెదుచేసి దర్యాప్తు చేసిన మంగళగిరి రూరల్ పోలీసులు ఒంటిపులి దుర్గారావు, వేముల శ్రీనివాసరావులను అదుపులోనికి తీసుకొని 10ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నవులూరు గ్రామాని కి చెందిన మువ్వా వెంకటేశ్వరరావు జూన్ 14న మంగళగిరిలోని ఎన్నారై ఆస్పత్రిలో తన బంధువులను పరామర్శించేందుకు వచ్చి తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్‌లో పెట్టి వచ్చారు. తిరిగి వెళ్ళి వచ్చేసరికి తన బైక్ యాక్టివా ను గుర్తుతెలియని దొంగలేవరో దొంగిలించుకొనిపోగా, అన్ని చోట్ల వెతికి చివరికి మంగళగిరి రూరల్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



**-రూరల్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేశారు. మంగళగిరి ఎస్సై కిరణ్ తన**

సిబ్బందితో కలసి డాన్‌బోస్కో స్కూల్ సెంటర్ వద్ద నిందితులిద్దర్ని అరెస్టు చేసి బైక్‌నుస్వాధీనం చేసుకొని వారిని విచారించగా మరికొన్ని ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు దర్యాప్తులో వెల్లడికావడంతో నిందితులు దొంగిలించిన మొత్తం 10ద్విచక్ర వాహనాలను చినకాకాని హాయ్ ల్యాండ్ వైపు ముళ్ళ పొదల్లో వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఉత్తర మండల డిఎస్పీ రాంబాబు, సిఐ భూషణం ల పర్యవేక్షణలో కేసును చేధించిన రూరల్ ఎస్సై క్రాంతికిరణ్, సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ అభినందించారు.

# మంగళగిరిలో ముస్లీం యువసేన ఆవిర్భావం

**మంగళగిరి, జూన్ 18, ప్రభాతవార్త :** మంగళగిరిలోని ముస్లీం మైనార్టీల కోసం పనిచేసే అంజుమన్ సంస్థకు సంబంధించి పాలకవర్గ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఆ సంస్థ మాజీ కార్యదర్శి టిప్పిల్లా ఇస్మాయిల్ నాయకత్వంలో ముస్లీం యువసేన పేరిట నూతన ప్యానెల్ ఆవిర్భవించింది. ఈ మేరకు ఆదివారం గౌతమబుద్ధారోడ్డులోని ఈద్గా ఫంక్షన్ హాల్లో ఆవిర్భావ సభ ఏర్పాటుచే శారు. కార్యక్రమానికి మంగళగిరిలోని ముస్లీం సోదరులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సభకు టెంట్‌హౌస్ జిలాని అధ్యక్షత వహించగా, అంజుమన్ మాజీ కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్, మాజీ కౌన్సిలర్ మహ్బూద్ చినఖాసిం, అంజుమన్ మాజీ అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాబు, ప్రస్తుత అంజుమాన్ పాలకవర్గ డైరెక్టర్లు షేక్ అక్బర్ అలీ, పఠాన్ బుజ్జి, షేక్ ఆక్రమ్, షేక్ జిలాని(టెంట్‌హౌస్) ఖాదర్ బాబు తదితర ప్రముఖులు హాజరయ్యారు. అంజుమన్ మాజీ కార్యదర్శి టిప్పిల్లా ఇస్మాయిల్ నాయకత్వంలో ఏర్పడిన నూతన ప్యానెల్ ముస్లీం యువసేన పేరును ప్రకటించి జెండాను షేక్ అబ్దుల్ జలీల్ ఆవిష్కరించారు. తొలిసారి టిప్పిల్లా ఇస్మాయిల్ నేతృత్వంలో నూతన ప్యానెల్ ఏర్పాటులో టెంట్‌హౌస్ జిలాని, కొత్తపేట హుస్సేన్, షేక్ నజీముల్లా, షేక్ ఖాజావలీ, షేక్ కరీముల్లా, అబ్దుల్ మజీద్ తదితరులు కీలకంగా వ్యవహరించారు.



# రేకుల షెడ్ మరమ్మత్తులకు నారా లోకేష్ రూ.25వేలు ఆర్థికసాయం

**మంగళగిరి, జూన్ 18, ప్రభాతవార్త :** పట్టణంలోని 27వ వార్డు, కూరగాయల మార్కెట్‌లో ఆకుకూరలు అమ్ముకునే వర్తక సంఘం సభ్యులు ఆకుకూరలు అమ్ముకునే షెడ్ మరమ్మత్తులకు గురికావడంతో దాన్ని బాగు చేయించడానికి ఆర్థిక సాయం అందించాలని నారా లోకేష్‌ను ఆర్జీ రూపంలో కోరగా వెంటనే స్పందించిన లోకేష్ స్థానిక నాయకుల ద్వారా ఆదివారం సాయంత్రం ఆకుకూరలు అమ్ముకునే షెడ్ మరమ్మత్తులకు అవసరమైన రూ.25వేలు 10మంది వర్తక సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ రేకుల షెడ్ వల్ల 10మంది చిరువ్యాపారు_లు వ్యాపారం చేసుకొని తమ కుటుంబాలను పోషించుకోవచ్చన్నారు. నియోజకవర్గంలో నారా లోకేష్ 15రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. రేకుల్ షెడ్ మరమ్మత్తులకు ఆర్థికసాయం అందించమని కోరిన వెంటనే స్థానిక నాయకుల ద్వారా ఆర్థికసాయం అందించినందుకు ఆకుకూరల వర్తక సంఘం సభ్యులు నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, గోవాద దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 27వ వార్డు అధ్యక్షులు వడ్డంటే వీరాంజనేయులు, వందేటి మణికంఠ, ఒట్ల కనకమహాలక్ష్మారావు, మాచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవ సంఘాలను సందర్శించిన రాష్ట్ర క్రైస్తవ వ్యవహారాల సలహాదారు మద్దు బాలస్వామి

**గుంటూరు విద్య, జూన్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ వ్యవహారాల సలహాదారు డాక్టర్ మద్దు బాలస్వామి గుంటూరు పట్టణంలోని క్రైస్తవ సంఘాలను సందర్శించి క్రైస్తవ విశ్వాసులతో మమేకం అయ్యారు. ఆదివారం గుంటూరు సిటీలోని ఏజీఎలీస్ ఈస్ట్ ప్యారిస్ చర్చి కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాల స్వామికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాన్ సివిల్ చర్చిలో సభ్యులు ఘనంగా సన్మానించారు. ఏపీ రాష్ట్ర చరిత్రలో క్రైస్తవుల కోసం ప్రత్యేకంగా సలహాదారుని ఏర్పాటుచేసి క్రైస్తవుల అభివృద్ధికి పాటుపడే విధంగా వైఎస్సీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేస్తున్న కృషి ఎనలేదన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను బాలస్వామి దృష్టికి తీసుకొచ్చారు. బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి క్రైస్తవుల అభివృద్ధి కోరకు మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు..డాక్టర్ మద్దు బాలస్వామిని క్రైస్తవ వ్యవహారాల సలహాదారునిగా నియమించినందుకు పాస్టర్ల సంఘాలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ తర్వాత గుంటూరులో ఉన్న క్రైస్తవ సంఘాలన్నింటితో కలిసి ఒక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

**-పోలీసులే అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారు-కేసులను తారుమారుచేస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి**

**పొన్నూరు, జూన్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనడానికి ఇటీవల జరిగిన వరుస సంఘటనలే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రౌడీల రాజ్యం నడుస్తుందన్నారు. స్వయాన అధికార పార్టీ ఎంపి కుటుంబ సభ్యులను రెండు రోజులపాటు కిడ్నాప్ చేసి బంధిస్తే దిక్కులేని పరిస్థితి అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికారపార్టీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తదితరులు

చేసే అరాచకాలకు పోలీసులు వత్తాసుపలకడం దురదృష్టకరమన్నారు. చెరుకుపల్లిలో ఓ వ్యక్తి అక్కను వేధిస్తున్నాడని తమ్ముడు ప్రశ్నిస్తే అ బాలుడిని పెట్రోలు పోసి తగులబెట్టారన్నారు. ఇలాంటి సంఘటనను పోలీసులు ఆత్మహత్యగా చిత్రీకరించి కేసు నమోదు చేయడం అధికారపార్టీకి పోలీసులు ఏ విధంగా కొమ్ముకాస్తున్నారో అర్ధమవుతుందన్నారు. అక్కడ ప్రజలంతా బయటకు వచ్చి పెద్దఎత్తున ఉద్యమించడం వల్ల ఆత్మహత్యగా నమోదు చేసిన పోలీసుల హత్యగా మళ్ళీకేసు నమోదు చేయడం అంటే పోలీసులు ఏ విధంగా అధికార పార్టీకి వత్తాసుపలుకుతున్నారో అర్ధమవుతుందన్నారు. పొన్నూరు నియోజకవర్గం నారాకోడూరు చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న షేక్ హుస్సేన్ బాషా అధికార పార్టీ నాయకులకు సంబంధించిన ఓ ధాన్యం లోడు లారీని సెస్ కోసం ఆపితే ఆపకుండా వెళ్ళారు. సదరు ఉద్యోగి బైక్‌పై తప్పించుకొని వెళ్ళిన లారీని ఆపడానికి వెళితే లారీతో షేక్ హుస్సేన్ బాషాను తొక్కించారన్నారు. ఈ కేసులో పోలీసులు అధికారపార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ రోడ్డు ప్రమాదంగా కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. పోలీసులు తమ విధులను పక్కనపెట్టి అధికార పార్టీ చేసే అక్రమాలకు మద్దుగా నిలుస్తూ పోలీసు వ్యవస్థకే మాయని మచ్చగా నిలిచారన్నారు. రోడ్డు ప్రమాద కేసుగా నమోదు చేసిన షేక్ హుస్సేన్ కేసును హత్యకేసుగా నమోదు చేయడం, అధికారపార్టీ నాయకులు చేసే అకృత్యాలకు మద్దతుగా నిలిచిన పోలీసులపై చర్యలు తీసుకోవడం, 25సంవత్సరాలపాటు మార్కెట్‌యార్డులో పనిచేస్తున్న హుస్సేన్‌కు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవడం, నష్టపరిహారం చెల్లించడం వంటివి చేయాలని టిడిపి నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర డిజిపి స్వయానా రాష్ట్రంలో శాంతిభద్రతలు బేషుగ్గా ఉన్నాయని చెప్పడం, క్రైం రేటు తగ్గిందని చెప్పడం వంటివి సుభాషితాలుగా ఉన్నాయన్నారు. డిజిపి ఇలాంటి సుభాషితాలను మానుకోవాలని, తప్పుగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవడం వంటివి చేసి తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో రౌడీరాజ్యం, దోపిడిరాజ్యం, గంజాయి మాఫీయా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం గంజాయికి కేరాఫ్ అడ్రస్సుగా మారిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. సమావేశంలో నాయకులు ఆకుల సాంబశివరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ మహమ్మద్‌గౌస్, షేక్ సిలార్‌బాషా, యరసాని శ్రీరామమూర్తి, లక్ష్మీనారాయణచౌదరి, ఎద్దు సోంబాబు, కరీముల్లా బాజి, చలమశెట్టి సీతారామయ్య, జాగర్లమూడి సుధీర్ తదితరులున్నారు.

# అర్హులందరికీ జగనన్న సురక్ష వర్తింపచేయాలి

**పొన్నూరు, జూన్ 18, ప్రభాతవార్త:** అర్హులందరికీ జగనన్న సురక్షా కార్యక్రమంలో పథకాలను వర్తింపచేయాలని మండల ప్రత్యేకాధికారి ఎం.వెంకటేశ్వర్లు ఆదేశించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం జరిగిన వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ చిన్న కారణం చేతైనేనా అర్హులుగా ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే వారికి కూడా న్యాయం జరిగేవిధంగా చూడాలని ఆదేశించారు. ఎంపిడిఓ, తహశీల్దార్ రెండు టీములుగా ఏర్పడి ఈ నెల 24వ తేదీ నుంచి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ఇంటింటికి తిరిగి ఆ కుటుంబానికి ఏ పథకమైనా రానట్లయితే, అర్హులైతే తక్షణమే మంజూరు చేసి అందుకు సంబంధించిన సర్టిఫికెట్ కూడా ఇవ్వాలన్నారు. అదే విధంగా కులము, ఆదాయ ధృవీకరణ పత్రాలను అక్కడిక్కడే అందజేయాలన్నారు. జగనన్న సురక్షా పథకం పక్కాగా అమలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నేటబొట్ల వాసు, ఇన్‌చార్జి ఎంపిడిఓ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ప్రణవపీఠం సభ్యులు వంశీ, భాగ్యశ్రీ**

**పొన్నూరు, జూన్ 18, ప్రభాతవార్త:** ఆలయాలను పరిశుభ్రంగా ఉంచాలన్న సదుద్దేశంతో తమ గురుదేవులు ఏలూరు ప్రణవపీఠం వ్యవస్థాపకులు వద్దిపర్తి పద్మాకర్ సూచించిన మార్గంలో పయనిస్తున్నట్లు ప్రణవపీఠం సేవా విభాగం కార్యకర్తలు నరిశెట్టి వంశీ, కుప్పం భాగ్యశ్రీ తెలిపారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వం స్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం దేవాలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఇరువురు మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఏదో ఒక దేవాలయాన్ని ఎంచుకొని తమ సేవకులంతా అక్కడికి వెళ్ళి దేవాలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సుమారు ఒక సంవత్సర కాలంగా ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా సాగుతుందన్నారు. ఇప్పటికి సుమారు 60కి పైగా దేవాలయాల్లో శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దేవాలయ పరిసరాల్లో పిచ్చిమొక్కలను, ముళ్ళపొదలను తొలగించడంతోపాటు దేవాలయంలోని బూజు దులిపే కార్యక్రమం, అనంతరం నీటితో దేవాలయ పరిసరాలను శుభ్రంగా కడగడం వంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ విధంగా చేయడం ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఒక భాగమేనన్నారు. ప్రతి ఒక్కరూ దేవాలయాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పుణ్యం దక్కుతుందన్నారు. దేవాలయంలో సేవ చేయడం అంటే సాక్షాత్తు భగవంతునికి సేవ చేసినట్లేనన్నారు. తమ గురువులు పద్మాకర్ చెప్పిన విధంగా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా కార్యక్రమాలను చేస్తునా ్నమన్నారు. ప్రణవపీఠం బడి-గుడి కాన్సెప్ట్‌తో ముందుకు సాగుతుందన్నారు. కొన్ని పాఠశాలలకు వెళ్ళి పిల్లల్లో కూడా ఆధ్యాత్మిక భావన పెంపొందించడం, మానవత్వపు విలువలు పెంచడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కలిగే ప్రయోజనం, ప్రకృతిని కాపాడుకునేందుకు విద్యార్థులుగా చేయాల్సిన కర్తవ్యాన్ని బోధించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రతి ఆదివారం సుమారు 110పైచిలుకు సభ్యులతో శుద్ధికార్యక్రమాలకు వెళ్తున్నామన్నారు. అమెరికాలో కూడా ఈ ప్రణవపీఠం సేవలు అందిస్తుందన్నారు. ప్రణవపీఠం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలనేవారు వంశీ-9966222934, భాగ్యశ్రీ-9010209190 సంప్రదించవచ్చన్నారు.



# 'అవగాహన' ఫాదర్స్‌డే వేడుకలో వక్తలు

**గుంటూరు కల్చరల్, జూన్ 18, ప్రభాతవార్త :** ఇంటి బరువు బాధ్యతలను మోసే తండ్రి పిల్లలకు తొలి హీరో అని ఉన్నతవ్యక్తి_త్వాని ్న విలువలను పిల్లలు తండ్రి నుంచే నేర్చుకుంటారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఫాదర్స్‌డే వేడుకల్లో పాలొ ్గన్న సంస్థ సభ్యులు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో ఫాదర్ ్స డే సందర్భంగా మానాన్న నుంచి నేను నేర్చుకున్న పాఠాలు అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నడక నేర్పేవారు నాన్న, నడవడికను సరిదిద్దేవారు నాన్న, భుజాలపై ఎత్తుకొని లోకం చూపేవారు నాన్న అన్నారు. రచయిత్రి సుజాత మాట్లాడుతూ 1910లో తొలిసారిగా అమెరికాలో తండ్రుల దినోత్సవం జరిగిందని అమెరికన్ మహిళ సానోరాస్మార్ట్ తండ్రుల దినోత్సవాన్ని ప్రారంభించిందని ఆమెను మదర్ ఆఫ్ ఫాదర్స్‌డే గా పిలుస్తారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ తండ్రిగా కళ్యాణం చంద్రశేఖర్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాజన్న, చంద్రయ్య, తదితరులు ప్రసంగించారు.

# ఆటోడ్రైవర్లకు రోడ్డు రవాణా సంస్థ అధికారుల ఆదేశాలు

**తెనాలి, జూన్ 18, ప్రభాతవార్త :** తెనాలి రూరల్ పరిధిలో ఆటో డ్రైవర్లు చట్ట ప్రకారం విధిగా యూనిఫామ్ ధరించాలని, వారి వారి వాహనాల ధృవీకరణ పత్రాలు ఆటోనే ఉంచుకోవాలని డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారు మాత్రమే ఆటోలు నడపాలని ఆటో డ్రైవర్లకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం వివిధ ఆటోలను రోడ్డు రవాణా సంస్థ అధికారులు తనిఖీలు చేశారు. ఆటో డ్రైవర్లకు లైసెన్సు లేకపోతే అనుకోని ప్రమాదం జరిగినప్పుడు వారికి బీమా సంబంధిత అంశాల్లో న్యాయం జరగదని కేవలం మేజర్లు మాత్రమే ఆటో నడపాలని సూచించారు. ఇటీవల కాలంలో నమోదైన కొన్ని సంఘటనల దృష్ట్యా ఆటోలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేస్తున్నట్లు దీనికి డ్రైవర్లందరూ సహకరించాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే తగు శిక్షణ తప్పదన్నారు. 17ఆటోలు తనిఖీ చేయగా ఏ ఒక్కరూ యూనిఫారం ధరించకపోవడం, బండికి సంబంధించిన పత్రాలు సరిగా లేకపోవడం గుర్తించి వారికి అపరాధ రుసుం విధించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టప్రకారం నడుచుకోవాలని హెచ్చరించారు.



# 'మోటూరు' స్ఫూర్తితో యువత ఉద్యమించాలి: రమాదేవి

**తెనాలి, జూన్ 18, ప్రభాతవార్త :** భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు గ్రామంలోని దివంగత మోటూరు హనుమంతరావు ఆశయాలను ప్రస్తుత యువత ముందుకు తీసుకువెళ్ళి ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు దూళిపాళ్ళ రమాదేవి అన్నారు. సిపిఎం పార్టీ అగ్ర నాయకులు రేపల్లె నియోజకవర్గం తొలి శాసన సభ్యులు, రాజ్యసభ సభ్యుడు మోటూరు హనుమంతరావు 22వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన స్వగ్రామమైన వెల్లటూరులో హనుమంతరావు విగ్రహానికి కామ్రేడ్ రమాదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిస్టు అగ్ర నాయకులు రేపల్లె నియోజకవర్గం తొలి శాసన సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో గొప్ప నాయకుడిగా ఉండి ఈ ప్రాంత వ్యవసాయ కార్మికులు, సమస్యల మీద రైతులు మరియు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పని చేశారన్నారు. ప్రజాశక్తి సంపాదకులుగా పని చేశారని, సిపిఎం పార్టీలో జాతీయ నాయకులుగా ఉండి జాతీయ స్థాయిలో పార్టీకి గుర్తింపు తెచ్చారని అన్నారు. రాబోయే రోజుల్లో వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భట్టిప్రోలు మండల కార్యదర్శి జి.సుధాకర్, సిపిఎం నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, గోళ్ళ నాగరాజు, కె.రామస్వామి, సుబ్బారావు, బోసు తదితరులు పాల్గొన్నారు.



# 'కూలీలకు కనీస వసతులు కల్పించాలి'

**భట్టిప్రోలు, జూన్ 18, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ హోల్డర్లుగా ఉన్న కూలీలకు కనీస అవసరాలు కల్పించాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందర్రావు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీలో జరిగిన గ్రామ సభ నుద్దేశించి మాట్లాడుతూ ఉపాధి పథకంలో పని చేస్తున్న కూలీలు ఎండ తీవ్రత దాదాపు 40నుండి 45డిగ్రీలు ఉన్నదని కూలీలలో అధికశాతం మహిళలు, వృద్ధులు ఉన్నారన్నారు. వారికి సమయానికి మజ్జిగ, మంచినీరు వంటి కనీస అవసరాలు కల్పించాలన్నారు. అదే విధంగా గ్రామంలో డ్రైనేజీ, దోమకాటు, కంపోస్ట్ తరలింపు, వంటి సమస్యలపై అధికారులకు సుందరావు తెలిపిన వారి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో గ్రామ కార్యదర్శి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# 'దోషులను కఠినంగా శిక్షించాలి'

**భట్టిప్రోలు, జూన్ 18, ప్రభాతవార్త :** చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెంలో పదవ తరగతి విద్యార్థి అమర్‌నాథ్‌ను క్రూరంగా హింసించి పెట్రోల్ పోసి నిప్పంటించి హతమార్చిన దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర జనతాదళ్ నాయకులు తాతా సాయిబాబు డిమాండ్ చేశారు. తన సోదరికి అండగా నిలిచిన సోదరుని అడ్డు తొలగించేందుకు కుట్రదారుడు వెంకటేశ్వరరెడ్డి తదితరులను ఉపేక్షించరాదన్నారు. రాజకీయ వత్తాసుతో చట్టాలను చుట్టాలుగా మార్చుకొని ఇటువంటి దురాగతాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ రాక్షసమునకు శిక్షించితే ఇక ముందు ఇటువంటివి పునరావృతం కాకుండా ఉంటుందన్నారు.



# గడ్డివాము ట్రాక్టర్ దగ్గం

**-రూ.3లక్షలమేర నష్టం**

**బాపట్ల. జూన్18, ప్రభాతవార్త :** విద్యుత్ తీగలు తగిలి గడ్డిలోడుతో వెలుతున్న ట్రాక్టర్ దగ్గమైన సంఘటన బాపట్ల పట్టణంలో ఆదివారం బాపట్ల పట్టణంలోని పెదనందిపాడు ఫ్లైఒవర్ బ్రిడ్జీ పైచోటు చేసుకుంది. బాదితుల ప్రకారం మూలపాలెం నుంచి పాత చీరాల వెలుతున్న గడ్డి ట్రాక్టర్ పెదనందిపాడు బ్రిడ్జిపై ఉన్న విద్యుత్ తీగలు తగలటంతో మంటలు చెలరేగాయి. ట్రాక్టర్ డ్రైవర్ శివ కృష్ణారెడ్డి విషయాన్ని గమనించి ట్రాక్టర్‌ను నిలుపుదల చేశాడు. అప్పటికే మంటలు పూర్తిగా చెలరేగాయి. మంటలను అదుపులోకి తెచ్చేందుకు స్థానికులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దీంతో ఆగ్ని మాపక సిబ్బ ంది హుటాహుటిన సంఘటనా స్థలాన్ని చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రెండు గంటల పాటు బ్రిడ్జీపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అధికలోడు వలననే ఈ ప్రనమాదం జరిగిందని జిల్లా ఆగ్నిమాపక అధికారి మాధవ నాయుడు తెలిపారు. ట్రాక్టర్‌ను పాత చీరాలకు చెందిన పోతురాజురెడ్డికి చెందినదిగా గుర్తించామన్నారు. ఈప్రమాదంలో సుమారు 3లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగిందని ఆయన తెలిపారు.



# అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**బాపట్ల. జూన్18, ప్రభాతవార్త :** ఆగ్ని ప్రమాధాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కర్లపాలెం ఇండియన్‌రెడ్‌క్రాస్ సోసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు. కర్లపాలెం లో ప్రమాదవశాత్తు సర్వం కోల్పోయిన కాటూరి నారాయణ, కాటూరి నాగరాజులకు ఇండియన్ రెడ్‌క్రాస్‌అద్వర్యంలో చేయూత కార్యక్రమాన్ని అదివారం నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ అపదలో ఉన్న వారిని ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థల సహాకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా బాధితులకు తాత్కాలిక గుడారానికి అవసరమైన మెటీరియల్, నిత్యవసరాల సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ చైర్మన్ నారాయణభట్టు అదేశాల మేరకు నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో సభ్యులు బి.రవి తదితరులు పాల్గొన్నారు.



# గుత్తికొండను పరామర్శించిన తెదేపా, పద్మశాలి సంఘాల నేతలు

**తాడేపల్లి, జూన్ 18, ప్రభాతవార్త :** ఇటీవల ప్రమాదంలో కాలుఫ్రాక్చర్ కావడంతో ఆంజనేయ కాలనీలోని తన ఇంటి వద్ద చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం నేత గుత్తికొండ ధనుంజయరావు ను ఆదివారం పలువురు రాజకీయ ప్రజా సంఘాల నేతలు కలసి పరామర్శించారు. తెదేపా గుంటూరు పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తెదేపా తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రంగశెట్టి నరేంద్ర, కల్లం రాజశేఖర్‌రెడ్డి, మంగళగిరి నియోజకవర్గ తెదేపా అధికార ప్రతినిధి నల్లిబోయిన శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ బిసిసెల్ ఉపాధ్యక్షులు రేఖా సుధాకర్ గౌడ్, జొన్నాదుల బాబు శివప్రసాద్, చింతకింది కనకయ్య, దామర్ల కుబేరస్వామి తదితరులు ధనుంజయరావు ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# వేద హాస్పటల్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ

**నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త :** వేద హాస్పటల్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు ఆరోగ్యపరమైనటువంటి వివిధ అంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హాస్పటల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను తెలియజేశారు. తమ వేద హాస్పటల్ ప్రారంభించి ఆరు నెలలు పూర్తైందని తెలిపారు. విజయవంతంగా నిర్వహించేం దుకు ప్రోత్సాహం అందిస్తున్న



తమ శ్రేయోభిలాషులకు తనపై నమ్మకంతో ఆదరిస్తున్న రోగులు, వారి కుటుంబసభ్యులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హాస్పటల్‌లో బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు పూర్తి స్థాయిలో వైద్యసేవలను, చికిత్సను అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అత్యవసరమైనటువంటి పురుగుమందులు, పాము కాటు కేసులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలను అందించి వారిని ప్రాణపాయం నుండి కాపాడటం జరిగిందన్నారు. అదే విధంగా నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో వేద హాస్పటల్ ఆధ్వర్యంలో 30 వరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా శిబిరాలలో గ్రామస్తులకు బిపి, షుగర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు ఆ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వాటి నియంత్రణకు తగిన సూచనలు, మందులు అందజేయడంతో పాటు తెలియజేయడం జరిగిందని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటలక్ష్మి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిలపక్ష రాజకీయపార్టీల, ప్రజా సంఘాల సమావేశం

**నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమ విశాఖ ఉక్కును కాపాడుకోవాలని ఏఐటియుసి, సిఐటియు, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వేలాది మంది కార్మికులతో నడుస్తుందన్నారు. పరోక్షంగా లక్షలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని తెలియజేశారు. విశాఖ ఉక్కు ప్రైవేట్‌పరం కాకుండా కాపాడుకునేందుకు ఉద్యమం కొనసాగిస్తామని వారు తెలిపారు. 1966లో ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగా 67 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎం.పి.లు, 32 మంది యువకుల ప్రాణత్యాగాల వలన విశాఖ ఉక్కు ఏర్పాటైందన్నారు. అటువంటి విశాఖ ఉక్కును కాపాడుకోవాలని బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపూరి గోపాల్, రామకృష్ణ, రామస్వామి, మారుతీవరప్రసాద్, విజయ్‌కుమార్, సి.హెచ్.ప్రసాద్, గోదా జాన్‌పాల్, మస్తాన్‌వలి, కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, మస్తాన్‌రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల పంపిణీ

**నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త :** పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం ఊరా ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఊరా భాస్కరరావు ఆధ్వర్యంలో పేద, ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు



సుబ్బరాయగుప్తా, కె.పి.రంగారావు తదితరులతో పాటు డిఆర్‌ఓ వినాయకం పాల్గొని మాట్లాడారు. ఊరా భాస్కరరావు సేవలను అభినందించారు. సుమారు రూ.3 లక్షల వ్యయంతో 126 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం సంతోషమని వారు తెలిపారు. పేద విద్యార్థులకు ఊరా భాస్కరరావు సేవలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఛైర్మన్ ఊరా భాస్కరరావు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి రూ.6 లక్షలు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి శివరాత్రికి 50 వేల మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు. కృష్ణా పుష్కరాల సమయంలోనూ, హుదూద్ తుఫాన్ సమయంలోనూ తమవంతు సేవలను అందించామని ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ చారిటబుల్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఊరా భాస్కరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, నిడమనూరి సురేంద్ర, విఎస్‌పి సాంబశివరావు, చేగు వెంకటేశ్వరరావు, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతులు ఉపాధ్యాయులకు ఉపయోగపడతాయి

**నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త :** శిక్షణా తరగతులు ఉపాధ్యాయులకు ఉపయోగపడతాయని ఐగ్రో పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ అన్నారు. ఆదివారం ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ



ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఎక్స్‌పీరిన్షియల్ లెర్నింగ్ ఫర్ టీచర్స్ అనే అంశంపై రెండు రోజుల పాటు శిక్షణా తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడారు. సిబిఎస్ఈ సిలబస్‌ను అమలు చేసే పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం కనీసం 50 గంటల శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ జరిగిందన్నారు. అమెరికా దేశం నుండి వర్చువల్ మీటింగ్ ద్వారా పాఠశాల వైస్ ఛైర్మన్ పల్లబోతుల మురళి పాల్గొని మాట్లాడారని తెలిపారు. ఉపాధ్యాయులకు ఆయన సూచనలు చేశారు. రీసోర్స్ పర్సన్ సాయికుమారిశంకర్, ఎన్.ఉమా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమానికి చంద్రబాబునాయుడే గ్యారంటీ

**నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల సంక్షేమానికి చంద్రబాబునాయుడే గ్యారంటీ అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం 5వ వార్డులోని శివసంజీవయ్య కాలనీలో ఆయన పర్యటించి స్థానికులతో మాట్లాడారు. అదే విధంగా తెలుగుదేశంపార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను వివరించారు. టిడిపి అధినేత



చంద్రబాబు మహానాడు వేదికగా ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో మేనిఫెస్టోను ప్రచారం చేశారని తెలిపారు. అధికారపార్టీ రాష్ట్రంలో దోపిడి చేస్తుందని విమర్శించారు. సామాన్యుల హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. సామాన్య ప్రజలు ఏమి కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. పన్నుల భారం పెరిగిందన్నారు. సహజవనరులను దోచుకుతింటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నరసరావుపేటను తీర్చి దిద్దేందుకు తనకు అవకాశం ఇవ్వాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి సేవాసమితి ట్రావెల్స్ బ్యాగ్స్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త :** వాసవి సేవాసమితి సిల్వర్ జూబ్లీ కమిటీ రూపొందించిన ట్రావెల్స్ బ్యాగ్స్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ 15 సేవా సంస్థలను 25 సంవత్సరాలుగా చీతిరాల గురుపెద్దన్న నడుపుతున్నారని తెలిపారు. దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంతోషమన్నారు.



సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించేవారికి సహకారం అందించే దాతలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు చీతిరాల గురుపెద్దన్న, గోవర్ధన్‌రావు, తడికమళ్ళ బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# గిరిజన వాసులకు 40 ఇళ్ల పట్టాల పంపిణీ

**కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త:** కారంపూడితండాలోని ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు చెందిన 40 మంది గిరిజన వాసులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఎన్నో యేళ్లుగా నివాసముంటున్నా పట్టాలు లేక ఇబ్బంది పడుతుండడంతో వారిని గుర్తించి పట్టాలు అందించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అక్బర్ జానీబాషా, మండల పార్టీ కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, యూత్ కన్వీనర్ చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, పాతూరి రామిరెడ్డి, కృష్ణానాయక్, తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, వీఆర్వో కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాలకు సహాయకులు కరువు!

**కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త:** గ్రామాల్లోని రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తూ ప్రతి గ్రామంలో కూడా రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతులకు సబ్సిడీలపై విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారానే ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన కేంద్రాలకు సహాయకులు కరువయ్యారు. మండలంలోని 12 గ్రామాల్లో ఆర్‌బీకే కేంద్రాలు ఉన్నాయి. మేజర్ గ్రామ పంచాయతీల్లో రెండు కేంద్రాలు ఉండగా, సహాయకులు మాత్రం అందుబాటులో లేకుండా ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ఏయే పంటలు వేసుకుంటే దిగుబడి వస్తుందో సలహాలు ఇచ్చే నాథుడే





కరువయ్యారు. వ్యవసాయ శాఖాధికారులు కూడా తనిఖీలు చేపట్టకపోవడంతో వ్యవసాయ సహాయకులు ఆర్‌బీకేలకు తాళాలు వేసుకొని వెళ్తున్నారు. ఇష్టమైతే రావడం, లేకుంటే లేదు అన్నట్టు ఉంది. కనీసం వారంలో మూడు రోజులు కూడా ఆర్‌బీకేలు తీసిన దాఖలాలు లేవని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుంటే వ్యవసాయ సహాయకులు మాత్రం భిన్నంగా ఉన్నారనే చెప్పవచ్చు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు రైతు భరోసా కేంద్రాలకు సహాయకులు అందుబాటులో ఉండేలా చూసి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

**వ్యవసాయ శాఖాధికారి యలమందారెడ్డి వివరణ:**

రైతు భరోసా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడతామని, సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖాధికారి బత్తుల యలమందారెడ్డి తెలిపారు. రైతులకు సబ్సిడీపై పిల్లి పెసర అందుబాటులో ఉందని, కావాల్సిన రైతులు తీసుకొని వెళ్లాలని కోరారు.

# ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో వైకాపాలో చేరిక

**కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన తెలుగు దేశం పార్టీ నేతలు అలుగునూరి శ్రీనివాసరావు, షేక్ సైదాలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. వారికి ఎమ్మెల్యే పీఆర్కే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో



వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అక్బర్ జానీబాషా, వైసీపీ నాయకులు రాంపాటి వెంకటేశ్వర్లు (బుల్లిబాబు), సయ్యద్ సాజన్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో బీసీలపై దాడులు

**తెదేపా జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్**

**కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాష్ట్రంలో రక్షణ కరువై దాడులు జరుగుతున్నాయని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాపట్ల జిల్లా రాజోలులో తమ సోదరిని వేధిస్తున్న వారిని అడ్డుకున్న పదో తరగతి చదివే అమర్నాథ్ గౌడ్ అనే యువకుడిని గంజాయి మత్తులో వైసీపీ కార్యకర్తలు కాళ్లు, చేతులు కట్టివేసి పెట్రోలు పోసి సజీవదహనం చేయడం నెల్లూరు జిల్లా సుళ్లూరుపేట నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్త, యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకుడి పైనా వైసీపీ గుండాల దాడి చేయడం జరిగిందన్నారు. మాచర్ల నియోజకవర్గంలో కూడా



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదుగురు బీసీ నాయకులను అతి కిరాతకంగా చంపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం అమలు చేసి వైసీపీ నేతలకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# అనధికారిక మద్యం స్వాధీనం

**కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని మాచర్ల రహదారిలో ఉన్న ఓ రెస్టారెంట్‌లో అనధికార మద్యాన్ని గుంటూరు స్పెషల్ పార్టీ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. అధికారులకు అందిన సమాచారం మేరకు స్పెషల్ టీం రెస్టారెంట్‌లోకి వెళ్లి రహస్యంగా ఉన్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, ఆర్మీ మద్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. మద్యాన్ని, ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసిందిజ

# ఆలయ పునర్నిర్మాణానికి సహకరిస్తా:

**మాచర్ల ఎమ్మెల్యే పీఆర్కే**

**మాచర్ల, జూన్ 18, ప్రభాతవార్త:**

పట్టణంలోని 26వ వార్డులో గల శ్రీలక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి ఆలయ పున:నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆలయ పున:నిర్మాణానికి రూ. 20 లక్షలు గ్రాంటు మంజూరు కాగా ఆ నగదును ఆదివారం ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. మరో రూ. 15 లక్షలు గ్రాంటు అందిస్తానని



చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కామనబోయిన కోటయ్య యాదవ్, యరబోతుల శ్రీనివాసరావు, శ్రీనివాసశర్మ, ముద్దిశెట్టి శ్రీనివాసరావు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత్ జోడోయాత్ర

**పెదకూరపాడు, జూన్ 18 ప్రభాతవార్త :** జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత్ జోడోయాత్రను ఆదివారం నిర్వహించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో లింగాపురం నుండి పెదకూరపాడు వరకు జోడోయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్వేషంతో రాజ్యాంగ వ్యవస్థల్ని చెర పట్టిన బిజెపి



విధానాలను నిరసిస్తూ రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించిన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ జోడోయాత్రను నిర్వహించామన్నారు. రైతులకు రుణ మాఫీ జరగాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాలన్నా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని గోపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పగడాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చార్లెస్ ప్రదీప్, నాయకులు ఉదయశంకర్, బొలుసుపాటి సత్యనారాయణ, అబ్దుల్ రహీం, బొల్లారం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి

**సత్తెనపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :** పెంచి విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 24వతేదీన అన్ని రాజకీయ పార్టీలతో ప్రజా సంఘాల వారితో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశం జయప్రదం చేయాలని కోరారు. ఈ



మేరకు ఆదివారం స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన సిపిఎం సత్తెనపల్లి పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి షేక్.మస్తాన్‌వలి అధ్యక్షత వహించారు. చలమయ్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో విద్యుత్ ఛార్జీలను పెంచబోమని తగ్గిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జగన్ పాలనలో బీసీలకు రక్షణ లేకుండాపోయింది

**: మద్దిరాల గంగాధర్**

**పెదకూరపాడు, జూన్ 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ పాలనలో బీసీలకు రక్షణ లేదని తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు హత్యలు, ఆరు నేరాలతో జగన్‌రెడ్డి రాక్షసపాలన చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాలో 10వ తరగతి విద్యార్థి అమర్నాథ్‌పై వైకాపా రౌడీ పెట్రోల్ పోసి కాల్చి చంపడం అత్యంత హేయమైన చర్య అని ఇదే జగన్ పాలన అని అన్నారు. తన సోదరిని వేధించవద్దని చెప్పిన అమర్నాథ్‌పై వైకాపా గూండా



పట్టపగలే పెట్రోల్ పోసి నిప్పంటించడం అత్యంత దుర్మార్గమన్నారు. అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు అమర్నాథ్‌పై జరిగిన దాడిని ప్రభుత్వం వక్రీకరిస్తూ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట బలహీన వర్గాలపై జగన్ అరాచక శక్తులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని డీజీపి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మద్దిరాల గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి చిన్నరాజు, గంగినేని లీలావతి, వెలలచెరువు సురేష్, కంచర్ల సుధాకర్, షేక్.అబ్బాస్, గల్లా శివ, అత్తిమల రాజశేఖర్, చిన్నం వంశీ, నాన్న షరీఫ్, రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పచ్చా పుట్టినరోజు వేడుకలు

**సత్తెనపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :** మండలంలోని కంకణాలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు పచ్చా సుధీర్ కుమారుడు పచ్చా ప్రజ్ఞాని పుట్టినరోజు వేడుకలు ఆదివారం నాగార్జుననగర్‌లోని సుధీర్ గృహంలో ఘనంగా జరిగాయి. సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా



లక్ష్మీనారాయణ, టిడిపి నేతలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని సుధీర్‌కుమారుడిని ఆశీర్వదించారు. ఈ వేడుకలలో పట్టణానికి చెందిన పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఛలో నరసరావుపేటకు తరలివెళ్ళిన బిజెపి నాయకులు

**పెదకూరపాడు, జూన్ 18 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆదివారం జరిగిన భారతీయ జనతాపార్టీ బహిరంగ సభకు అమరావతి మండలం నుండి భారీ సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. మండలంలోని మునుగోడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరావు బహిరంగ




సభకు పలు వాహనాలలో తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. భారతదేశం రానున్న రోజుల్లో ప్రపంచస్థాయిలో మరింతగా ఎదగాలంటే ఒక్క నరేంద్రమోడీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ యువమోర్చా అధ్యక్షులు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు నేలపాటి జై కుమార్, పల్నాడు జిల్లా సెక్రటరీ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మునుగోడు గ్రామ బూత్ కమిటీ అధ్యక్షురాలు బంక సువార్త, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**అచ్చంపేట, జూన్ 18 ప్రభాతవార్త :** వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. మండల పరిధిలోని లేమల్లె గ్రామంలో వడ్లమూడి హాస్పటల్, అమరావతి వారి సహకారంతో వైద్య సేవలను అందించారు. 250 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా ట్రస్ట్ సేవలను అందిస్తుందన్నారు. విద్య, వైద్యం అందించేందుకు ట్రస్ట్ నిర్వహించే కార్యక్రమాలకు సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానిక విశేష స్పందన

**దాచేపల్లి, జూన్ 18, ప్రభాతవార్త:** నారాయణపురంలోని జూనియర్ కళాశాలలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి,గుంటూరుజిల్లా అంధత్వ నివారణ సంస్థవారి సౌజన్యంతోది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నాగెండ్ల సుమతిరత్నం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పుల నంబ్బవమ్మ సాంబయ్య మందపాటి రమేష్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 1650 మంది



కంటికి సంబంధించిన వారు హజరైనారు. వారిలో 720 మందికి కంటి శుక్లం ఆపరేషన్లు చేయాలని నిర్ధారించడమైనది. ఆపరేషన్లు అవసరమన వారందరికి వారంరోజులలో అందరికి కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని శంకర్ కంటి వైద్య ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ కార్యాక్రమాన్ని నిర్వహించిన ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నాగెండ్ల సుమతీరత్నంను స్దానిక వైసిపి నాయకులు దుశ్శాలువాతో అభినందించారు.

## ఐటిడిపి సభ్యుల ఆత్మీయ సమావేశం

**నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో ఐటిడిపి సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అక్రమాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలను వేగవంతం చేయాలని



పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయాలన్నారు. అబద్ధపు ప్రచారాలతో తెలుగుదేశంపై అధికారపార్టీకి చెందిన వారు సోషల్ మీడియాలో చేసే కార్యక్రమాలకు ధీటుగా సమాధానం చెప్పాలని సూచించారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కోరారు. ఐటిడిపి నాయకులు ధైర్యంగా పోరాటం చేయాలన్నారు. ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని ఆయన తెలిపారు. అనంతరం ఐటిడిపి టీ షర్ట్‌లను డాక్టర్ అరవింద్‌బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నల్లపాటి రామచంద్రప్రసాద్, కొట్టా కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడాలని నాగేంద్ర స్వామికి జాలాభిషేకం,ధాన్యాభిషేకం

**దాచేపల్లి, జూన్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సకాలంలో వానలు పడలేదంటూ జూన్ మాసం రెండవ వారం అయినప్పటికి వర్షాలు పడకపోవడంతో స్థానిక రైతులు స్థానిక శివాలయంలోని నాగేంద్రస్వామి వారికి ఆదివారం తెల్లవారుజామున జలాభిషక్రం,ధాన్యాభిషేకం నిర్వహించడం జరిగింది. వర్షాలు లేక రైతులు ఎదురుచూస్తున్నారని,వర్షాలు సంమృద్ధిగా సకాలంలో పడాలని పాడి పంటలు అభివృద్ధి చెందవాలని నాగేంద్రస్వామివారిని వేడుకొన్నారు.



## రోడ్డు ప్రమాదాల్లో యువకునికి, వివాహితకు గాయాలు

**మాచర్ల క్రైం, జూన్ 18 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణ, పట్టణ శివారులో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో యువకునికి, వివాహితకు గాయాలైన సంఘటన ఆదివారం జరిగింది. మాచర్ల పట్టణం





నుంచి జమ్మలమడకు వైపు ద్విచక్ర వాహనంపై నాగరాజు అనే యువకుడు వెళ్తుండగా బొంబాయి కంపెనీ వద్దకు రాగానే అటు నుంచి మాచర్ల వైపు వస్తున్న ఆటో ఢీకొంది. ఈ సంఘటనలో నాగరాజు కాలు విరిగిపోయింది. క్షతగాత్రుడ్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు గుంటూరు రిఫర్ చేశారు. అలాగే పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ వద్ద భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో భార్య అంజమ్మ తలకు బలమైన గాయం కావడంతో ఆమెకు ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరగైన చికిత్స కోసం నరసరావుపేట తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మవారికి ఆషాడ ప్రత్యేక పూజలు

**దుర్గి, జూన్ 18, ప్రభాతవార్త :**
అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారికి ఆషాడ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శ్రీగిరిరాజ నరసింహబాబు తెలిపారు. ఆషాడమాసం ప్రత్యేకపూజలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయని ఈ మాసమంతా జరిగే ప్రత్యేక పూజలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ప్రతి ఆదివారం ఉదయంనుంచే అమ్మవారి కుంకుమార్చన, సాయంత్రం పల్లకి సేవ, దీపార్చన, నక్షత్ర హారతి, వాహనపూజలు జరుగుతాయన్నారు. భక్తులు ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఈవో తెలిపారు.



## గురు పౌర్ణమి సందర్భంగా విశేష పూజాదికాలు

**విజయవాడ (గవర్నర్‌పేట), జూన్ 18,ప్రభాతవార్త**
గురు పౌర్ణమి సందర్భంగా వచ్చే నెల 3న లెనిన్ సెంటర్ లోని శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగ మానసాదేవి మందిరంలో ఉదయం 5 గంటలకు కాగడ హారతి,5.31కి పంచామృతాలతో అభిషేకం,12.15కు మధ్నాహ్న హారతి,సాయంత్రం 6.15కు ధూప్ హారతి,రాత్రి 8 గంటలకు బాబా పల్లకి ఊరేగింపు,9 గంటలకు తేజ్ హారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి తెలిపారు. ఆదివారం ఆయన అధ్వర్యంలో సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు గురుపౌర్ణమికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, తోట రామారావు,వెంకటలక్ష్మి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతోందన్నారు. నాగసాయిబాబాను,నాగ మానసాదేవి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని,జులై 3న బాబా పల్లకి ఊరేగింపులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వెన్నా రత్నారావు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ రైలు ప్రమాద బాధితుల క్లయిమ్‌లు సరళం

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :**
ఒడిసా రైలు ప్రమాదంలో పెను విషాదానికి ప్రబావితమైన కుటుంబాలను ఆర్థిక ఉపవమనం అందించడానికి సంఘీబావం తెలుపుతూ ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ క్లయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను సడలించి కంపెనీ క్లయిమ్ పరిష్కారాన్ని వేగవంతం చేసింది. ప్రధాన్‌మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద కవర్ చేయబడిన వారితో సహా అందరికీ మరణం, ఆరోగ్య క్లయిమ్‌ల ప్రాసెసింగ్ కేవలం కేవలం మూడు ప్రాథమిక పత్రాల ఆధారంగా చేయబడుతుంది. కంపెనీ ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్ (1-860-266-7766) ను ఏర్పాటు చేసినట్లు సంస్థ కస్టమర్ సర్వీస్ అండ్ ఆపరేషన్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమిష్ బ్యాంకర్ తెలిపారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు ట్రోఫీ అందజేత

**గుంటూరు విద్య, జూన్ 18, ప్రభాతవార్త :**
శ్రీషిర్డిసాయి సేవా ట్రస్ట్ స్థాపించి 20సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్పొరేట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఆదివారం




జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు పోలీస్ ఎస్పీ టీం ఐటిసి రైసింగ్ టీమ్ పై ఘన విజయం సాధించింది. ఎస్పీ లెవన్ టీం 12ఓవర్‌లలో 92పరుగులు చేయగా రైసింగ్‌స్టార్స్ టీం 10.2ఓవర్లలో 50పరుగులుచేసి ఆల్‌అవుట్ అయింది. దీంతో ఎస్పీ లెవన్ టీమ్ 42పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా చుక్కపల్లి రాకేష్,నారాయణమూర్తి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఆగస్టు 13వ తేదిన 5కే వాక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు..రానున్న రోజుల్లో బ్లడ్ డోనర్స్ యాప్ ఏర్పాటుచేసి ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించేందుకు ప్రత్యేక యూనిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు వై.అనురాధ,టి.రాజ్య లక్ష్మి,కో-ఆర్డినేటర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## 'మానసికారోగ్యంతోనే మంచి సమాజం సాకారం'

**గుంటూరు కల్చరల్, జూన్ 18, ప్రభాతవార్త :** వ్యక్తులు సంపూర్ణ మానసిక ఆరోగ్యంతో ఉన్నప్పుడే పరిణితి కలిగిన సమాజం సాకారమవుతుందని అందుకోసం స్వచ్ఛంధ సేవా సంస్థలు,ప్రభుత్వాలు ప్రజలతో కలసి ఉమ్మడి కార్యాచరణతో పనిచేయాలని అవగాహన సంస్థ ఆరోగ్య సభలో ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కె సురేష్ కుమార్ అన్నారు. అవగాహన సంస్థ కార్యాలయంలో మానసిక సమస్యలు ,కుంగుబాటు, మతి మరుపు అంశాలపై ఆరోగ్యసభ



జరిగింది. సీనియర్ మానసిక వైద్యుడు డాక్టర్ సురేష్‌కుమార్ ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా 45కోట్ల మంది, భారత దేశ జనాభాలో 7.5శాతం మంది వెంటనే చికిత్స అవసరమైన మానసిక ఆరోగ్యసమస్యలతో సతమతమవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారికంగా ప్రకటించడం అందరూ ఆందోళన చెందాల్సిన విషయమన్నారు. వివేకవంతంగా ఆలోచిస్తూ విచక్షణతో తగు ఆహారం తీసుకోవడం,వ్యాయామం చేయడం,సరిపోయేంత నిద్రపోవడం మత్తుపానీయాలు,పొగాకు వాడకానికి దూరంగా ఉండడం,వైద్య చికిత్స నియమాలను జాగ్రత్తగా పాటించడం ద్వారా మానసిక సమస్యలను అధిగమించవచ్చన్నారు. సభలో హాజరైన వారి సందేహాలను నివృత్తిచేశారు. అనంతరం డాక్టర్ సురేష్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. సభలో సంస్థ సీనియర్ సభ్యులు సాయిరామ్,రాజన్న,ఏవి రామారావు తదితరులు ప్రసంగించారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'భారత్ జోడో' యాత్ర

**గుంటూరు విద్య, జూన్ 18, ప్రభాతవార్త :**
రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా ఇండియన్ నేషనల్ యూత్ కాంగ్రెస్ పిలుపుమేరకు గుంటూరు జిలా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా జవహర్‌బాబు ఆధ్వర్యంలో భారత్ జోడోయాత్ర నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహం వద్దనుండి ప్రారంభమై నగరంపాలెం ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వరకు కొనసాగింది. రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించిన భారత్ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ దేశప్రజలకు వారు ఇచ్చిన




సందేశాన్ని మరొక్కసారి వారి పుట్టినరోజు సందర్భంగా ప్రజలందరికీ తెలియజేయాలనే సంకల్పంతో ఈ యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులైన పగడాల ప్రసాద్,ప్రదీప్ బన్ని,పశ్చిమ అధ్యక్షులు మోహమ్మద్,జిల్లా కమిటీ సభ్యులు జయరామ్,తోట హేమంత్,మహేష్,లీగల్ సెల్ సుధీర్,బీసీ సెల్ కిషోర్,రాము,అభిలాష్,మణిచౌదరి,నరేంద్ర,విజయ్,వెంకటేష్ పాల్గొన్నారు.

## అమర్‌నాధ్ సజీవదహనం ఆటవిక చర్య..

### - సిపిఐ ఎం.ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి హరినాధ్ ఖండన

**ఎ కొండూరు, జూన్ 18, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఫ్యాక్షన్ పాలనలో అధికార పార్టీకి చెందిన విశాఖపట్నం ఎంపి ఎంవివి సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ సంఘటన మరువక ముందే అమర్‌నాద్ అనే విద్యార్ధి సజీవ దహనం సంఘటన ఆటవిక చర్య అని తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినవహి హరినాధ్ ఆదివారం మీడియా సమావేశంలో తీవ్రంగా విమర్శించారు. అబంశుభం తెలియని ఆ విద్యార్థి తన అక్క వేదింపులను ప్రశ్నించినందుకు ఆ మానవ మృగాల ఆటవిక చర్యవల్ల ప్రాణాలు కోల్పోవలసిన దుస్థితి రావడం ప్రభుత్వ ఫ్యాక్షన్ పాలనకు నిదర్శనమని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమించలేదనే అక్కసుతో ఆమెను వేదిస్తూ 10వ తరగతి చదువుతున్న ఆమె తమ్ముడిని పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన దారుణ సంఘటన పాషాణ హృదయాలకైనా కంటతడి పెట్టించక మానదని హరినాధ్ అన్నారు. నలుగురు కిరాతకులు అమర్‌నాధ్ నిండు జీవితాన్ని బలిగొన్న సంఘటన రాష్ట్రంలో నానాటికి దిగజారుతున్న శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతుందని హరినాధ్ ఆందోళన వ్యక్తం చేశారు. జగనన్న పాలనలో మహిళల రక్షణ కొరకు దిశ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప దిశ చట్టంలో నేరస్తులు యదేశ్చగా పేట్రేగిపోయే వరకు కబోదుల్లా వ్యవహరిస్తున్నారని హరినాధ్ విమర్శించారు. అధికార పార్టీ అండదండలతో పాము వెంకటేశ్వరరెడ్డి, గోపిరెడ్డి, మద్దెల వీరబాబు తుమ్మా సాంబిరెడ్డి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తుందని, బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందచేసి చేతులు దులుపుకోవడం కాకుండా విందులకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు కింద విచారించి వెంటనే శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని హరినాధ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమర్‌నాధ్‌కు సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. హరినాధ్ దోషులకు శిక్ష పడేవరకు అమర్‌నాధ్ కుటుంబానికి అండగా నిలుస్తామని డి.హరినాద్ ఈ సమావేశంలో పేర్కొన్నారు.

## 'ప్రత్తిపాటి' ఫౌండేషన్ రూ.10వేల ఆర్థికసాయం

**చిలకలూరిపేట, జూన్ 18, ప్రభాతవార్త:**
మండలంలోని గోపాలం వారి పాలెం గ్రామంకు చెందిన యంపరాల అంకమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానిక టిడిపి నాయకులు ఈ విషయాన్ని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకురావడంతో, ఆదివారం మాజీమంత్రి ప్రత్తిపాటి యంపరాల అంకమ్మను పరామర్శించి ధైర్యం చెప్పారు.



అనంతరం ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ10వేలు ఆర్థిక సహాయాన్ని పట్టణంలో చికిత్స పొందుతున్న యంపరాల అంకమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలాల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, పార్టీ సీనియర్ నాయకులు చిన్నం రవి, గ్రామ అధ్యక్షులు గోపాలం సాగర్, మందపాటి చిన్నబ్బాయి, గోపాలం శ్రీధర్‌రావు, గోరంట్ల అనమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓయాసిస్ ఆధ్వర్యంలో కెజె ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


**చిలకలూరిపేట, జూన్18, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఓయాసిస్ ఆధ్వర్యంలో కెజె ఆసుపత్రి ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో ఓయాసిస్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ పాల్గొన్నారు. అదేవిదంగా ముఖ్య అతిధిగా డాక్టర్ కొల్లా రామారావులు పాల్గొని 70మందికి ఉచితంగా థైరాయిడ్ పరీక్షలు చేసి మందులను



అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ థైరాయిడ్ అనేది మానవ శరీరంలో ఒక గ్రంధి అని అది సరిగా పనిచేయకపోతే అనేక రకాల వ్యాధులు వస్తాయన్నారు. ముఖ్యంగా స్త్రీలకు ఈ థైరాయిడ్ సమస్య ఉంటుందని, వారికి ఋతుక్రమం సరిగా ఉండదని, సంతానోత్పత్తి సమస్యలు ఉంటాయని వివరించారు. వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహర నియమాలు తెలియచేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ కొల్లా రామారావు మాట్లాడుతూ ఓయాసిస్ ఆధ్వర్యంలో కెజె ఆసుపత్రి లో ఉచిత వైద్య శిబిరం అభినందనీయమని అన్నారు. థైరాయిడ్ విషయంలో మహిళలు తగుజాగ్రత్తలు తీసుకొని మందులు వాడుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారి, తూబాటి నాగమల్లేశ్వరి, కందిమళ్ల నారాయణ మూర్తి, కె పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాల్లో అన్నదానం

**చిలకలూరిపేట, జూన్18, ప్రభాతవార్త:**
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పుట్టనరోజు సందర్భంగా వైసిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రెండు వృద్ధాశ్రమాలలో వారం రోజులపాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు



తలహాఖాన్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని సాయిప్రశాంతి వృదా శ్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి అందరికి తలహాఖాన్ తినిపించారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్ బిట్రా రాజేంద్ర, కొచ్చెర్ల విజయలక్ష్మి, ఈసూఫ్, ఆలీ, షేక్ కరిముల్లా, విల్సన్, ఖజాభాను, కో ఆప్షన్ సభ్యులు బక్షు మేస్త్రీ, నాయకులు, ఆర్‌కె బాజీ, సాపా సైదావలి, యాదాల సుజాత, ఉసా రమేష్, జిలాని, యూసుఫ్, ఖాజావలి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం జగనన్న కాలనీని పరిశీలించిన 'జనసేన' నేతలు

**నాదెండ్ల, జూన్18, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో గల జగనన్న కాలనీని ఆదివారం జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. కాలనీకి వెళ్లే మార్గం సరిగా లేదన్నారు. కాలనీకి స్మశానం ప్రక్కనే ఉన్న



చౌడుభూములు కేటాయించారని, భూముల రేట్లు విచారిస్తే కనీసం ఎకరం రూ7లక్షలు కూడా లేవని, కానీ ఎకరం రూ44లక్షల ధర ప్రభుత్వం చెల్లించి మంజూరు చేసిందంటే ఏంత అవినీతి జరిగిందో తెలుస్తుందన్నారు. ఇల్లు కట్టుకునేందుకు 20 అడుగులు లోతు తీసినా చౌడు తగలడం వలన ఎవరూ ఇల్లు కట్టుకోవడానికి ఇష్టపడటం లేదన్నారు. మట్టికి మాత్రం బిల్లులు డ్రా చేసుకున్నారని ఆరోపించారు. దీనిపై అధికారులు న్యాయవిచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## కొండవీడు కోటలో ఏక్తా భారత్ శ్రేష్ఠ..

### ..వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన పాఠశాలల విద్యార్థులు

**యడ్లపాడు, జూన్ 18, ప్రభాతవార్త :** కొండవీడు కోటలో పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన విద్యార్థులతో నేషనల్ క్యాండెట్ కార్ప్స్, ఎన్‌సీసీ క్యాంపు అదివారం నిర్వహించారు. క్యాంపులో పంజాబు, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, చండీగర్, ఢిల్లీ రాష్ట్రాల నుంచే కాకుండా అంధ్రప్రదేశ్ నుంచి విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు జిల్లాల నుండి సుమారు 600వందల మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కర్నల్ చంద్రశేఖర్ గ్రూప్ కమాండర్ ఎన్‌సీసీ శ్యామలా నగర్ గుంటూరు, కర్నల్ సిద్ధు కమాండింగ్ అధికారి 25వ బెటాలియన్ అంధ్రప్రదేశ్ మరియు 15మంది నాన్ కమీషన్డ్ అధికారుల నేతృత్వంలో విద్యార్థులకు





ట్రెక్కింగ్, పరుగు పందాలు, వకృత్వ పోటీలు పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులతో ఒకరినొకరు వారి సాంస్కృతిక సాహిత్య చారిత్రక అంశాలను ఇచ్చుపుచ్చుకోవటం తెలుసుకోవడం మున్నగు కార్యక్రమాల్ని నిర్వహించారు. కర్నల్ చంద్రశేఖర్ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ అటవీ సంరక్షణ జీవవైవిద్యము ఫ్లాస్టిక్ అటవీ ప్రాంతాలను వాటి యొక్క ప్రాముఖ్యతను అడవుల్లో గాని, ఇతర ప్రాంతాలలో గాని వన్యప్రాణులకు ఎవరైనా హాని తలపెడితే వెంటనే అటవీశాఖ అధికారులకు తెలియజేయగలరన్నారు. కొండవీడు నగరవనంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, ఇటీవల కొన్ని పూర్తయ్యాయని తెలిపారు. ముఖ్యంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, రైఫిల్ షూటింగ్, ట్రెక్కింగ్, అల్పాహారశాలను ఏర్పాటు చేయటం మరుగుదొడ్లు, బాత్రూములు, మంచినీటి వసతిని కల్పించడం జరిగిందన్నారు. కొండవీడు కోట అభివృద్ధి కన్వీనర్ కల్లి శివారెడ్డి మాట్లాడుతూ వృక్షోరక్షతి రక్షత: అన్న విషయాన్ని మనము అందరము ముఖ్యముగా మీరు విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని, క్రీస్తు శకం 1325లో ప్రోలయ వేమారెడ్డి కొండవీడు కోట నిర్మించాడని, అతని తరువాత రెడ్డి రాజులు 1424వరకు పరిపాలించారని, ఇక్కడ అనేకమంది కవులు ముఖ్యంగా ఎర్రప్రగడ, కవి సార్వభౌమ శ్రీనాధుడు లాంటి మహాకవులు అనేక గ్రంధాలను రాశారని తెలుగు సాహిత్యానికి కొండవీటి రెడ్డి రాజులు ఎనలేని సేవ చేశారని తెలిపారు. గత 20సంవత్సరాల నుండి కోట అభివృద్ధికి గాను పలు కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వందృష్టికి తీసుకెళ్లడం వలన ఇవాళ దాని ఫలితమే మనం అనుభవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజర్ రమణమ్మ, బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సిరులు కురిపించే 'చామంతి'

**యడ్లపాడు, జూన్ 18, ప్రభాతవార్త :**
గులాబి తరువాత ప్రపంచంలో చామంతి ప్రముఖస్థానంలో ఉంది. భారతదేశంలో మల్లె, గులాబీల తరువాత మూడవ స్థానంలో ఉంది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రాలలో చామంతులను వాణిజ్యపరంగా సాగుచేస్తున్నారు. అంధ్రప్రదేశ్‌లో కూడా కొన్ని ప్రాంతాల్లో చామంతి సరళిలో సాగులో ఉంది.

**..పంటకు అనువైన కాలం శీతాకాలం**
**..సాగుకు అనువైన మాసం జూన్-జులై**



**..ఉపయోగాలు :** పొడవుగా నిటారుగా పెరిగే చామంతి రకాలను హెర్బేయసిస్ బార్డర్‌ల బ్యాక్‌గ్రౌండ్‌గా పెంచవచ్చు. పొట్టిగా గుబురుగా పెరిగే రకాలు కుండీలలో పెంచడానికి అనుకూలం. అందమైన చిన్న పూలు పూసే రకాలు విడిపూలుగా పూజాదికాలకు, హారాల తయారీకి, శిరోజాలంకరణకు ఉపయోగిస్తారు. పెద్ద పూలు పూసే రకాలను ప్రదర్శన నిమిత్తం సాగుచేసుకోవచ్చును.

**..నేలలు..వాతావరణం :** చామంతి మొక్కలు నీటి నిలువను తట్టుకోలేవు. త్వరగా నీరు ఇంకిపోయే స్వాభావం, ఉదజని సూచిక 6.0-7.0 మధ్యగల ఎర్రగరపనేలలు చామంతులకు శ్రేష్టమైనవి. చామంతులు తక్కువ పగటి కాలానికి స్పందించి పూలు పూస్తాయి. భూమిలోపల, భూమి బయట గల భాగాలు వాతావరణ మార్పులను తగనట్లుగా స్పందిస్తాయి. అయా ప్రాంతాల్ని బట్టి చామంతులను నాటే సమయాన్ని శాఖీయ పెరుగుదల ఎక్కువ పగటి సమయం గల వాతావరణంలోనూ, తక్కువ పగటి కాలం పూత దశకు వుండేలా సవరించుకోవాలి. చామంతులను సముద్రతీర ప్రాంతాలనుండి, 1200మీటర్లు ఎత్తుగల ప్రాంతాల వరకు విజయవంతంగా సాగు చేయవచ్చును.

**..పూల రకాలు :** పూలలోని రేకుల రకం, వాటి అమరికను బట్టి 5రకాలుగా చామంతులను వర్గీకరించవచ్చును. ఒంటి రేకులు, అనిమోన్‌లు, పాంపన్లు, డెకరేటివ్, పెద్దపుష్పాలు వంటివి.

**..సీజను :** చామంతి శీతాకలపు పంట. జూన్ - జులై మాసలు నాటుటకు అనుకూలం. ఫిబ్రవరి - మార్చి నెలల్లో పంట మొదలు పెట్టవచ్చును.

**..పిలకలు :** పూతాకం అయిపోయిన తరువాత కాండాన్ని భూమికి దగ్గరగా కత్తిరించి వేస్తే ప్రక్క పిలకలు వస్తాయి. ఈ పిలకలను తల్లి మొక్క నుండి వేరు చేసి, ఇసుక మళ్ళలో నాటాలి. బాగా ఎదిగిన పిలకల్ని పొలంలో నేరుగా నాటుకోవచ్చును. ఇవి త్వరగా నాటుకుంటాయి.

**..కొమ్మంట్లు :** ఈ కటింగ్‌లను అరోగ్యంగా ఉన్న మొక్కల చివరి భాగాల నుండి 5-7 సెంటీమీటర్ల పొడవుండేలా సేకరించాలి. కటింగ్‌ల అడుగున గల అకులను తీసివేసి, మిగిలిన అకులను సగానికి కత్తిరించాలి. ఇలా తయారు చేసిన కటింగ్‌ల దిగువ భాగాన్ని ద్రామణంలో ముంచి తదుపరి నాటుకోవాలి.

**..అంతరకృషి. నీరు కట్టుట :** నాటిన మొదటి నెలలో వారానికి రెండుసార్లు మళ్ళలో నీరు కట్టాలి. అత తరువాత వారినికొకసారి నీరు కడితే సరిపోతుంది. అవసరాన్ని బట్టి కూలీల చేత కలుపు తీయించి, మొక్కల మధ్య అంతరకృషి చేయాలి. దీనివల్ల కలుపు నివారణే కాకుండా మొక్కల మొదళ్ల వద్ద భూమి వదులై, బాగా గాలి ప్రసరణ జరుగుతుంది. దీనికారణంగా మొక్కలు ఏపుగా పెరుగుతాయి.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139, పేజీలు : 12 వెల : 6.50

తమిళ నటుడు విజయ్ కొత్త రాజకీయ పార్టీ!

ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ మృతి

# జెఇఇలో తెలుగు సత్తా



వావిలాల చిద్విలాస్ రెడ్డి ( మొదటిర్యాంక్), రమేష్ సూర్యతేజ (2వ ర్యాంక్), బిక్కిన అభవినవ్ చౌదరి (7వ ర్యాంక్)

## అడ్వాన్స్‌డ్ (2023)లో ఆలిండియా టాపర్‌గా తెలంగాణ విద్యార్థి వావిలాల చిద్విలాస్ రెడ్డి

### బాలికల్లో నాగభవ్యశ్రీ టాపర్

### టాప్-10లో ఆరుగురు తెలుగు విద్యార్థులు

### జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ప్రకటించిన ఐఐటి గువాహతి

### నేటి నుంచి జోసా రిజిస్ట్రేషన్లు ప్రారంభం

### 23 ఐఐటీల్లో 16,598 సీట్లకు కౌన్సెలింగ్

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జెఇఇ) అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు ఈసారి కూడా తమ సత్తా చాటారు. తెలంగాణకు చెందిన విద్యార్థి ఆలిండియా మొదటి ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి 360 మార్కులకు గానూ 341 మార్కులతో జెఇఇ అడ్వాన్స్‌డ్-2023 టాపర్‌గా నిలిచాడు. టాప్-10లో ఆరుగురు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ర్యాంక్‌లను సాధించారు. ఆలిండియా 1, 2, 5, 7, 9, 10 ర్యాంకులను సాధించారు. ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్‌కు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి సొంతం చేసుకోగా.. 2వ ర్యాంక్‌ను రమేష్ సూర్య తేజ, 5వ ర్యాంక్‌ను అడ్డగడ వెంకట శివరామ్, 7వ ర్యాంక్‌ను బిక్కిన అభినవ్ చౌదరి, 9వ ర్యాంక్‌ను నాగిరెడ్డి బాలాజీ రెడ్డి, 10వ ర్యాంక్‌ను యక్కంటి ఫణి వెంకట మనీందర్‌రెడ్డి ఉన్నారు. బాలికల కేటగిరీలో ఐఐటీ హైదరాబాద్ జోన్‌కి చెందిన నాయకంటి నాగ భవ్యశ్రీ టాపర్‌గా నిలిచింది. 360 మార్కులకు గానూ 298 మార్కులతో బాలికల్లో టాపర్‌గా నిలవగా.. ఆలిండియాలో 56వ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది.

జెఇఇ అడ్వాన్స్‌డ్ -2023 ఫలితాలను ఐఐటీ గువహాటి ఆదివారం ప్రకటించింది. జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో నేటి(సోమవారం) నుంచి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనుంది. దేశంలోని 23 ఐఐటీల్లో, 32 ఎన్ఐటీలు, 26 ట్రిపుల్ ఐటీలు, మరో 38 కేంద్రప్రభుత్వ నిధులతో నడిచే విద్యా సంస్థల్లో సీట్లను జోసా కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న జోసా కౌన్సెలింగ్ 38 రోజుల పాటు కొనసాగనుంది. సుమారు 40వేల వరకు సీట్లను భర్తీ చేయనున్నారు. దేశ వ్యాప్తంగా జూన్ 4న జెఇఇ-2023 అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు 1,89,744 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో పరీక్షకు 1,80,372 మంది రెండు పేపర్లకు హాజరయ్యారు. వారిలో 43,773 మంది అర్హత సాధించినట్టు ఐఐటీ గువహటి ప్రకటించింది. ఫలితాల్లో ఐఐటీ హైదరాబాద్ జోన్‌కి చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి 360 మార్కులకుగానూ 341 మార్కులతో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించాడు. బాలికల విభాగంలో హైదరాబాద్ జోన్‌కి చెందిన నాగభవ్యశ్రీ 360 మార్కులకు గానూ 298 మార్కులను సాధించి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. పరీక్షకు బాలురు 1,46,111 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,39,727 మంది పరీక్షకు హాజరయ్యారు.. వారిలో 36,264 మంది అర్హత సాధించారు. ఇక బాలికల విషయంలో 43,633 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 40,645 మంది పరీక్షకు హాజరయ్యారు.. అందులో కేవలం 7509 మంది మాత్రమే అర్హత సాధించారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ నుంచి 10,432 మంది, ఐఐటీ ఢిల్లీ జోన్ నుంచి 9290 మంది, ఐఐటీ బాంబే జోన్ నుంచి 7957 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్-2023కి అర్హత సాధించారు.

**దేశంలో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు..**

23 ఐఐటీల్లో 16,598 సీట్లు, 31 ఎన్ఐటీల్లో 23,994 సీట్లు.. 26 ఐఐఐటీల్లో 7126 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 6,759 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో మహిళలకు సూపర్ న్యూమరరీ కోటా కూడా అమలు కానుంది. ఐఐటీల్లో 1,567 సీట్లు.. ఎన్ఐటీల్లో ≫11

# ఎండ మంటల్లో జనం విలవిల



### ఎపి, తెలంగాణ సహా 10 రాష్ట్రాల్లో తీవ్రమైన వడగాడ్పులు

### దేశవ్యాప్తంగా గత మూడురోజుల్లో 98 మంది మృతి

### ఎపిలో 45 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు

### వేడిగాలులు మరో మూడురోజులు అధికం, తెలంగాణలో ఆరెంజ్ అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్18:** దేశంలో మాడుపగిలేలా ఎండలు దంచికొడుతున్నాయి. జూన్ మాసం సగం గడిచిపోయినా ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. ఎండలకు తోడు వేడిగాలులు వీస్తున్నాయి. ఇలా దేశ వ్యాప్తంగా పలు జిల్లాల్లో కొన్ని రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే పది రోజుల్లో పది రాష్ట్రాల్లో వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాదిన వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో అధిక ఉష్ణోగ్రతలకు అక్కడి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత మూడు రోజుల్లోనే వడదెబ్బ కారణంగా అక్కడ 54 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్క బలియా జిల్లాలోనే గడిచిన 24 గంటల వ్యవధిలో 34 మంది చనిపోవడం కలవరపెడుతోంది. మరోవైపు బిహార్‌లోనూ 44 మంది వడదెబ్బ కారణంగా చనిపోయినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. యూపీలోని అనేక ప్రాంతాల్లోకొన్నిరోజులుగా 40 డిగ్రీలకుపైగానే ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ముఖ్యంగా ≫11

# 'ఆడుదాం ఆంధ్ర' అక్టోబరు 2 నుంచి

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్త ప్రతినిధి:** 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో ప్రభుత్వం క్రీడా సంబరాలు నిర్వహిస్తోంది.వీటిని అక్టోబరు 2 నుంచి నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు,ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆడుదాం-ఆంధ్రా 2023-28 క్రీడా విధానంపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించినట్లు తెలిపారు, గ్రామ,వార్డు సచివాలయాల స్థాయి నుంచి మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా రాష్ట్ర స్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అన్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కోకో,కబడ్డీ వంటి క్రీడలతో పాటు ఇతర సంప్రదాయ క్రీడల పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేలా, క్రీడారంగంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేలా క్రీడా విధానం ఉండాలని జవహర్‌రెడ్డి అన్నారు. సమావేశంలో క్రీడలశాఖ, శాప్ అధికారులతో పాటు ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు, కెఎస్‌భారత్‌కుడా పాల్గొన్నారు.

# నగరాలకు దీటుగా పల్లెలు

### ● గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగం ● మెరుగైన సేవలకోసం మరిన్ని సంస్కరణలు

### ● కలెక్టర్, పై అధికారుల పర్యవేక్షణలో గ్రామ సచివాలయాలు ● వలంటీర్లకు ప్రత్యేక శిక్షణ: సిఎం జగన్



**విజయవాడ,జనవరి18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి పల్లెను పట్టణాలకు,నగరాలకు దీటుగా సమస్త ఆధునిక సదుపాయాలు కల్పించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ప్రతి పల్లెలోను విధిగా అంతర్జాలం వ్యవస్థ, డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకు నిర్దిష్ట వ్యవధిని ఏర్పాటు చేసుకుంది.పల్లెల ప్రగతి కోసం అమలు చేస్తున్న కార్యాచరణను సిఎం జగన్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సమాచార శాఖ అందిస్తున్న సమాచారాని అనుసరించి అధికారులతో సిఎం టచ్‌లో ఉంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో మెరుగైన సేవలను అందించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగంతో పాటు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డుసచివాలయాల పనితీరు బాగుండేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసామన్నారు. సచివాలయాల్లో సేవలకు సంబంధించి ప్రజా ఫిర్యాదులను నేరుగా 1902 నంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. గ్రామీణ వ్యవస్థలో మౌలిక దిశలో మార్పులు అమలుకు సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో అధికారులతో సిఎం జగన్మోహనరెడ్డి అనుసంధానమవుతూ రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధినిసాధించేందుకు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు. ఈ లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి, అనుబంధవిభాగాలు సహా ప్రపంచ స్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకునివచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో చేస్తున్న ఇ-క్రాపింగ్ వంటి డేటాను కుడా పరిగణలోకి తీసుకోవాల న్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, ఇలా గ్రామాల్లోని ప్రభుత్వ వ్యవస్థల వద్ద ఇంటర్నెట్ పనితీరుపై అధికారులు కచ్చితంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పనితీరు సమర్థవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్, యునెస్కో వంటి సంస్థలతోకుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సి వుందన్నారు.ఈ క్రమంలో మనం ఎంతవరకు లక్ష్యాలను చేరుకుం టున్నామనే అంశంలో అత్యంత అవగాహన అవసరమన్నారు. లోపాలేమిటో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. వాటిని సరిదిద్దుకో వాలన్నారు. నిరంతరం మనం ప్రతి ≫11



# దేశచరిత్రలో 'ఎమర్జెన్సీ' చీకటి యుగం

### మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ,జూన్ 18:** దేశచరిత్రలో అత్యవసర పరిస్థితికాలం చీకటి యుగమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి మద్దతిచ్చే వారిపై అకృత్యాలుజరిగాయని ఆయన గుర్తుచే సారు. ప్రతినెలా మూడో ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ ఈసారి రెండో ఆదివారం నిర్వహిం చారు. అమెరికా, ఈజిప్టు దేశాల పర్యటన కార ణంగా ఈసారి ఒక వారం ముందుగానే మోడీ మన్‌కీబాత్‌లో పాల్గొన్నారు. భారతదేశం ప్రజాస్వా మ్యానికి తల్లిలాంటిదని, ఇక్కడ రాజ్యాం గమే అత్యున్నతమైనదని, ప్రజాస్వామ్య ≫11

# 23 నుంచి 'అనంత'లో చంద్రబాబు బస్సుయాత్ర

**అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23వ తేది నుంచి అనంతపురం జిల్లాలో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. టిడిపి కార్యకర్తల్లో జోష్ నింపనున్నారు. గత నెలలో టిడిపి యువనేత నారా లోకేష్ జిల్లాలో పాదయాత్ర నిర్వహించి టిడిపి కార్యకర్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఆయన నియోజకవర్గాల్లో అధికార వైఎస్సార్సీ ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించారు. ఒకవైపు అధికార వైసీపీ అవినీతిక్రమాలను విమర్శిస్తూ మరోవైపు టిడిపి కార్యకర్తలను అక్కున చేర్చుకునేందుకు నారా లోకేష్ యత్నించారు. ప్రస్తుం అదే టెంపోను కొనసాగించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బస్సు యాత్రకు శ్రీకారంచుట్టాలని అందులో అనంతపురం జిల్లా నుంచి ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.

ఒకవైపు ఇప్పటికే కోస్తా జిల్లాలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జనంలోకి వెళ్లి ప్రభుత్వంపై నిప్పులు కురిపిస్తున్నాడు. మరోవైపు అదే స్థాయిలో ప్రజల్లో దూసుకెళ్లేందుకు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23 నుంచి అనంతపురం జిల్లా కదిరి నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.

టిడిపి అధినేత చంద్రబాబు బస్సు యాత్ర సంబంధించి అధికారికంగా షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. టిడిపి వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు అనంతపురం జిల్లాలో నియోజకవర్గాల వారీగా చంద్రబాబునాయుడు బస్సు యాత్ర వివరాలు ఇలా ఉన్నాయి..

ఈ నెల 23న కదిరి, 24న పుట్టపర్తి, 25 పెనుకొండ, 26 మడకశిర, 27న కళ్యాణదుర్గం, 28న రాయదుర్గం, 29న ఉరవకొండ, 30న అనంతపురం, 31న రాప్తాడు, జులై 1న శింగనమల, జులై 2న గుంతకల్లులో నిర్వహించనున్నారు.



ఆదివారం రాపూరు మండలంలోని తెగచర్ల గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్

### అధికారంలోకి రాగానే పెండింగ్

# సాగు ప్రాజెక్టులు పూర్తి

### రైతులతో ముఖాముఖిలో నారా లోకేష్

**నెల్లూరు (రాపూరు,)జూన్18ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో వున్న సాగునీటి ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తామని నారా లోకేష్ రైతులకు హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా రాపూరు మండలంలోని తెగచర్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆయన రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు చెంతనే సోమశిల,కండలేరు ప్రాజెక్టులు వున్న ఇక్కడ చుక్క నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, నాసిరకం విత్తనాలు రైతులకు విక్రయిస్తున్నారని, రైతు భరోసా కేంద్రంలో విత్తనాలు,మందులు సరిగా పంపిణీ చేయడం లేదంటూ లోకేష్‌కు విన్నవించారు. ఇందుకు లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రికి రైతుల సమస్యలు అక్కర లేదని నెలలకు ఒకసారి బయటకు వచ్చి ఒక బటన్ నొక్కి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. ఈ జిల్లాలో వున్న వ్యవసాయ శాఖ మంత్రి సొంత జిల్లా రైతులనే పట్టించుకోవడం లేదని ఇక ఇతర జిల్లాల రైతులన ఎమి పట్టించుకుంటారని ప్రశ్నించారు.

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పెట్టుబడి తగ్గించే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని, అలాగే వ్యవసాయ రంగంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని చెప్పారు. హార్టీకల్చర్, పాడి పరిశ్రమ, పట్టుపరిశ్రమ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కర్యాక్రమంలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,టిడిపి నేతలు డాక్టర్ బోలగర్ల మస్తాన్ యాదవ్,పెళ్లకూరు శ్రీనివాసుల రెడ్డి, రాపూరు మండల టిడిపి అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, నువ్వుల శివరామకృష్ణ, పచ్చిగళ్ల రత్నం,కోండ్లపూడి రాఘవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలలో నిత్యాన్నప్రసాదాలకు

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

### గో ఆధారిత వ్యవసాయం చేసే రైతులకు టిటిడి సహకారం



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటలను ప్రోత్సహించే దిశగా, గోఆధారిత వ్యవసాయం చేసే రైతులకు సహకారం అందించేందుకు తిరుమలతిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ఇప్పటికే ఏడుకొండల వేంకటేశ్వరునికి ప్రతిరోజూ మూడుపూటలా రుచిగా శుచిగా భక్తితో తయారుచేస్తున్న నిత్యనైవేద్యప్రసాదాలను ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే వినియోగిస్తున్నారు. ఇకపై రానున్న రోజుల్లో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు వడ్డిస్తున్న నిత్యాన్న ప్రసాదాలను ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులను వినియోగించాలని ఇప్పటికే టిటిడి బోర్డు నిర్ణయించింది. రసాయనాలు వాడని, ఎరువులు వాడని వ్యవసాయంతో పండించిన ఆరోగ్యకర మైన ఆహారపంటలతో ఉత్పత్తిచేసిన 12రకాల ఉత్పత్తులను సేకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిమగ్నమైంది. ఆంధ్రప్రదేశ్ రైతుసాధికారసంస్థ, మార్క్‌ఫెడ్‌లతో ఒప్పందం కుదుర్చుకుని ధరల నిర్ణయంపై బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సనత్‌కుమార్‌లతో కమిటీ అధ్యయనం మొదలుపెట్టింది. గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో తిరుమలేశునికి నిత్యనైవేద్యం, ఇతర ప్రసాదాలు తయారీకి వీలుగా 12 రకాల ఆహారపదార్థాలు అవసరమవుతాయి. రానున్న రోజుల్లో బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధని యాలు, ఆవాలు, చింతపండు, కందిపప్పు సేకరించేందుకు నిర్ణయిం ≫11

# సిబిఐ విచారణకు హాజరైన అవినాష్

### వివేకా హత్య కేసు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి వరుసగా రెండవ రోజూ సిబిఐ విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ పొందిన తరువాత కోర్టు ఆదేశాల మేరకు ప్రతీ శనివారం ఆయన కోఠిలోని సిబిఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సి వుంది. ఇప్పటి వరకు వరుసగా రెండు వారాలు హాజరైన అవినాష్ రెడ్డి మూడవ శనివారమైన 17వ తేదీన ఉదయం పది గంటలకు హాజరై సాయంత్రం ఐదు గంటల వరకు విచారణకు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా వివేకా హత్య సమయంలో జరిగిన కొన్ని అను మానస్పద ఘటనలపై సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారు. దీని తరువాత ఆదివారం ఉదయం మరోసారి విచారణకు రావాలని ఆదేశించడంతో పాటు కొన్ని డాక్యు మెంట్లను తేవాలని కోరారు. సిబిఐ అధికారుల ఆదేశాల మేరకు అవినాష్ రెడ్డి ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు సిబిఐ కార్యాలయానికి వచ్చి అధికారులు కోరిన డాక్యు మెంట్లను అందజేశారు. ఆదివారం నాడు ఆయన 20 నిమిషాల పాటు సిబిఐ కార్యాలయంలో వుండి వెళ్లిపోయారు.

# ఎస్టీల ఆక్రందనలు వినే వారున్నారా?

## జులై 8న ఎస్టీ ఉద్యోగుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త:** అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం జాతీయ కమిటీ తరపున ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల సమస్యలపై విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సమావేశం నిర్వహించి సమస్యలను కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించుకుంటూ జులై 8న ఎస్టీ ఉద్యోగుల సమ్మేళన కరపత్రాన్ని ఆవిష్కరించడమైనది. ఈ క్రమంలో ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను సంఘ నాయకులు కలిసినపుడు సరైన హామీలు లభించడం లేదని, కొంతమంది అపాయింట్‌మెంట్ కూడా లభించడం లేదన్నారు. సంఘం ఏపి రాష్ట్ర అధ్యక్షులు కొమరిని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్టీ మహిళా ఉద్యోగులపై జరుగుతున్న దాడులు అన్యాయాలపై డిపార్ట్‌మెంట్ అధికారులు న్యాయ పరంగా స్పందించాలన్నారు. ఎస్టీల పట్ల మేథోపరమైన వివక్షత బదిలీల్లో 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి కాకుండానే కొంతమందిని బదిలీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కృష్ణాజిల్లా అధ్యక్షులు దేవరకొండ సురేష్ మాట్లాడుతూ పదోన్నతుల్లో కూడా అన్యాయం జరుగుతొందని అడక్కని టీవ్ అనే పదాన్ని జీవో నెంబర్ 2 నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. తదుపరి పలువక్తలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ ఎస్టీ ఎస్టీ ఉద్యోగ సంఘాలతో పాటు ప్రజా సంఘాలను ప్రభుత్వం గుర్తింపునివ్వాలని, ఖాళీగా ఉన్న ఎస్టీ, ఎస్టీ ఖాళీలను పూరించాలని పదోన్నతుల రోస్టర్ ప్రక్రియ పూర్తిచేయాలని, పెండింగ్‌లో ఉన్న సర్వీస్ మాటర్స్, విజిలెన్స్ కేసులు ఎసిబి కేసులను పరిష్కరించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సచివాలయ ఉద్యోగుల సమస్యలను, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరిన నాయకుల్లో దేవరకొండ సాంబశివరావు, కొండా వివ బాల నాగరాజు, దేవరకొండ సురేష్, కొండా నాయక్, దేవరకొండ శంకర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు

# చంద్రబాబు నుంచే పవన్‌కు ప్రాణహాని

## డిప్యూటీ సిఎం కొట్టు సంచలన వ్యాఖ్యలు

**తాడేపల్లిగూడెం,జూన్18,ప్రభాతవార్త:** చంద్రబాబు నుంచే పవన్ కళ్యాణ్‌కు ప్రాణహాని ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ సంచలన వ్యాఖ్య చేసారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాకు ప్రాణ హాని ఉంది, సుపారీ గ్యాంగులను దింపారు అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు పట్ల మంత్రి కొట్టు స్పందిస్తూ తమ్ముడు పవన్ కళ్యాణ్ నోటి నుంచి ఆ మాట ఎందుకు వచ్చిందో తెలియదు గాని అలాంటిది ఏమైనా ఉంటే చంద్రబాబు నుంచే ఉంటుందని భావిస్తున్నా మన్నారు. ఎందుకంటే చంద్రబాబుకు రాజకీయ లబ్ధి కోసం ఇటువంటివి చేయడం అలవాటే అన్నారు. పవన్‌కు ఏమైనా జరిగితే వైకాపాకే నష్టం కాబట్టి చంద్రబాబు అలాంటి కుట్రలకు పాల్పడతారని ఆరోపించారు. పవన్ చాలా జాగ్రత్తగా ఉండాలని, చంద్రబాబును ఒక కంట కనిపెట్టి ఉండాలని సూచించారు. వారాహి యాత్రలో పవన్ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే పవన్‌కు ఏమైంది అనిపిస్తుందన్నారు. పాలు ఇచ్చే పాడి ఆవును కాదని దున్నపోతు వెంట పడుతున్నాడేంటన్నారు. జగన్ పాలనలో ప్రతీ ఇంటి సిరుల పంట పండుతోందన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో కనకవర్షం కురుస్తోందన్నారు. అలాంటి పాడి ఆవులాంటి జగన్ పాలనను కాదని వద్దూలగేళ్ల రాష్ట్రాన్ని దోచుకున్న దున్నపోతు లాంటి చంద్రబాబు వెంట పడి జనంలో పవన్ చులకన అయిపోతున్నాడని విమర్శించారు. దేవాలయాలను కూల్చిన చరిత్ర తెలుగుదేశానిది అయితే దేవాలయాలను నిర్మిస్తున్న చరిత్ర వైకాపాది అన్నారు. పోలవరం ప్రాజెక్టు రివర్స్ టెండర్ తో 1300 కోట్లు ఆదా చేసిన ముఖ్యమంత్రి జగన్ అయితే ఏటిఎం కార్లలా వాడుకున్నది చంద్రబాబు అన్నారు. ఈ విషయం స్వయంగా ప్రధాని నరేంద్ర మోది కూడా చెప్పారని గుర్తు చేసారు. మొన్నటివరకు ముఖ్యమంత్రి అయ్యే సీన్ లేదని మాట్లాడిన పవన్ నేడు తాను ముఖ్యమంత్రిని అవుతానంటూ మాట్లాడడం మతి చలించిన మాటలకు నిదర్శనమన్నారు. అసలు నిన్ను చంద్ర బాబు ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తాడా అని ప్రశ్నించారు. అసలు నువ్వు ఒంటరిగా పోటీ చేస్తావా? పొత్తులు పెట్టుకుంటావా?? పెట్టుకుంటే మీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు? ఇలాంటి ప్రశ్నలు అన్నింటికీ సమాధానం చెప్పవలసిన బాధ్యత పవన్ కళ్యాణ్ పై ఉందని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో వైకాపా నాయకులు ముప్పిడి సంపత్‌కుమార్, కొలుకులూరి ధర్మరాజు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

# ఆషాఢమాస ఆడపడుచు దుర్గమ్మకు సారె



అమ్మవారికి ఆషాడం సారె సమర్పిస్తున్న ఆలయ పాలక మండలి ఛైర్మన్ మరియు సభ్యులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 19, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆదివారం (తిధి, మాస ధ్వయం) జ్యేష్ట మాస అమావాస్య, ఆషాఢ మాస పాఢ్యమి రావడంతో ఆషాడ మాస పూజలు, ఆదివారం అమావాస్య సందర్భంగా ఆర్జిత సేవలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆషాడ మాసం ప్రారంభమైన సందర్భంగా ఆలయ పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు కుటుంబ సభ్యులతోను, పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసులు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవీ కృష్ణ, కేసరి నాగమణి, తొత్తడి వేదకుమారి, అనుమోలు ఉదయలక్ష్మి పాల్గొని బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి వద్ద దేవతా మూర్తుల చెంతకు ఊరేగింపుగా కనకదుర్గానగర్, పాతమెట్ల మార్గం నుండి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని పూలు, పండు, చలివిడి, చీర తదితరాలు సమర్పించుకొని పూజలు నిర్వహించారు. వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు అందచేశారు. ఆదివారం సందర్భంగా ఆలయంలో అరుణంతో కూడిన సూర్యోపాసన నిర్వహించారు. అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీ చక్ర నవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవలలో పాల్గొన్న మరియు అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు రద్దీ దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను ఆలయాధికారులు పర్యవేక్షించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మరియు దేవదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ సూచనల మేరకు రాష్ట్రంలో వేడిమి తగ్గి చల్లదనం విస్తరించాలని సంకల్పిస్తూ మే 2 నుండి విరాట పర్వ పారాయణ మరియు వరుణ జపాలు, రుద్ర పారాయణలు ఆలయ వేద పండితులు, అర్చక సిబ్బందిచే నిత్య పారాయణ చేయడం జరుగుతున్నదని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు.



వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలు, నాభిశిలలకు జలాభిషేకం చేస్తున్న జగ్గయ్యపేట మహిళలు.

# వర్షాల కోసం గ్రామ దేవతల నాభిశిలలకు జలాభిషేకం

**జగ్గయ్యపేట, జూన్ 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో వర్షాల కోసం మహిళలు గ్రామ దేవతలు, నాభిశిలలకు పవిత్ర జలాలతో అభిషేకం, జలాలతో నగరోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారికి, మైసమ్మతల్లికి, నాభిశిలకు (బొడ్రాయి)లకు ఆషాఢం ప్రారంభం సందర్భంగా ఆదివారం పలు నదుల నుండి సేకరించిన పవిత్ర జలాలతో నగరోత్సవం నిర్వహించిన అనంతరం సామూహికంగా జలాభిషేకాది అర్చనలు, పుష్పాలంకరణలు, ప్రత్యేక పూజలను భక్తిప్రపత్తులతో నిర్వర్తించారు. ఈసందర్భంగా పలువురు గృహిణులు, భక్తులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడితే పాడిపంటలు బాగుంటాయని, తదనుగుణంగా ప్రకృతిని ఆరాధిస్తామని పేర్కొంటూ సామూహికంగా తాము కొలుస్తున్నందున అమ్మవారు అనుగ్రహించి వర్షాలు కురిపిస్తారనే ప్రగాఢ విశ్వాసంతో తాము ఈక్రతువులు చేపట్టినట్లు వివరించారు.



కొత్త రాజకీయ పార్టీ పోస్టరును ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ నాయకులు

# కొత్త పార్టీ 'ప్రజా సింహ గర్జన': 23న ఆవిర్భావ సభ

**విజయవాడ, జూన్19,ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి రహిత సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రజా సింహ గర్జన పేరిట కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త రామచంద్రయాదవ్ వెల్లడించారు. ఆయన విజయవాడలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత పార్టీ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తపార్టీని జూలై23న గుంటూరు-విజయవాడ మధ్య నాగార్జున విశ్వవిద్యాలయం ముందు జరిగే పార్టీ ఆవిర్భావ సభలో జరుగుతుందన్నారు. నూతన పార్టీ లోగో, జెండాలను ఆవిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో భూములమైనింగ్, ఇసుకపేరుతో జరుగుతున్న దోపిడి అరికడతామన్నారు. రాష్టానికి ప్రత్యేకహోదా తెస్తామన్నారు. సీఎం జగన్ పరిపాలనపై పలు విమర్శలు చేసారు. రాష్ట్రంలో ఏదీ రాజధానో చెప్పలేని దురదృష్టర పరిస్థితులను జగన్ తెచ్చాన్నారు. ఎస్టీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వినియోగించుకుంటూ అణచివేస్తున్నారు. రాష్ట్రంలో ఒక ఫ్యాక్షన్ నాయకుడిని అధికారంలోకి తీసుకుని రావడం దురదృష్టకరమన్నారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో బాలికల ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఇఇ) అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో బాలికల విభాగంలో ఎన్ నాగభవ్యశ్రీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్తోపాటు ఓపెన్ కేటగిరీలో బాలాజీ రెడ్డి నాగిరెడ్డి 9వ



ర్యాంక్, ఉజ్వల్ శంకర్ 11వ ర్యాంక్, యువరాజ్ గుప్తా 13వ ర్యాంక్, చైతన్య మహేస్ 15వ ర్యాంక్, సమీర్ అరవింద్ పాటిల్ 20వ ర్యాంక్‌లతోపాటు 22, 25, 26, 28, 33, 34, 35, 37, 43, 44, 45, 46, 47, 56, 58, 61, 69, 71, 72, 78, 87, 90, 93, 99 వంటి టాప్ 100లోపు 29 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరిల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1, 1, 1, 2, 2, 3, 4, 4, 5, 6, 8, 8, 9, 10, 11 వంటి 11 లోపు 15 ర్యాంకులు, 100 లోపు 106 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటీ ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటిరారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 1,80,000 మంది విద్యార్థులు పోటీ పడిన ఈ పరీక్ష ఫలితాలోలన అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానం ఆన్‌లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ, నారాయణ వినూత్నంగా రూపొందించిన ప్రణాళిక, వారాంతపు టాపిక్‌వైజ్, క్యుములేటీవ్, సెమీగ్రాండ్ మోడల్ మరియు గ్రాండ్ మోడల్ ఆన్‌లైన్, ఆన్‌లైన్ మాక్ పరీక్షలు, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్ పరీక్షలకు అనుగుణంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వలనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాటవాలను ప్రదర్శించగలిగారని చెప్పారు. మారు తున్న విద్యా విధానాలకు అనుగు ణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయానికి కారణమని తెలిపారు. ఈ అద్భుత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి విద్యా సంస్థల డైరక్టర్ పి సింధూర నారాయణ మరియు శరణి నారాయణ అభినందనలు తెలియజేశారు.

# తుమ్మల వంశీ ఆత్మహత్య కేసులో నలుగురిపై కేసు నమోదు

**అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంకి చెందిన ఒక ప్రముఖ బుక్‌స్టాల్ అధినేత తుమ్మల వంశీ ఆత్మహత్య ఘటనలో నలుగురిపై అనంతపురం వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. తిమ్మాపురం బుల్లెట్ బాబా, సర్దార్, ఖాసీం, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ విష్ణులపై 306 ఐసిపి సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ నలుగురి ఒత్తిల్ల రావడం, భూమి దక్కదేమోనని మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డానని తుమ్మల వంశీ సూసైడ్ నోట్ రాసి ఈ నెల 16న ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. మృతుడు తుమ్మల వంశీకి అనంతపురంరూరల్ మండలం కురుగుంట గ్రామ పొలంలో సర్వే నెంబర్ 102-1బిలో 5.68 సెంట్లు కలదు. ఈ భూమి విషయంలో తనకు అన్యాయం జరుగుతుందని తుమ్మల వంశీ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు.

# చుక్కలూరులో దంపతులపై హత్యాయత్నం!

## అన్నా వదినలపై పెట్రోలు పోసి నిప్పంటించిన తోడల్లుడు

## పరారైన నిందితుడి కోసం పోలీసుల గాలింపు



గాయాలపాలైన కృష్ణవేణి, తీవ్రగాయాలపాలైన నల్లపురెడ్డి, స్వల్పంగా గాయపడిన పూజిత

**తాడిపత్రి, జూన్ 18,ప్రభాతవార్త:** తనను మందలించారనే కోపంతో వరుసకు అన్నావదినలైన దంపతులపై వారి తోడల్లుడు పెట్రోలు పోసి నిప్పటించిన సంఘటన తాడిపత్రి రూరల్ పరిధిలోని చుక్కలూరులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. తాడిపత్రి మండలం చుక్కలూరులోని శ్రీనిధి ఫ్యాక్టరీలో నల్లపురెడ్డి, క్రిష్ణవేణి దంపతులు కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. క్రిష్టవేణి చెల్లెలు భర్తయిన రమేష్‌రెడ్డి కూడా వీరితో పాటు అదే ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. ఈ రెండు కుటుంబాల మధ్య తలెత్తిన మనస్పర్థలతో రెండు రోజుల కిందట ఇరు కుటుంబాల సభ్యులు గొడవపడ్డారు. దీంతో రమేష్‌రెడ్డిని ఫ్యాక్టరీ విడిచిపెట్టి వెళ్లమని నల్లపురెడ్డి దంపతులు హెచ్చరించారు. దీన్ని మనసులో పెట్టుకొన్న రమేష్‌రెడ్డి ఆదివారం తెల్లవారు జామున నల్లపురెడ్డి, క్రిష్ణవేణి దంపతులపై పెట్రోలు పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ దంపతులకు సమీపంలో నిద్రిస్తున్న పూజిత అనే అమ్మాయికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనను గమనించిన స్థానికులు తీవ్రంగా గాయపడిన దంపతులను తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. సమాచారమందుకున్న ఎస్సై గౌస్ మహమ్మద్ బాషా ఆసుపత్రికి చేరుకొని బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నామని సీఐ చిన్నపెద్దయ్య తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడు రమేష్‌రెడ్డి కోసం గాలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిద్రిస్తున్న వారిపై పెట్రోలు పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తాడిపత్రిలో ఇటీవల ఇది రెండోది కావడం, మొదటి సంఘటనలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడం గమనార్హం.

# ఆర్యవైశ్యుల ప్రాతినిథ్యం అన్నింటా పెరగాలి

## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు

**తాడేపల్లిగూడెం,జూన్18,ప్రభాతవార్త:** చిరు వ్యాపారులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆర్యవైశ్యులు ముక్త కంఠంతో నినదించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఇంకూలు కళ్యాణ మండపంలో ఆదివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. దీనికి కర్నూలు మాజీ ఎమ్మెల్యే సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఏలూరు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బిజెపి రాష్ట్ర నాయకులు అంబికా కృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండీ రాజేష్, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు నాగబాబు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గమిని సుబ్బారావు, చిన్ని రామసత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో వ్యాపారస్తులు ముఖ్యంగా చిల్లర వర్తకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఎక్సైజ్ విధానాలను, వారు పెడుతున్న కేసులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తప్పు చేసిన వారిని నిలదీసినపుడే వ్యవస్థలో మార్పు వస్తుందన్నారు. చిల్లర వ్యాపారులను ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం ఆర్యవైశ్యులను రావలసిన గుర్తింపు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఏదైనా సమస్య వస్తే పెద్ద దిక్కు కోసం దిక్కులు చూడవలసిన దుస్థితి నెలకొందన్నారు. ఆర్యవైశ్య మహాసభను పునరుద్ధరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేజీ బెల్లం దొరికిందని చిరు వ్యాపారిపై కేసులు పెడుతున్న దుస్థితి ఈ జిల్లాలో నెలకొందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేష్ అన్నారు. ఇంతవరకు 41 మంది ఆర్యవైశ్యులు అక్రమ కేసులు వల్ల ఇబ్బందులకు గురయ్యారని, ఆరుగురు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఒక ఆర్యవైశ్య చిన్నారి విద్యాభ్యాసానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పలువురు హామీ ఇవ్వగా, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ మారం వెంకటేశ్వరరావు 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. అంబికా కృష్ణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎవరైతే నిస్వార్థంగా పని చేయడానికి ముందుకు వస్తారో వారి తరపున ఆర్యవైశ్య మహాసభ అండగా ఉంటుందన్నారు. ఆర్యవైశ్య మహాసభ పూర్వాధ్యక్షులు నాగబాబు మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల కాలంలో ఆర్యవైశ్య మహాసభ ఆస్తులు పెద్ద మొత్తంలో కోల్పోయిందన్నారు. కోనా శ్రీనివాసరావు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహ ప్రతిమలను పలువురుకి పంపిణీ చేసారు. ముగ్గురు పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసారు. ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్ననాగేంద్ర, పూర్వాధ్యక్షులు ఒబిలిశెట్టి నటరాజ్, గ్రంధి సత్యనారాయణ ఇంకా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో విజయవాడ కనకదుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు మెంబర్ మారం వెంకటేశ్వరరావు ను సన్మానిస్తున్న దృశ్యం

# జెఇఇ అడ్వాన్స్‌డ్ -2023 శ్రీచైతన్య సంచలన విజయం

## ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1, 2, 3, 4, 7 ర్యాంక్‌లు సొంతం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** శ్రీచైతన్య విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంక్ వావిలాల చిద్విలాస్ రెడ్డి, ఆలిండియా 2వ ర్యాంక్ రమేష్ సూర్య తేజ, ఆలిండియా 3వ ర్యాంక్ కర్ల రిషి, ఆలిండియా 4వ ర్యాంక్ రాఘవ్ గోయల్, ఆలిండియా 7వ ర్యాంక్ బి అభినవ్ చౌదరి సాధించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్-10లోపు 5(తెలుగు రాష్ట్రాల్లో మరే ఇతర విద్యాసంస్థలకు రాలేదు), టాప్100లోపు 32 ర్యాంకులు, టాప్ 1000 లోపు 181 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులవే. ఈ సారి ఐఐటీల్లో మొదటి వరుసతోపాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరక్టర్ సుష్మ మాట్లాడుతూ దేశంలో నిష్ణుతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్‌తో ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు అభినందించారు.





జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో

# కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ఆదివారం విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెనన కేటగిరిలో మొదటి 100 లోపు 4 ర్యాంకులు సాధించారు. వి ధీరజ్ సాత్విక్ రెడ్డి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 38వ ర్యాంక్, డి ఫణీంద్రనాదరెడ్డి 65వ ర్యాంక్, ఎన్ ధర్మతేజ రెడ్డి 81 ర్యాంక్, ఎన్ ప్రిన్స్‌బ్రహ్మాం రెడ్డి 97వ ర్యాంకులు సాధించారు. ఇంతేకాకు మొదటి 100లోపు వివిధ కేటగిరిల్లో 5, 16, 17, 25, 28, 31, 36, 37, 53, 54, 57, 59, 65, 72, 79, 81, 86, 89, 97 వంటి ర్యాంకులు 21ర్యాంకులు సాధించడం గమనార్హం. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వారితల్లిదండ్రులకు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి సంస్థయాజమాన్యం అభినందనలు తెలిపారు.



రాజస్థాన్‌లోని జలోర్ జిల్లాలో బిపర్జాయ్ తుఫాన్ బాధితులకు సహాయం అందిస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది

# జెఇఇలో తెలుగు సత్తా

≫ 749 సీట్లు, ఐఐటీల్లో 625 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఆర్కిటెక్చర్ కోర్సులకు సంబంధించిన అభ్యర్థులు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టుకు 11,12 తేదీల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంటుంది. వీరికి సెప్టెంబర్ 14న ఏఏటీ పరీక్షను నిర్వహించనున్నారు. వారి ఫలితాలను సెప్టెంబర్ 17న విడుదల చేయనున్నారు.

**టాప్-10 ర్యాంకర్ల వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జోన్ |
|---|---|---|
| 1. | వావిలాల చిద్విలాస్‌రెడ్డి | ఐఐటీ హైదరాబాద్ |
| 2. | రమేష్ సూర్య తేజ | ఐఐటీ హైదరాబాద్ |
| 3. | రిషి కల్రా | ఐఐటీ రూర్కే |
| 4. | రాఘవ్ గోయల్ | ఐఐటీ రూర్కే |
| 5. | అడ్డగడ వెంకట శివరామ్ | ఐఐటీ హైదరాబాద్ |
| 6. | ప్రభవ్ ఖండేల్‌వాల్ | ఐఐటీ ఢిల్లీ |
| 7. | బిక్కిన అభినవ్ చౌదరి | ఐఐటీ హైదరాబాద్ |
| 8. | మల్లె కెడియా | ఐఐటీ ఢిల్లీ |
| 9. | నాగిరెడ్డి బాలాజీ రెడ్డి | ఐఐటీ హైదరాబాద్ |
| 10. | యక్కంటి ఫణివెంకట మణీందర్‌రెడిన | ఐఐటీ హైదరాబాద్ |

# నగరాలకు దీటుగా పల్లెలు

≫ విషయంలో నిశిత పరిశీలన చేయాల్సివుంటుందన్నారు. అందుకు అనుగుణంగా సృజనాత్మకశాలను గుర్తించాల్సి వుంటుందన్నారు. ఈ క్రమంలో మనకు డేటాను క్రోడీకరించుకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.ఇదే సందర్భంలో డేటాను సేకరించడంతో పని పూర్తయిందనుకోకూడదన్నారు.సేకరించిన డేటా ద్వారా మనం తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయన్నారు. వాటిపై మనం దృష్టిపెట్టాలన్నారు.గ్రామ సచివాలయం అంటే లభించని సేవంటూ ఉండదనే రీతిలో తీర్చిదిద్దామన్నారు. 521వరకు సేవలు అందుబాటులో ఉంచామన్నారు.ఇప్పుడు వాటిని విస్తరించామన్నారు. కనీసంగా 300ల వరకు సేవలు 72గంటల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అయితే ఈ సేవలను అందించే విషయంలో సచివాలయ ఉద్యోగుల్లో అంకిత భావం అవసరమన్నారు. ప్రభుత్వపరంగా ప్రజలకు అందవలసి సేవలన్నింటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. కలెక్టర్లు, ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండాలన్నారు. రైతుభరోసా కేంద్రాల్లో తప్పని సరిగా ఒక గ్రామ సచివాలయ వాలంటీర్లను వినియోగించుకుంటామని తెలిపారు. అందుకు అనుగుణంగా వాలంటీర్లు ప్రత్యేక శిక్షణను ఇస్తామన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ వ్యవస్థలను పటిష్టంగా, నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అమలు చేస్తామన్నారు.పల్లెకు పట్టణానికి తేడా లేకుండా సాంకేతిక మార్పులు గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ వ్యవస్థకు మంచి గుర్తింపు తీసుకుని వచ్చే దిశలో వాలంటీర్లు పనిచేస్తున్నారన్నారు.ఈ క్రమంలోనే గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులు సేవలను విస్తరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే గ్రామస్థాయి నుంచి వాలంటీర్లున్న ప్రభుత్వం సముచిత రీతిన ప్రతి ఏటా సత్కరిస్తుందన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్ధిదారులను దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు.ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు.ఈ బాధ్యతను ఏమాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు.అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు. పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు. లబ్ధిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు. గ్రామ/ వార్డు సచివాలయాలవద్ద ఆ నంబరును కచ్చితంగా డిస్ప్లే చేయాలన్నారు.అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ధి, ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు.ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు. ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాలయాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగపడుతుందన్నారు. పరిపాలన వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణను ప్రజాశంకబద్ధంగా అమలు చేయడంలో అంకితభావంతో వాలంటీరులు నుంచి సచివాలయ సిబ్బంది. జిల్లా కలెక్టర్లు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. గ్రామీణ వ్యవస్థలో ఆర్థికంగాను, సాంకేతికతలో మంచి మార్పు ఉండాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి భావిస్తున్నారు. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలలో 90శాతానికి పైగా గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు.



మణిపూర్‌లోని విష్ణుపూర్‌లో ఆదివారం హింసాకాండను నిరసిస్తూ ప్రజలు కాగడాలతో ప్రదర్శన జరిపిన చిత్రం

# చౌదరి వెనుక ఇంకెందరు?

## విచారణలో టాలీవుడ్ డ్రగ్స్ లింకులు కదిలేనా?

## పోలీసు కస్టడీపై నేడు వెలువడనున్న తీర్పు

## 2017 తరహాలో అందరికి క్లీన్ చిట్ ఇచ్చేస్తారా?

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ (ఎస్‌కెపి చౌదరి) చౌదరి కొకైన్‌తోపట్టుబడడం తెలుగు సినీ రంగంలో మాదకద్రవ్యాల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. బహుభాష నటుడు రజనీకాంత్‌తో చౌదరి కబాలి అనే సినిమా, మహేష్ బాబు, వెంకటేష్‌లతో సీతమ్మవాకిట్లో సిరమల్లే పువ్వు సహా తెలుగు, తమిళంలో పలు సినిమాలు నిర్మించిన చౌదరి ఐదు రోజుల క్రితం శివార్లలోని కిస్మత్‌పూర్‌లో 82.75 గ్రాముల కొకైన్‌తో పట్టుబడడం తెలిసిందే. ఈ కేసులో అంతర్జాతీయ వాంటెడ్ డ్రగ్స్ స్మగ్లర్ నైజీరియన్ పెటిట్ ఇబుజర్ అలియాస్ గాబ్రియల్ కూడా నిందితుడుగా వుండడం విదితమే. గాబ్రియల్ సహాయంతో గోవాలో పబ్‌ను ప్రారంభించి అక్కడ తెలుగుతో పాటు తమిళ సినీ రంగాలకు చెందిన ప్రముఖులకు చౌదరి వీకెండ్ పార్టీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలను అందించే వాడని పోలీ సులు తేల్చారు. చౌదరి వాట్సాప్ కాల్ డేటాలో టాలీవుడ్‌కు చెందిన అనేక మంది వుండడం, వీరిలో చాలా మంది మాదకద్రవ్యాలు వాడినట్లు వుండడంతో దీనిపై పో లీసులు ఇప్పుడు దృష్టి సారించారు. మామూలుగా అయితే చౌదరి అరెస్టు చిన్న విషయం. అయితే ఇతను పట్టుబడేందుకు ముందు పోలీసులు పెద్ద కసరత్తులు చేవడం గమనార్హం. అంతకు ముందు పట్టుబడిన రాకేష్ అనే డ్రగ్స్ స్మగ్లర్‌ను, అతని కాల్ డేటాను పరిశీలిస్తే చౌదరి బండారం రట్టయ్యింది. దీంతో చౌదరిపై నిఘా వుంచిన సైబరాబాద్ పోలీసులు పక్కాగా వ్యవహరించి ఈ నెల 14వ తేదీన కారులో కొకైన్ సహా వుండగా పట్టుకున్నారు.దీని తరువాత చౌదరి వద్ద లభించిన నాలుగు సెల్‌ఫోన్లలోని సమాచారాన్ని వెలికితీయగా ఇందులో తెలుగు సినీ రంగానికి చెందిన అనేక మంది పేర్లు వుండడం సంచలనం రేపింది. ఈ కేసులో చౌదరిని మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీలోకి ఇవ్వాలని ఈ కేసును విచారిస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు స్థానిక కోర్టులో ఈ నెల 16వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌ను చౌదరి తరపు న్యాయవాది వ్యతిరేకించారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు చౌదరిని పోలీసు కస్టడీకి ఇచ్చే విషయమై సోమవారం నాడు తీర్పును వెలువరించనుంది. చౌదరికి కస్టడీకి ఇచ్చే అవకాశాలున్నాయని పోలీసులు ధీమాగా వున్నారు. ఒకవేళ అతన్ని కోర్టు కస్టడీకి ఇస్తే మాదకద్రవ్యాల కేసులో మరింత సమాచారం వెలుగుచూసే వీలుండడంతో పాటు ఇంకొందరు అరెస్టయ్యే అవకాశం కూడావుంది. దీంతో చౌదరి డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఎంత మందికి లింకు వుందనేది తేలిపోనుంది. ఇప్పటి వరకు వున్న సమాచారం ప్రకారం చౌదరి సెల్‌ఫోన్‌లో డ్రగ్స్‌కు సంబంధించి 20 మంది వరకు వాట్సాప్ చాటింగ్ చేసినట్లుగా పోలీసులకు సమాచారం అందినట్లుగా తెలిసింది. వీరికి సిఆర్‌పిసి 51 కింద నోటీసు లు జారీ చేసి, ఆనక విచారణకు పిలిచి వారినుంచి మరింత సమాచారం సేకరించాలని పోలీసులు భావిస్తున్నారు.

**2017 తరహాలో సినీ ప్రముఖులకు క్లీన్ చిట్ ఇస్తారా?**

ఇదిలావుండగా టాలీవుడ్ నిర్మాత చౌదరి కొకైన్‌తో దొరికిపోయిన తరువాత అంతకు ముందు సెల్‌ఫోన్ ద్వారా అతను జరిపిన వాట్సాప్ చాటింగ్ ఆధారంగా ఈ కేసులో లింకులున్న వారిని పోలీసులు విచారించాలని భావిస్తున్నారు. ఈ వ్యవహారం ఒకరకంగా 2017 నాటి టాలీవుడ్ డ్రగ్స్ కేసును తలపిస్తోంది. అప్పట్లో కెల్విన్ అ నే నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ పట్టుబడగా అతన్ని విచారించగా తాను అనేక మంది నటులకు డ్రగ్స్ విక్రయించానని చెప్పాడు. దీని తరువాత తెలుగు సినీ రంగానికి చెంది న 50 మంది వరకు నటులు, డైరక్టర్లు ఇతర ప్రముఖులను అబ్కారీశాఖ విచారించింది.అయితే దీని తరువాత ఈ వ్యవహారం అనేక మలుపులు తిరిగి చివరకు ఈ కేసులో అనుమానితులు, నిందితులుగా అబ్కారీశాఖ పేర్కొన్నవారిని సర్కారు బాధితులుగా ప్రకటించి వారందరికి ఊరటనిచ్చింది.

# 'ఎమర్జెన్సీ' చీకటి యుగం

≫ విలువలు కలిగి ఉన్న ఈ దేశంలో ఎమర్జెన్సీ విధించిన జూన్25వ తేదీని మనం ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే విషయంలో భారత్ పెంపొందించుకున్న సామర్థ్యాన్ని ప్రధానిమోడీ ప్రశంసించారు. ఇటీవలే బిపోర్‌జాయ్ తుపాను మిగిల్చిన విషాదం, విధ్వంసం గురించి గుజరాత్‌లోని కచ్‌ప్రజలు సత్వరమే కోలుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తంచేసారు. రెండు దశాబ్దాలక్రితం సంభవించిన విధ్వంసకర భూకంపంనుంచి కచ్ కోలుకోగలదా? అని అప్పట్లో సందేహాలు వ్యక్తం అయ్యాయని, కానీ స్థానికులు ఈ అనుమానాలను పటాపంచలుచేసారన్నారు. కొన్నేళ్లుగా భారత విపత్తు నిర్వహణ సామర్థ్యం మరింత మెరుగుపడిందని అన్నారు. తన అమెరికా పర్యటనలోభాగంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలోనిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవ కార్యక్రమంలోపాల్గొంటున్నట్లు చెప్పారు.

# టిజెఎస్‌ను విలీనం చేయం

## తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ జన సమితి పార్టీని ఏ పార్టీలో విలీనం చేయమని ప్రజాస్వామ్యం తెలంగాణ కోసం నిలబడి కనబడు తామని ఆ పార్టీ అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు.రాజకీయాలను సిఎం కెసిఆర్ పూర్తిగా కార్పొరేటీకరణ చేశారంటూ మండిపడ్డారు. సూర్యాపేటలో జరిగిన తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీలో మరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కోదండరాం అధ్యక్షతన ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ బచావో యాత్రను ఈనెల 21,22తేదీలలో ప్రొ.జయశంకర్ స్వగ్రామం అక్కంపేట నుంచి మేడారం వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ బాధితులు, పోడు భూముల సమస్యల పరిష్కారం కాలేదన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ బచావో యాత్ర చేస్తున్నామని అన్నారు. పైసలతో రాజకీయాలు చేస్తే కాంట్రాక్టర్లు బతుకుతున్నారని, ప్రజలు బతకడం లేదన్నారు. పైసలు రాజకీయాలను పతనంచేస్తున్నాయని, రాజకీయ నాయకులు బాగుపడుతున్నారన్నారు. టిఎస్‌పిఎస్‌సి సభ్యులపై దర్యాప్తు చేయకుండా మళ్లీ వాళ్లతోనే నోటిఫికేషన్‌లు ఇస్తే మళ్లీ లీక్ కాకుండా ఉంటుందా అంటూప్రశ్నించారు. ధరణి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదని, సమస్యలను పరిష్కరించాలంటూ లక్షలాది దరఖాస్తులు వస్తునాయన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:18/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 889359
2nd Prize Rs.7000/- 24753
3rd Prize Rs.3500/-
16147 29525 31983 50677 74385
82519 85914 90700 94304 98998
4th Prize Rs.200/-
0892 1640 3328 3512 3885 4403 4842
7053 8379 8880
5th Prize Rs.100/-
0624 1134 2589 5450 5708 5766 6117
6609 6950 6971
6th Prize Rs.50/-
0057 1084 2337 4197 6020 7844 9060
0245 1130 2686 4577 6135 7850 9158
0289 1151 2690 4604 6162 7886 9275
0312 1167 2779 4670 6205 8005 9300
0482 1334 2925 4919 6274 8122 9554
0503 1335 3048 4947 6433 8312 9573
0525 1393 3069 5212 6460 8426 9577
0534 1447 3175 5274 6884 8437 9724
0585 1528 3384 5281 6938 8479 9801
0662 1550 3511 5343 6974 8524 9804
0772 1770 3578 5403 7115 8747
0796 1772 3623 5449 7347 8863
0861 1823 4120 5512 7426 8932
0969 1986 4160 5610 7559 8961
1065 2135 4163 5800 7646 9016

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 358871
2nd Prize Rs.7000/- 38166
3rd Prize Rs.3500/-
03826 10051 15171 28980 32779
44876 50271 69955 78265 96260
4th Prize Rs.200/-
0131 0856 1568 1656 2092 2582 2587
3298 7665 8276
5th Prize Rs.100/-
0763 2187 3231 4046 4440 4495 6234
6823 7656 8472
6th Prize Rs.50/-
0083 1202 3366 4705 6486 7832 8900
0148 1349 3407 4734 6501 7837 8911
0255 1410 3435 4883 6671 7853 9001
0276 1553 3574 4903 6723 7931 9378
0297 1768 3588 5045 6828 7951 9416
0313 1952 3935 5264 6940 7991 9559
0458 2088 3988 5450 7144 8033 9673
0533 2120 4062 5753 7160 8061 9689
0544 2518 4139 5758 7207 8084 9773
0554 2527 4205 5806 7216 8231 9917
0572 2571 4402 5981 7434 8374
0584 2799 4410 6014 7440 8557
0783 2849 4575 6313 7472 8679
0964 3154 4584 6439 7553 8839
1151 3341 4669 6455 7743 8878

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:18/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 625673
2nd Prize Rs.7000/- 51792
3rd Prize Rs.3500/-
00566 04856 06229 20023 25376
39678 70475 73096 73525 89925
4th Prize Rs.200/-
0512 1280 2241 3496 3572 3894 4085
7849 9140 9682
5th Prize Rs.100/-
0891 2545 4259 6691 7318 7774 7823
8007 8165 9906
6th Prize Rs.50/-
0108 2746 4248 5311 6220 7747 9312
0231 2982 4441 5354 6315 7771 9354
0275 3015 4502 5392 6327 7782 9357
0307 3091 4535 5496 6351 7825 9470
0766 3106 4588 5500 6466 7859 9516
0811 3367 4635 5674 6498 7863 9811
0873 3378 4652 5744 6587 7914 9817
1019 3564 4669 5774 6784 8512 9818
1215 3764 4678 5842 7008 8518 9827
1572 3810 4683 5869 7405 8569 9854
1777 3857 4737 5892 7411 8795
2195 3924 4878 6043 7593 8948
2247 4003 5097 6070 7666 8973
2458 4092 5128 6113 7670 9174
2532 4242 5228 6153 7739 9268

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 156734
2nd Prize Rs.7000/- 70589
3rd Prize Rs.3500/-
08797 15918 20228 48740 62052
71173 74055 88216 96459 98981
4th Prize Rs.200/-
0010 1735 3542 5168 6398 6766 7258
8218 9455 9928
5th Prize Rs.100/-
0886 1258 2089 2279 2326 3078 3495
4674 4903 8135
6th Prize Rs.50/-
0067 1295 3153 4646 6103 7012 9099
0137 1547 3299 4721 6124 7062 9192
0186 1600 3392 4897 6138 7096 9274
0227 1709 3440 5048 6168 7304 9369
0323 1763 3443 5063 6239 7414 9483
0332 1990 3468 5372 6259 7455 9563
0455 2050 3505 5381 6347 7612 9627
0605 2229 3507 5456 6421 8005 9668
0696 2234 3549 5603 6438 8167 9676
0767 2368 3813 5638 6458 8180 9913
0902 2431 3862 5669 6460 8555
0971 2473 4017 5825 6601 8584
1002 2638 4079 5868 6618 8660
1107 2721 4433 5939 6723 8759
1282 2952 4572 6063 6947 8775

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:18/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 224892
2nd Prize Rs.7000/- 30100
3rd Prize Rs.3500/-
10475 10783 14621 32447 42377
46033 48969 77917 90385 90487
4th Prize Rs.200/-
0833 1411 4096 5924 6462 6872 7170
8202 9139 9364
5th Prize Rs.100/-
1274 2453 2475 3457 3997 4190 6334
9002 9095 9809
6th Prize Rs.50/-
0034 1829 4686 5968 6756 7731 8698
0108 2154 4718 5978 6841 7762 8862
0163 2191 4743 6000 6849 7832 9069
0481 2221 4778 6119 6899 7883 9099
0656 2275 4814 6125 6956 8016 9100
0687 2634 4826 6162 6963 8048 9187
0731 2909 4878 6257 6982 8195 9385
0853 3064 5010 6525 7391 8254 9579
1134 3324 5328 6607 7414 8258 9860
1166 3328 5344 6639 7461 8360 9988
1189 3468 5370 6646 7475 8370
1427 3631 5485 6676 7546 8482
1660 4344 5580 6690 7561 8584
1672 4497 5819 6697 7563 8643
1813 4522 5939 6723 7673 8650

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 257385
2nd Prize Rs.7000/- 34008
3rd Prize Rs.3500/-
01509 01785 04040 14260 16311
24275 51209 69383 82234 98086
4th Prize Rs.200/-
2873 4104 5149 5512 7413 7847 7858
9211 9599 9677
5th Prize Rs.100/-
0282 2422 2745 3316 4106 4269 6185
7828 8203 8730
6th Prize Rs.50/-
0093 1130 2925 4321 5925 7581 9412
0216 1296 3133 4615 5989 7921 9431
0239 1353 3138 4630 6256 8078 9493
0321 1448 3415 4849 6370 8194 9535
0453 1564 3447 4868 6487 8302 9675
0483 1819 3601 4880 6522 8395 9729
0522 1848 3675 4971 6546 8439 9742
0574 1860 3687 4987 6570 8534 9743
0642 1933 3709 5004 6607 8550 9817
0658 2092 3729 5426 6710 8953 9883
0758 2117 3869 5563 6823 9014
0777 2177 3978 5637 6904 9029
0882 2205 3987 5843 7152 9055
1029 2660 4107 5869 7264 9269
1122 2904 4176 5904 7265 9329

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:18/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 937993
2nd Prize Rs.7000/- 23293
3rd Prize Rs.3500/-
00296 00453 08535 32591 32992
43772 49804 53327 81453 86593
4th Prize Rs.200/-
0574 1064 2516 4897 5418 6837 8113
8273 8293 8546
5th Prize Rs.100/-
5109 6718 7145 7391 7549 7665 8438
9082 9496 9979
6th Prize Rs.50/-
0004 1546 2726 4165 5453 7249 8914
0070 1630 2796 4199 5551 7384 9336
0083 1783 2840 4338 5626 7594 9387
0134 1887 3137 4343 5738 7740 9409
0255 1916 3264 4349 5742 7764 9415
0287 2017 3299 4350 5877 7838 9588
0447 2037 3311 4425 6136 8169 9697
0553 2051 3377 4567 6266 8256 9768
0720 2076 3540 4877 6304 8268 9771
0752 2118 3702 5036 6485 8352 9982
0962 2241 3971 5178 6607 8415
1208 2320 3974 5328 6752 8525
1211 2628 4060 5367 6807 8610
1409 2636 4071 5424 6851 8780
1456 2715 4155 5439 7045 8909

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 196252
2nd Prize Rs.7000/- 35227
3rd Prize Rs.3500/-
00286 02207 05841 09672 46294
47367 63344 71021 85727 88997
4th Prize Rs.200/-
0628 1360 3674 4340 5167 6936 7330
7546 8528 8754
5th Prize Rs.100/-
0085 1180 2617 3036 3727 5304 6445
7001 7396 8793
6th Prize Rs.50/-
0265 1065 2948 4722 6259 8062 9506
0307 1204 3081 4953 6408 8281 9571
0327 1387 3261 4996 6430 8295 9678
0339 1446 3271 5080 6464 8309 9723
0343 1561 3438 5407 6552 8368 9741
0440 1911 3512 5504 6758 8369 9783
0450 1983 3604 5524 6814 8471 9874
0489 1996 3813 5598 7064 8571 9892
0497 2143 4041 5608 7134 8683 9894
0604 2182 4075 5677 7237 8739 9922
0873 2277 4112 5731 7388 8870
0905 2455 4468 5911 7590 8926
0926 2460 4538 5949 7617 9089
0934 2586 4573 6079 7707 9138
0999 2620 4628 6200 7952 9357

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:18/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 836125
2nd Prize Rs.7000/- 64507
3rd Prize Rs.3500/-
05068 09076 45302 54199 56667
58583 61430 64873 89312 95474
4th Prize Rs.200/-
0984 2199 3835 4303 4788 4804 5097
8965 9015 9143
5th Prize Rs.100/-
0079 0266 0344 0350 0924 2009 2925
2944 6288 6886
6th Prize Rs.50/-
0002 1415 2521 4135 6209 7289 8821
0077 1509 2559 4440 6458 7315 9016
0098 1512 2789 4458 6602 7357 9093
0264 1513 2805 4467 6691 7370 9096
0295 1628 2864 4526 6701 7406 9176
0409 1634 2926 4549 6709 7474 9253
0450 1735 3122 4735 6726 7565 9339
0574 1784 3123 5032 6764 7790 9342
0605 1794 3259 5255 6771 7817 9464
0771 1943 3462 5263 6876 8000 9515
0822 2014 3500 5525 7006 8139
1102 2047 3829 5741 7059 8149
1110 2215 3842 5746 7062 8406
1236 2320 3864 5887 7096 8425
1392 2412 4072 6094 7170 8612

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 853248
2nd Prize Rs.7000/- 43841
3rd Prize Rs.3500/-
01096 19923 25288 25726 39182
52296 56256 71859 78811 93180
4th Prize Rs.200/-
0367 1915 3090 3228 3432 4298 5391
6082 6812 8371
5th Prize Rs.100/-
0022 0694 1486 2890 3240 4030 5363
7001 8071 9884
6th Prize Rs.50/-
0181 1407 3224 4253 5476 7397 8770
0198 2097 3307 4668 5512 7551 9410
0207 2153 3363 4721 5518 7620 9473
0391 2275 3605 4855 5683 7798 9563
0468 2301 3618 4872 5696 7804 9622
0610 2400 3708 4905 6012 8006 9680
0619 2514 3717 4910 6329 8033 9790
0636 2582 3738 5053 6380 8130 9874
0676 2640 3786 5066 6425 8435 9879
0713 2885 3794 5077 6628 8449 9964
0943 2939 3825 5213 6793 8458
1023 2977 4015 5295 6814 8486
1184 3018 4029 5330 7073 8644
1249 3022 4051 5439 7142 8698
1299 3098 4102 5442 7242 8701

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:18/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 436745
2nd Prize Rs.7000/- 71828
3rd Prize Rs.3500/-
14321 25203 36248 47422 47929
58672 69740 71344 82688 93307
4th Prize Rs.200/-
0470 1509 1527 2863 2874 4481 5133
7267 7360 8935
5th Prize Rs.100/-
0198 1462 1735 2153 4348 5125 5256
5479 6819 9303
6th Prize Rs.50/-
0033 1008 1871 3265 4801 6506 8452
0055 1211 2097 3285 4848 6509 8463
0069 1246 2417 3358 5192 6635 8872
0223 1285 2496 3390 5313 6821 8987
0332 1300 2505 3511 5384 6842 9101
0362 1364 2574 3548 5512 6912 9496
0378 1433 2835 3621 5554 6976 9600
0410 1501 2850 3852 5641 6982 9682
0501 1580 2921 4258 5684 7058 9784
0652 1607 2965 4269 5953 7383 9799
0654 1627 2982 4374 5983 7783
0721 1674 3025 4413 6143 7871
0832 1753 3066 4475 6158 8215
0909 1769 3132 4638 6179 8279
0996 1867 3192 4723 6266 8384

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 513328
2nd Prize Rs.7000/- 24989
3rd Prize Rs.3500/-
13922 24149 35846 46504 57151
57931 68495 79799 81423 92956
4th Prize Rs.200/-
1059 1591 2648 3221 3925 5199 6044
7680 8317 9660
5th Prize Rs.100/-
0897 1479 2575 4537 5017 7203 7446
8714 9170 9233
6th Prize Rs.50/-
0099 2000 3092 4241 5863 7723 9209
0130 2030 3128 4356 5893 7766 9235
0820 2036 3289 4358 5944 7962 9296
0823 2041 3292 4588 5975 8098 9367
0876 2067 3371 4597 6032 8432 9435
1095 2125 3454 4965 6103 8459 9575
1099 2153 3462 5034 6206 8493 9584
1167 2155 3515 5048 6279 8578 9753
1263 2537 3659 5089 6586 8751 9782
1265 2715 3846 5170 6752 8783 9875
1445 2899 3869 5466 6952 8879
1541 2949 3903 5517 6977 9080
1696 2994 3948 5695 7007 9104
1723 3027 4063 5737 7429 9107
1858 3050 4238 5853 7667 9111

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

≫ చింది. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించని పంట ఉత్పత్తులను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటామని, భక్తులకు ఆరోగ్యకరమైన అన్నప్రసాదాలు పంపిణీచేయనున్నారు. ఇప్పటికే కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవం అయిన వేంకటేశ్వరునికి నిత్యనైవేద్య సమర్పణ కూడా ప్రత్యేకంగానే ఉంటుంది. ఆలయంలోపల కట్టెల పొయ్యిమీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారుచేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పిస్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి, దద్దోజనం, మిరియాల పొంగలి, చిన్నలడ్డులను అందిస్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ, దోస, జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా (పంచామృతం),శుద్దన్నం, పాయసం, నువ్వుల వంటి నైవేద్యప్రసాదాలు సమర్పణ భక్తితో జరుగుతుంది. ఇదేగాక ఆలయంలో స్వామివారికి ప్రకృతిసిద్ధంగా దేశీయ గోవుల నుంచి సేకరించిన పాలు, వెన్న,నెయ్యిని స్వామివారి అభిషేకం, సుప్రభాత సేవలో వినియోగిస్తున్నారు. ఇందుకు తిరుమల, తిరుపతిలోని టిటిడి గోశాలల్లో దేశీయ గోవులను సంరక్షిస్తున్నారు. 130వరకు దేశవాళీ గోవుల నుంచి రోజువారీగా సేకరించిన 4వేల లీటర్ల పాలు, దానినుంచి సేకరించిన వెన్న, నెయ్యిని నైవేద్యంగా వినియోగిస్తున్నారు. ఏటా టిటిడికి శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీ కోసం 7వేల టన్నుల శనగలు, 896టన్నుల రెడ్‌గ్రామ్‌దాల్, 215 టన్నుల బ్లాక్‌గ్రామ్‌దాల్, 474టన్నుల బెల్లం, 54టన్నుల ధనియాలు, 25టన్నుల పసుపు, 237 టన్నుల సోనామసూరి బియ్యం ,22టన్నుల జీలకర్ర, 83టన్నుల ఎండుమిర్చి, 284టన్నుల పెసరపప్పు, 25టన్నుల శనగకాయలు అవసరం. ఇప్పుడు ఈ ఆహారపదార్థాలన్నిటినీ ప్రకృతి వ్యవసాయంతో పండించిన రైతుల నుంచి కొనుగోలు చేస్తారు.

# జనం విలవిల

≫ బలియా జిల్లాలో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. మూడు రోజులుగా వడదెబ్బ కారాణంగా ఇక్కడ 400 మంది ఆసుపత్రి పాలయ్యారు. ఇప్పటి వరకు 54 మంది ప్రాణాలు కోల్పోయారు. జూన్ 15న 23 మంది మరుసటి రోజు 20 మంది, తాజాగా 11 మంది ప్రాణాలు కోల్పోయారని బల్లియా జిల్లా వైద్యాధికారులు వెల్లడించారు. అయితే వారి మరణానికి అనేక అంశాలు కారణమని, అందులో వడదెబ్బ కూడా ఒకటి అని చెప్పారు. జ్వరం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో పాటు ఇతర కారణాలతో బాధితులు అసుపత్రిలో చేరుతున్నారని... గుండెపోటు,బ్రెయిన్ స్ట్రోక్,డయేరియాలతో చనిపోతున్నారని తెలిపారు. ఇక బిహార్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు బెంబేలెత్తిస్తున్నాయి. గత మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 44 మంది చనిపోగా.... రాజధాని పట్నాలోని 35 మంది ప్రాణాలు కోల్పోయారు. నలందా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 19మంది, పిఎంసిహెచ్‌లో 16 మంది మృత్యువాత పడ్డారు. మరో తొమ్మిది మరణాలు ఇతర జిల్లాల్లో నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పట్నా,షేక్‌పురాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వడగాల్పుల తీవ్రత కొనసాగుతున్న దృష్ట్యా అక్కడి విద్యాసంస్థలకు జూన్ 24 వరకు సెలవులు పొడిగించారు.

ఉత్తరప్రదేశ్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్, జార్కండ్, మహారాష్ట్రలోని విదర్భ, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాగల మూడు రోజులు వేడిగాలుల తీవ్రత పెరుగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వేడిగాలుల నేపథ్యంలో బిహార్‌లో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. విదర్భలో కొన్ని ప్రాంతాల్లో చాలా వేడి గాలులు వీస్తాయని, పశ్చిమబెంగాల్, జార్ఖండ్‌లో వచ్చే మూడు రోజులు వేడి మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. కోస్తా ఆంధ్రప్రదేశ్,యానాం,తూర్పు ఉత్తరప్రదేశ్,బీహార్,తూర్పు మధ్యప్రదేశ్‌లో రాబోయే రెండు రోజులపాటు వేడిగాలులు వీస్తాయనితెలిపింది. తెలంగాణ, తమిళనాడు,పశ్చిమ మధ్యప్రదేశ్ లలో రానున్న 24 గంటల పాటు వేడిగాలులు వీస్తాయని పేర్కొంది. మరోవైపు బిహార్‌లో హీట్‌వేవ్ గత11 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. అంతకుముందు 2012లో 19 రోజుల పాటు నిరంతరంగా వేడిగాలులు వీచాయి. ఈసారి 20 రోజులుగా వేడిగాలులు వీస్తున్నాయి. మరోవైపు తీవ్ర ఎండల నేపథ్యంలో జార్కండ్‌లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గోవా,చత్తీస్‌గఢ్, ఎండవేడిని దృష్టిలో ఉంచుకొని సెలవులు పొడిగించాయి. ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలకు ఒంటిపూట సెలవులు కొనసాగిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**19-6-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె మృగశిర
పాడ్యమి ఉ.09-36; ఆరుద్ర సా.06-58
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థికంగా ఆశించిన ఫలితాలు పొందుతారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. రుణాలు మంజూరవుతాయి.

**కర్కాటకం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా వుండండి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**కన్య:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రశాంతత కరువవుతుంది.

**తుల:** ప్రభుత్వ సంబంధమైన పనులు పరిష్కారమవుతాయి. శ్రమ అధికం.

**వృశ్చికం:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగులకు బాగుంటుంది.

**మీనం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఇండోనేసియా ఓపెన్ విజేత
# సాత్విక్ చిరాగ్ జోడీ



**జకార్తా:** ఇండోనేసియా ఓపెన్2023లో భారత పురుషుల బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలు రికార్డుసృష్టించారు. గడచిన రెండేళ్లుగ ఆసూపర్ ఫామ్‌లో ఉన్న ఈ జంట మరోప్రతిష్టాత్మక టైటిల్‌ను సొంతంచేసుకున్నారు. ఇండోనేసియా ఓపెన్‌వరల్డ్ టూర్ సూపర్ 1000లో డబుల్స్ విభాగంలో ఛాంపియన్స్‌గా నిలిచారు. ఈ టైటిల్ గెలవడంతో కొత్తచరిత్ర సృష్టించారు.

ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఈభారత ద్వయం 21-17, 21-18తో ప్రపంచ ఛాంపియన్స్ మలేసియా జోడీ ఆరోన్ చియా, వూయ్‌ఇక్‌సోహ్‌పై వరుసెట్లలో గెలిచి టైటిల్ సొంతంచేసుకున్నారు. ఆడింది రెండు మ్యాచ్‌లే అయినా గెలుపు కోసం రెండు జట్లు కూడా తీవ్రంగాపోటీపడ్డాయి. పోటీపడి మరీ పాయింట్లు సాధించారు. కీలక సమయాల్లో స్మాష్ షాట్లు, డ్రాప్‌షాట్లతో పాటు సమర్థవంతమైన డిఫెన్స్‌ను ప్రదర్శించిన భారత జోడీ వరుసగేమ్‌లలో విజయం అందుకుంది. ఇండోనేసియా ఓపెన్ పురుషుల డబుల్స్‌లో భారత్‌కు ఇది తొలి టైటిల్.సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి ద్వయం ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో స్వర్ణం నెగ్గిన నెలరోజుల తర్వాత ఇండోనేసియా ఓపెన్ టైటిల్‌ను కూడా చేజిక్కించుకోవడం విశేషం.

కాగా సాత్విక్‌చిరాగ్‌జోడీ, క్వార్టర్‌ఫైనల్‌లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌జోడీ, టాప్‌సీడ్ ఫజర్ ఆల్ఫీఇయాన్ మహ్మద్‌రియాన్ ఆర్దియాంతో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత సీజన్‌లో సాత్విక్‌చిరాగ్‌జోడీ స్విస్ ఓపెన్, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచి స్వర్ణపతకాలు సాధించగా మలేసియా ఓపెన్‌లో సెమీఫైనల్‌వరకూ చేరారు. గత ఏడాదిజరిగిన బర్మింగ్‌హామ్ కామన్వెల్త్‌గేమ్స్‌లో స్వర్ణం కూడా సాధించింది. థామస్‌కప్ స్వర్ణం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకాలను చిరాగ్‌శెట్టి,సాత్విక్‌సాయిరాజ్‌లు సాధించారు. అలాగే సూపర్ 300 సయ్యద్‌మోడీ, సూపర్500 థాయిలాండ్ ఇండియా ఓపెన్, సూపర్ 750 ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లుసాధించారు. ప్రస్తుతంపురుషుల డబుల్స్ విభాగంలో ఇద్దరూ అద్భుతఫామ్‌లోఉన్నారు. ఈసారి జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణమే లక్ష్యంగా కొనసాగుతున్నారు.

## కంగారూలకు కంగారు పుట్టించిన ఇంగ్లిష్ టీమ్

### మూడోరోజు ఆటముగిసే సమయానికి ఏడు పరుగులు ఆధిక్యం

**ఎడ్జ్‌బాస్టన్(లండన్):** యాషెస్ సిరీస్‌లోభాగంగా ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టుదే ఇప్పటివరకూ పైచేయిగా ఉంది. ఆస్ట్రేలియా లోయర్ ఆర్డర్ విఫలం కావడంతో ఇంగ్లండ్‌కు ఏడుపరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు ఐదు వికెట్ల నష్టానికి 311 పరుగులతో మూడోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ 386 పరుగులకు ఆలౌట్ అయింది. షార్ట్‌బాల్ వ్యూహంతో కంగారూలకు ఇంగ్లీష్‌జట్టు కంగారుపుట్టించింది. ఆండర్సన్ బౌలింగ్‌లో అలెక్స్ కేరీ వెనుదిరిగాడు. 52 పరుగులతో ఉన్న కేరో మరో 14 పరుగులు జోడించి 66 పరుగుల వద్ద బౌల్డ్ అయ్యాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఎదురుదాడితో ఆస్ట్రేలియా ఆధిక్యంలోకి వెళ్లే అవకాశాలు కనిపించాయి. అయితే ఈపరిస్థితుల్లో రాబిన్‌సన్ బౌలింగ్‌లో చెత్తషాట్ ఆడిన ఉస్మాన్‌ఖవాజా 144పరుగులుచేసి వెనుదిరిగాడు. 372 పరుగులవద్ద ఖవాజా ఔట్‌కాగానే మరో 14 పరుగులకే ఆసీస్ ఇన్నింగ్స్ముగిసింది. అయితే ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 62 బంతుల్లో 38 పరుగులుచేసిరాణించాడు. కమిన్స్ ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లుకూడా ఉనానయి. మూడు సిక్సర్లు బాదడంద్వారా 1930నాటి ఓ రికార్డును సమంచేసాడు. యాషెస్ సిరీస్‌లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మాజీ ఇంగ్లండ్‌కెప్టెన్ పెర్సీ చాంప్‌మన్ రికార్డును కమిన్స్ సమంచేసాడు. 1930లో లార్డ్స్‌లోజరిగిన టెస్టులో ఛాంప్‌మన్ మూడు సిక్సర్లు కొట్టాడు. ఆ రికార్డును కమ్మిన్స్ ఇపుడు సమంచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో అతిథ్య ఇంగ్లండ్‌కు ఏడుపరుగులు ఆధిక్యం లభించడంతోప్రస్తుతానికి మ్యాచ్ గెలిచేందుకు ఇరుజట్లకు సమాన అవకాశాలున్నాయి. ఆటకు మరో రెండున్నరోజులు మిగిలే ఉండటంతో తొలి ఇన్నింగ్స్ తరహాలోనే ఇప్పుడు కూడా ఇంగ్లీష్ బ్యాటర్లు దూకుడుగా ఆడతారా అనేది ఆసక్తిగా ఉంది.



## కింగ్ కోహ్లీ రూ.1000 కోట్లకు అధిపతి

**ముంబయి:** రన్‌మెషీన్, కింగ్‌కోహ్లీ ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్న క్రికెటర్. ఆటోలోనే కాదు సంపాదనలో కూడా ఆతడికి ఆతడే సాటి. ఇన్‌స్టాలోనే ఆతడికి 252 మిలియన్లకుపైగా ఫాలోవర్లుఉన్నారు. ఇక ఈ ఆటగాడి నికర ఆస్తులు వెయ్యికోట్లపైనే ఉంటాయి. స్టాక్‌గ్రో అనే కంపెనీ గణాంకాలప్రకారం ఆతడి నికర ఆస్తులవిలువ 1050 కోట్లు అని తెలిపింది. అంతర్జాతీయ క్రికెటర్ల ఆదాయం పరంగాచూసుకున్నా ఇదే ఎక్కువ. కోహ్లీకి టీమిండియా ఎప్లస్ కాంట్రాక్టు ద్వారా బిసిసిఐనుంచి రూ.ఏడు కోట్లువ స్తాయి. ప్రతి టెస్టుకు రూ.15 లక్షలు,వన్డేకు రూ.ఆరులక్షలు, టి20 మ్యాచ్‌కు రూ.3 లక్షలుచొప్పున అందుతాయి. ఇక ఐపిఎల్ ద్వారా ఆర్సీబీ జట్టుకు ఆడటంద్వారా ఆతడు ఏడాదికి రూ.15 కోట్లు ఆర్జిస్తాడు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14